సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+16 వెల: ₹ 5.00

సంపుటి: 12
సంచిక: 166

శుక్రవారం 6-9-2019

'సంపద పంపిణీ సక్రమంగా జరిగితే అట్టడుగు వర్గాలకు చేరుతుంది. అప్పుడే వారి కొనుగోలు శక్తి పెరుగుతుంది'

భారత్ పరాజయం

ప్రపంచకప్ ఫుట్‌బాల్ క్వాలిఫయింగ్ టోర్నీలో ఒమన్ గెలుపు – స్పోర్ట్స్‌లో

చల్లనయ్యా చందరయ్యా.. లవ్‌యూ చందమామ..

– ఫ్యామిలీలో

SIMULTANEOUSLY PRINTED AT NALGONDA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

బడ్జెట్‌కు కోత!

- మాంద్యం ప్రభావంతో వార్షిక బడ్జెట్ కుదింపు
- ఓటాన్ అకౌంట్‌తో పోల్చితే 8 నుంచి 12% తగ్గే అవకాశం
- రూ.1.82 లక్షల కోట్లతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్
- రూ.1.65 లక్షల కోట్లకు తగ్గనున్న పూర్తిస్థాయి బడ్జెట్
- సాగునీరు, విద్యుత్, సంక్షేమానికి ప్రాధాన్యత
- ఇతర రంగాలకు కోత పడే చాన్స్

- ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన పూర్తి స్థాయి బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయించాల్సిన కేంద్ర ప్రన్నుల్లో రాష్ట్ర వాటాలో రూ.840 కోట్లు కోత పెట్టింది. దీంతో ఈ మేరకు రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయింపులను సైతం ప్రభుత్వం తగ్గించనుంది.
- ఓటాన్ అకౌంట్‌లో సాగునీటి రంగానికి రూ.22,500 కోట్లను కేటాయించగా, పూర్తిస్థాయి బడ్జెట్‌లో దాదాపు రూ.20వేల కోట్లకు తగ్గించే అవకాశాలున్నాయి.
- వ్యవసాయాభివృద్ధి కేటాయింపులు రూ.20,107 కోట్ల నుంచి రూ.18 వేల కోట్లకు తగ్గనున్నట్టు సమాచారం.

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర వార్షిక బడ్జెట్ తగ్గనుంది. గత ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌తో పోల్చితే త్వరలో ప్రవేశపెట్టబోతున్న పూర్తిస్థాయి బడ్జెట్‌లో కేటాయింపులను 8 నుంచి 12 శాతం వరకు కుదించే అవకాశాలున్నాయని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. దాదాపు రూ.14 వేల కోట్ల నుంచి రూ.22 వేల కోట్ల వరకు కేటాయింపుల్లో కోత పడనుందని తెలుస్తోంది. రూ.లక్షా 82 వేల కోట్ల అంచనాలతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా.. పూర్తిస్థాయి బడ్జెట్‌ను సుమారు రూ.లక్షా 65 వేల కోట్లకు కుదించే అవకాశాలున్నట్లు సమాచారం. దేశవ్యాప్తంగా అన్ని రంగాలపై తీవ్ర ఆర్థిక మాంద్యం ప్రభావం నెలకొని ఉన్న నేపథ్యంలో రాష్ట్ర రాబడుల్లో వృద్ధి సైతం మందగించిందని ప్రభుత్వ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఆర్థిక మాంద్యానికి తోడు కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధుల కేటాయింపులు కూడా తగ్గాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో వాస్తవికతతో పూర్తిస్థాయి రాష్ట్ర బడ్జెట్ రూపకల్పన చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంతో నిధుల కేటాయింపుల్లో కోతలు తప్పవని స్పష్టమవుతోంది. 2019-20 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కాలపరిమితి సెప్టెంబర్ 30తో ముగియనుంది. అక్టోబర్ ఒకటో తేదీ నుంచి ఆరు నెలల పాటు అమలు చేయాల్సిన పూర్తిస్థాయి బడ్జెట్‌కు తుదిరూపునిచ్చే పనిలో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు తలమునకలై ఉన్నారు. గత నెలాఖరులో తొలి దఫా

మిగతా 4వ పేజీలో ▶

రూ.20 వేల కోట్ల ఆదాయానికి గండి!

రాష్ట్ర ఆదాయం-అవసరాలను బేరీజు వేసుకుని ప్రభుత్వం బడ్జెట్‌కు తుదిరూపునిస్తోంది. రోజురోజుకూ ఆర్థిక మాంద్యం తీవ్రరూపం దాల్చుతుండటంతో లక్ష్యాలతో పోల్చితే వచ్చే ఆరేడు నెలల్లో సుమారు రూ. 15 వేల కోట్ల నుంచి రూ. 20 వేల కోట్ల ఆదాయానికి గండి పడే అవకాశం ఉందని ప్రభుత్వం అంచనాకు వచ్చినట్లు తెలిసింది.

చంద్రోదయం

జాబిల్లిపై విక్రమ్ ల్యాండింగ్‌కు ఇక కొన్ని గంటలే

కథనం -2లో

చందమామ రావే.. జాబిల్లి రావే.. అని అమ్మలు పిల్లల కోసం ఎంత పిలిచినా రాలేదు.. అందుకే మన శాస్త్రవేత్తలే జాబిల్లి జాడలు వెతుక్కుంటూ ప్రయాణం మొదలుపెట్టారు. జూలై 22న శ్రీహరికోట నుంచి జీఎస్‌ఎల్వీ మార్క్-3 రాకెట్‌లో నింగికి ఎగిరి జాబిల్లి కక్ష్యలోకి చేరడంతో చంద్రయాన్-2 యాత్ర ప్రారంభమైంది. 48 రోజులకు ల్యాండర్ జాబిల్లి దక్షిణ ధ్రువ ప్రాంతంపై శనివారం తెల్లవారుజామున 1.30- 2.30 గంటల మధ్య చంద్రుడిపై కాలుమోపనుంది.

ఆ అమ్మకు కవలలు..

ఇద్దరు ఆడ శిశువులకు జన్మనిచ్చిన 73 ఏళ్ల వృద్ధురాలు.. ఆరోగ్యంగా తల్లీబిడ్డలు

గుంటూరు మెడికల్/రామచంద్రాపురం రూరల్: బామ్మ వయసులో ఆమె అమ్మ అయింది. సంతానం కావాలన్న ఆమె కల కవలల రూపంలో నెరవేరింది. 73 ఏళ్ల వయసులో ఆమె మాతృత్వపు మధురిమలను ఆస్వాదిస్తోంది. సంతానం కోసం ఏళ్ల తరబడి నిరీక్షించిన ఆమె కల ఎట్టకేలకు గురువారం నెరవేరింది. దేశం అంతా నివ్వెరపోయేలా 73 ఏళ్ల వయసులో గర్భం దాల్చడం.. వివాహమైన 57 సంవత్సరాలకు కడుపు పండి ఒకేసారి ఇద్దరు ఆడ శిశువులకు జన్మనివ్వడం అందరినీ ఆశ్చర్యపడేలా చేసింది. గుంటూరు కొత్తపేటలోని అహల్య ఐవీఎఫ్ సెంటర్‌లో గురువారం మంగాయమ్మకు విజయవంతంగా ఆపరేషన్ చేసి శిశువులను బయటకు తీశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆస్పత్రి అధినేత, ఐవీఎఫ్ స్పెషాలిటీ వైద్య నిపుణులు డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్ ఆస్పత్రిలో మీడియాకు వివరించారు. తూర్పు గోదావరి జిల్లా రామచంద్రాపురం మండలం నెలపర్తిపూడి గ్రామానికి చెందిన మంగాయమ్మ, రామ రాజారావు దంపతులకు 57 ఏళ్లుగా పిల్లలు పుట్టలేదన్న బాధతో 2018 నవంబర్‌లో తమను సంప్రదించారన్నారు. వయసు పెద్దది కావటంవల్ల ఆమెకు కౌన్సెలింగ్ చేసి, మెడికల్ బోర్డు అనుమతి తీసుకున్న అనంతరమే ఆమెకు వైద్యం ప్రారంభించామని ఆయన చెప్పారు. తమ వద్దకు వచ్చిన నెలరోజులకు నెలసరి వచ్చిందన్నారు. రెండో నెలలో ప్రణాళిక ప్రకారం ఐవీఎఫ్ చేయడంతో

మిగతా 2వ పేజీలో ▶

కవలల్లో ఒకరు

ప్రత్యేక కథనం ఫ్యామిలీలో

జననాల జోరుకు బ్రేక్..

రాష్ట్రంలో 2016తో పోలిస్తే 2017లో తగ్గిన జననాలు

- మరణాల్లోనూ భారీగా తగ్గుదల
- రాష్ట్ర జనాభా 3.694 కోట్లు...
- సగటున ఒక శాతం పెరుగుదల
- 2017 జనాభా వివరాలను ప్రకటించిన జనగణనశాఖ

సాక్షి, హైదరాబాద్

రాష్ట్రంలో జననాల వేగానికి బ్రేక్ పడింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుంచి రాష్ట్రంలో ఏటా జననాల సంఖ్య పెరుగుతూ వస్తుండగా 2017లో మాత్రం ఈ జోరు కాస్త తగ్గింది. జనగణనశాఖ తాజాగా విడుదల చేసిన గణాంకాల్లో ఈ విషయం వెల్లడైంది. 2017 జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకు దేశవ్యాప్తంగా జనన, మరణాల నమోదు, రిజిస్ట్రేషన్లకు సంబంధించి సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టం (సీఆర్ఎస్) 2017 గణాంకాలను విడుదల చేసింది. 2017లో దేశవ్యాప్తంగా 2.210 కోట్ల జననాలు నమోదవగా ఇందులో రాష్ట్రంలో 6.17 లక్షల జననాలు నమోదయ్యాయి. జాతీయ స్థాయిలో జననాలను పరిశీలిస్తే 2.79 శాతం జననాలు రాష్ట్రంలో రికార్డయ్యాయి. అదేవిధంగా రాష్ట్రంలో సంభవించిన మరణాల్లోనూ తగ్గుదల కనిపించింది. 2016లో రాష్ట్రంలో మరణాల నమోదు 2,04,917గా ఉండగా 2017లో 1,78,345గా నమోదైంది. అలాగే నవజాత శిశువుల మరణాల్లోనూ కాస్త తగ్గుదల నమోదైంది. ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య

మిగతా 2వ పేజీలో ▶

రాష్ట్ర జనాభా 3.69 కోట్లు...

జనగణనశాఖ తాజాగా విడుదల చేసిన జనాభా గణాంకాల ప్రకారం దేశ జనాభా 128.85 కోట్లుకాగా తెలంగాణ జనాభా 3.694 కోట్లుగా, ఆంధ్రప్రదేశ్ జనాభా 5.232 కోట్లుగా నమోదైంది. తెలంగాణలో లింగ నిష్పత్తి 915గా ఉంది.

తీహార్ జైలుకు చిదంబరం

- 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి అప్పగింత
- జైలుకు వెళ్లకుండా ఉండేందుకు ఈడీకి లొంగిపోతానన్న కేంద్ర మాజీ మంత్రి
- జైలులో చిదంబరానికి ప్రత్యేక గది

- 14లో



యూరియా కోసం వెళ్లి రైతు మృతి!

క్యూలో నిలబడి గుండెపోటుతో మరణించిన రైతన్న.. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలో ఘటన

దుబ్బాకటౌన్: యూరియా బస్తాల కోసం లైన్లో నిలబడ్డ ఓ రైతు గురువారం ఆకస్మికంగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్ఐ సుభాష్‌గౌడ్, బాధిత రైతు కుటుంబ సభ్యుల కథనం ప్రకారం సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం అచ్చుమాయపల్లికి చెందిన రైతు చేర్వాపురం ఎల్లయ్య (69)కు రెండెకరాల వ్యవసాయ భూమి ఉంది. దీనికితోడు మరో రెండెకరాల భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. ఈ నాలుగు ఎకరాల్లో వరి, మొక్కజొన్న, పత్తి పంటలు

మిగతా 2వ పేజీలో ▶

కూల్చివేయడమే కరెక్ట్!

- ప్రస్తుత సచివాలయ భవనంపై మంత్రివర్గ ఉపసంఘం నివేదిక
- అవి ఉపయోగించడానికి వీలు లేకుండా ఉన్నాయి
- అగ్నిప్రమాదాలను ఎదుర్కొనే పరిస్థితి లేదు
- మార్పుచేర్పులు చేసినా అనువుగా ఉండదని వెల్లడి

సాక్షి, హైదరాబాద్

ప్రస్తుత సచివాలయ భవనాల కూల్చివేతకే ప్రభుత్వం మొగ్గుచూపుతోంది. ఇవి ఉపయోగించడానికి వీలు లేకుండా ఉన్నాయని కేబినెట్ సబ్ కమిటీ నివేదిక ఇచ్చిన నేపథ్యంలో ఈ మేరకు యోచిస్తోంది. ఈ వ్యవహారంపై ప్రభుత్వం నియమించిన మంత్రివర్గ ఉపసంఘం గురువారం తన నివేదికను సమర్పించింది. ప్రస్తుతం ఉన్న సెక్రటేరియట్ భవనం ఉపయోగించడానికి వీలు లేకుండా ఉన్నందున, సచివాలయం కోసం కొత్త భవన నిర్మాణం సముచితమేనని ఉపసంఘం తేల్చిచెప్పింది. ప్రస్తుత సచివాలయం భవనంలో మార్పుచేర్పులు చేసి కొనసాగించడానికి కూడా ఏమాత్రం అనువుగా లేదని పేర్కొంది. ప్రస్తుత భవన సముదాయంలోని ఎ, బి, సి, డి, జి, హెచ్ నార్త్, జె, కె బ్లాకుల్లో అగ్నిప్రమాదం జరిగితే, మంటలు ఆర్పడానికి అగ్నిమాపక వాహనాలు వెళ్లే పరిస్థితి లేదని, మార్పులు చేసినప్పటికీ ఫైరింజన్ వెళ్లడం కుదరదని స్పష్టంచేసింది. అంతేకాకుండా ప్రస్తుత సచివాలయంలో వీవీఐపీ, వీఐపీలకు భద్రత సరిగా లేదని.. వీఐపీలకు, అధికారులకు, సందర్శకులకు ఒకే ఎంట్రన్స్, ఒకే ఎగ్జిట్ ఉన్నాయని.. ఆయా బ్లాకుల్లో కూడా ఇదే పరిస్థితి ఉందని, ఇది వారి భద్రతకు

మిగతా 2వ పేజీలో ▶



చంద్రయాన్-2 ప్రయోగంలో భాగంగా చంద్రుడి చుట్టూ తిరిగే ఆర్బిటర్ బరువు 2,379 కిలోలు. ఇది సొంతంగా దాదాపున వెయ్యి వాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకుంటుంది. చంద్రుడి ఉపరితలం నుంచి 100 కిలోమీటర్ల ఎత్తులో చక్కర్లు కొడుతూ ఏడాది పాటు పనిచేస్తుంది. హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ దీన్ని రూపొందించింది.

చంద్రయాన్-2 ద్వారా జాబిల్లిపైకి దిగే ల్యాండర్ పేరు 'విక్రమ్'. భారత అంతరిక్ష పితామహుడు విక్రమ్ సారాభాయ్ స్మారకార్థం ల్యాండర్‌కు ఈ పేరు పెట్టారు. ఇది దాదాపు 1,471 కిలోల బరువుంటుంది. ఇది 14 రోజుల పాటు పనిచేస్తుంది. రోవర్ సాఫ్ట్‌ల్యాండ్ అవ్వడంలో కీలక పాత్ర దీనిదే.

ఆరు చక్రాలుండే రోవర్ పేరు ప్రజ్ఞాన్. 27 కిలోల బరువుంటుంది. చంద్రుడి ఉపరితలంపై అడుగిడిన దగ్గరి నుంచి సౌర శక్తి సాయంతో 500 మీటర్ల మేర ప్రయాణించగలదు. ఇది ఎక్స్‌రే కిరణాలను ప్రసారం చేస్తూ చంద్రుడి ఉపరితలంపై ఏయే మూలకాలు ఎక్కువగా ఉన్నాయో చెబుతుంటుంది.

దేశం గర్వించే ఆ క్షణం

జాబిల్లిపై విక్రమ్ ల్యాండింగ్‌కు ఇంకా కొన్ని గంటలే

చరిత్రలో నిలిచిపోనున్న భారత్ ఘనత

ప్రపంచ దేశాల్లోనూ పెరిగిన ఆసక్తి..

ఇలా చంద్రుడి చుట్టూ నెమ్మదిగా తన కక్ష్య దూరాన్ని తగ్గించుకుంటూ జాబిల్లి ఉపరితలంపై విక్రమ్ ల్యాండర్ చాలా క్లిష్టమైన పరిస్థితుల మధ్య ల్యాండ్ అవుతుంది.

గ్రహరాశులనధిగమించి..
ఘనతారల పథము నుంచి..
గగనాంతర రోదసిలో.. గంధర్వగోళ గతులు దాటేందుకు..
రంగం సిద్ధమవుతోంది!
భారతీయులుగా మనమంతా గర్వించే రోజు రానే వచ్చింది..
కచ్చితంగా చెప్పాలంటే ఇంక కొన్ని గంటలే..
చంద్రయాన్-2 ఆర్బిటర్ నుంచి వేరుపడ్డ విక్రమ్ ల్యాండర్..
జాబిల్లి దక్షిణ ధ్రువంపై వాలడమే ఆలస్యం.. అంతరిక్ష యవనికపై
భారత త్రివర్ణ పతాకం గర్వంగా నిలవనుంది!

48 రోజుల నిరీక్షణకు తెరపడే శుభసమయం ఇంకో 24 గంటల్లోనే రానుంది. శనివారం తెల్లవారుజామున సుమారు 1.30- 2.30 గంటల (శుక్రవారం అర్ధరాత్రి దాటాక) మధ్యలో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ప్రయోగించిన చంద్రయాన్ -2 ల్యాండర్ జాబిల్లి దక్షిణ ధ్రువ ప్రాంతంపై దిగనుంది. బాలారిష్టాలను దాటుకుని జూలై 22న నింగికి ఎగసిన చంద్రయాన్-2 ఐదుసార్లు భూమి చుట్టూ చక్కర్లు కొట్టి.. ఆ తర్వాత జాబిల్లి కక్ష్యలోకి చేరింది. మూడు లక్షలకుపైగా కిలోమీటర్ల ప్రయాణం తర్వాత వారం రోజుల కింద జాబిల్లి సమీపానికి చేరిన ఈ అంతరిక్ష నౌక దశల వారీగా మన సహజ ఉపగ్రహానికి దగ్గరవుతూ వస్తున్న విషయం తెలిసిందే. ఈ ప్రయోగానికి చివరి ఘట్టమైన సాఫ్ట్‌ల్యాండింగ్ శనివారం తెల్లవారుజామున జరగనుంది.

ఎందుకింత ప్రాముఖ్యం?

చంద్రయాన్ -2 విజయవంతమైతే ఇస్రో బోలెడు రికార్డులు సృష్టించనుంది. మొదటి ప్రయత్నంలోనే జాబిల్లి దక్షిణ ధృవాన్ని చేరుకున్న తొలి దేశంగా భారత్ చరిత్రలో నిలిచిపోతుంది. జాబిల్లిపైకి ల్యాండర్‌ను పంపిన నాలుగో దేశంగానూ రికార్డుల్లోకి ఎక్కుతుంది. కాగా, ఆర్బిటర్ నుంచి వేరుపడిన విక్రమ్ ల్యాండర్ సురక్షితంగా జాబిల్లిపై దిగడం ఈ ప్రయోగంలో అత్యంత కీలక ఘట్టం. ఇతర గ్రహాలపై సాఫ్ట్‌ల్యాండింగ్‌కు ప్రయత్నించడం ఇస్రోకు ఇదే తొలిసారి. అనేక క్లిష్ట పరిస్థితుల్లో విక్రమ్ దిగాల్సి ఉంటుంది. భూమితో పోలిస్తే జాబిల్లిపై గురుత్వ శక్తి మూడొంతులే ఉంటుంది. అలాంటి పరిస్థితుల్లో జాబిల్లి గురుత్వశక్తి ప్రభావానికి గురైన వెంటనే వేగంగా జారిపడిపోవడం మొదలవుతుంది. గాలి కూడా ఉండదు కాబట్టి.. పతనాన్ని నిరోధించే అవకాశం ఉండదు. గాలి లేకుండా ప్యారాచూట్స్ పనిచేయవు. ఇన్ని ప్రతికూల పరిస్థితులను అధిగమిస్తూ మోటార్ల సాయంతోనే వేగాన్ని నియంత్రించుకుంటూ గంటకు 3.6 కిలోమీటర్లు లేదా అంత కంటే తక్కువ వేగంతో దిగాల్సి ఉంటుంది.

రోవర్ వేరుపడటంతో ప్రయోగం పూర్తి..

జాబిల్లిపై విక్రమ్ సాఫ్ట్‌ల్యాండింగైన తర్వాత కొన్ని గంటలకు అందులోనే నిక్షిప్తమై ఉన్న రోవర్ ప్రజ్ఞాన్ బయటకు వస్తుంది. జాబిల్లి ఉపరితలంపై తిరుగుతూ ఈ చిట్టి రోబో ప్రయోగాలు చేస్తుంది. ఈ రోవర్‌లో రెండు పరికరాలు ఉంటాయి. ల్యాండైన ప్రాంతం నుంచి ప్రయాణిస్తూ.. అక్కడి మట్టిని పరిశీలిస్తుంది. ఏయే మూలకాలు ఎంత ఉన్నాయో తెలుసుకునేందుకు ప్రయోగాలు చేస్తుంది. దక్షిణ ధ్రువం వద్ద సూర్యరశ్మి ఉండే 14 రోజుల పాటు ఈ రోవర్ పనిచేసేలా డిజైన్ చేశారు.

దక్షిణ ధ్రువం ప్రత్యేకత?

అమెరికా, రష్యాతో పాటు చైనా కూడా ఇప్పటికే చందమామపై అనేక ప్రయోగాలు చేపట్టింది. అయితే చంద్రగ్రహ మధ్యరేఖకు కొంచెం అటు ఇటు మాత్రమే ప్రయోగాలు చేశాయి. సూర్యరశ్మి బాగా ఉంటుంది కాబట్టి పరికరాలకు అవసరమైన విద్యుత్తు తయారు చేసుకోవడం సులువు కాబట్టి.. అందరూ ఈ ప్రాంతంపై ఎక్కువగా దృష్టి పెట్టారు. కానీ.. ఇస్రో ల్యాండర్ దిగనున్న దక్షిణ ధ్రువ ప్రాంతం మాత్రం వీటన్నింటికంటే భిన్నమైంది. 50 ఏళ్ల జాబిల్లి యాత్రలో ఇప్పటివరకు ఎవరూ కాలు పెట్టని, పరిశీలనలు జరపని ప్రాంతాల్లో ఇది ఒకటి. భూమి నుంచి విడిపోయేటప్పటి శిలాజాలు ఈ ప్రాంతంలో చెక్కు చెదరకుండా ఉండే అవకాశముంది. చంద్రయాన్ -1 ద్వారా జాబిల్లిపై నీరు ఉన్న విషయం స్పష్టమైంది. చంద్రయాన్-2 ద్వారా ఎంతమేర నీరు ఉందో తెలిసే అవకాశముంది.

ఆ చివరి గంట..

విక్రమ్ సాఫ్ట్ ల్యాండర్‌లోని కెమెరాలు ప్రతి సెకనుకు తాను దిగాల్సిన ప్రాంతం తాలూకు ఫొటోలు తీస్తూ మనకు పంపుతుంటాయి. వాటి నుంచి అనువైన ప్రాంతాన్ని ఇస్రో శాస్త్రవేత్తలు ఎంపిక చేస్తారు. ఆ ఎంపికకు అనుగుణంగా విక్రమ్‌లోని కంప్యూటర్లు ఎత్తు, వేగం, దూరం వంటి వాటిని లెక్కించుకుని దిగుతుంది. భూమ్మీది నుంచే విక్రమ్‌లోని ఐదు రాకెట్ ఇంజన్లను నియంత్రిస్తుండటం ఇంకో క్లిష్టమైన పరిస్థితి. ముందుగా దాని వేగం తగ్గించడం.. ఆ తర్వాత ఉపరితలానికి కొంచెం ఎత్తులో స్థిరంగా ఉండేలా చేయడం.. దిగాల్సిన ప్రాంతానికి చేరేలా దిశ మార్చడం వంటివన్నీ చాలా కీలకం. ఇలా రియల్ టైమ్‌లో అంతరిక్ష నౌక ల్యాండింగ్ ఏ దేశమూ ఇప్పటివరకూ చేపట్టలేదు. ఇవన్నీ సాధ్యం కావాలంటే.. విక్రమ్‌లోని కెమెరాలు, దూరాన్ని కొలిచే లేజర్ పరికరాలు, కంప్యూటర్లు, భూమ్మీది శాస్త్రవేత్తలు అత్యంత కచ్చితత్వంతో, సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుంది.

చంద్రయాన్ ప్రస్థానం ఇలా..

జూలై 22	శ్రీహరికోట నుంచి జీఎస్ఎల్వీ మార్క్-3 రాకెట్‌లో నింగికి
జూలై 24	భూమి చుట్టూ తిరిగే కక్ష్య దూరం పెంపు. అతిదగ్గరగా 230 బై 45,163 కిలో మీటర్లతో కక్ష్య
జూలై 26	మరోమారు కక్ష్య దూరం పెంపు. ఈ సారి అతిదగ్గరగా 251 బై 54,829 కిలోమీటర్లతో కక్ష్య
జూలై 29	మూడోసారి కక్ష్య దూరం పెంపు. చోదక వ్యవస్థలను సుమారు 989 సెకన్లు వాడుకుంటూ.. భూమికి అతిదగ్గరగా 276 బై 71,792 కిలోమీటర్లతో కక్ష్య.
ఆగస్టు 2	నాలుగో కక్ష్య పెంపు ప్రయోగం విజయవంతం. భూమికి 277 బై 89,472 కిలోమీటర్ల దూరంగా కొత్త కక్ష్య మార్గం.
ఆగస్టు 6	చివరి కక్ష్య పెంపు పూర్తి. చోదక వ్యవస్థలను ఉపయోగించుకుని భూమికి దగ్గరగా 276 బై 1,42,975 కి.మీ. కక్ష్య.
ఆగస్టు 20	జాబిల్లి కక్ష్యలోకి చంద్రయాన్-2ను మళ్లించిన శాస్త్రవేత్తలు. జాబిల్లికి 114 కి.మీ. దగ్గరగా.. 18,072 కిలోమీటర్లు దూరంగా కక్ష్య మార్గం.
ఆగస్టు 21	జాబిల్లి చుట్టూ తిరుగుతున్న కక్ష్య దూరం తగ్గింపు. అతిదగ్గరి దూరం 118 బై 4412 కిలోమీటర్లకు తగ్గింపు.
ఆగస్టు 28	మూడో కక్ష్య కుదింపు ప్రక్రియ విజయవంతం. తాజా కక్ష్య మార్గం అతి దగ్గరగా 179 బై 1412 కి.మీలు.
ఆగస్టు 30	నాలుగో కక్ష్య కుదింపు ప్రక్రియ. చోదక వ్యవస్థలను 1155 సెకన్ల సేపు వాడుకుని కక్ష్య మార్గాన్ని 124 బై 164 కిలోమీటర్లకు కుదించారు.

సెప్టెంబర్ 2	ఆర్బిటర్ నుంచి విజయవంతంగా వేరుపడిన ల్యాండర్ విక్రమ్. జాబిల్లి చుట్టూ 119 బై 127 కిలోమీటర్ల కక్ష్యలో విక్రమ్ భ్రమణం
సెప్టెంబర్ 3	ఆర్బిటర్ కక్ష్య సవరణ ప్రక్రియ మొదలు. 4 సెకన్ల పాటు ఇంజిన్లను వాడుకోవడం ద్వారా విక్రమ్ కక్ష్యను 104 బై 128 కిలోమీటర్లుగా మార్పు.
సెప్టెంబర్ 4	విక్రమ్‌ను జాబిల్లికి మరింత చేరువుగా తీసుకెళ్లే ప్రయత్నం సక్సెస్. తాజాగా విక్రమ్ కక్ష్య 35 బై 101 కిలోమీటర్లు.

యూరియా కోసం వెళ్లి

రైతు మృతి!

▶ మొదటి పేజీ తరువాయి

సాగుచేశాడు. పంటలకు అవసరమైన యూరియా ఎరువు కోసం మూడు రోజుల నుంచి ఎల్లయ్య దుబ్బాకకు వస్తున్నా దొరకలేదు. గురువారం వ్యవసాయ సహకార సంఘం వద్దకు యూరియా లారీ వచ్చిందని తెలవడంతో ఉదయం తన భార్య లచ్చమ్మతో కలసి అక్కడికి చేరుకున్నాడు. అప్పటికే యూరియా కోసం వందల మంది రైతులు లైన్‌లో నిలుచున్నారు. దీంతో ఎల్లయ్య లైన్‌లో నిలబడగా ఆయన భార్య లచ్చమ్మ సైతం మహిళా రైతుల లైన్‌లో నిలుచుంది. సుమారు గంటసేపు లైన్‌లో నిలుచున్న ఎల్లయ్య, ఒక్కసారిగా సొమ్మసిల్లి పడిపోయాడు. దీంతో అక్కడ ఉన్న రైతులు ఎల్లయ్యను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగానే మార్గ మధ్యలోనే మృతి చెందాడు. ఆసుపత్రిలో ఎల్లయ్యను పరీక్షించిన వైద్యులు గుండెపోటుతో మృతి చెందాడని నిర్ధారించారు. ఎల్లయ్య భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

నలుగురు కూతుళ్లు..

మృతిచెందిన రైతు ఎల్లయ్యకు నలుగురు కూతుళ్లు. వీరిలో పెద్ద కూతురు శ్యామల భర్త ఏడేళ్ల క్రితమే మరణించడంతో ఆమె కుటుంబాన్ని కూడా ఎల్లయ్యనే పోషిస్తున్నాడు. రెండో కూతురు నర్సవ్వకు వివాహం అయింది. మూడో కూతురు రేణుక వికలాంగురాలు. చిన్న కూతురు మమతకు 4 నెలల క్రితమే అప్పుచేసి వివాహం చేశాడు.

రేపు నరసింహన్‌కు వీడ్కోలు

సాక్షి, హైదరాబాద్: గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్‌కు ప్రభుత్వం ఘనంగా వీడ్కోలు పలకనుంది. శనివారం ఉదయం 11 గంటలకు ప్రగతి భవన్‌లో వీడ్కోలు సమావేశం నిర్వహించనుంది. అదేరోజు సాయంత్రం 6 గంటలకు బేగంపేట్ విమానాశ్రయంలో నరసింహన్‌కు సీఎం కేసీఆర్ ఆత్మీయ వీడ్కోలు పలుకనున్నారు. రాత్రి 7గంటలకు ప్రత్యేక విమానంలో ఆయన చెన్నై బయలుదేరి వెళతారు. ఇక తెలంగాణకు కొత్త గవర్నర్‌గా నియమితులైన తమిళిసై సౌందరరాజన్ ఆదివారం ఉదయం 8 గంటలకు చెన్నై నుంచి హైదరాబాద్ చేరుకుంటారు. అదేరోజు ఉదయం 11 గంటలకు రాజ్‌భవన్‌లో తెలంగాణ తొలి మహిళా గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేస్తారు.

జననాల జోరుకు బ్రేక్..

▶ మొదటి పేజీ తరువాయి

పెరగడంతో రాష్ట్రంలో శిశు మరణాలు తగ్గాయని చెప్పొచ్చు.

నమోదులో పురోగతి...

జనన, మరణాల నమోదు అంశంలో దేశవ్యాప్తంగా పురోగతి నమోదవుతోంది. గతంలో ఇంటి వద్ద ప్రసవాలతో జననాల నమోదులో స్పష్టత కరువయ్యేది. ప్రస్తుతం ఆస్పత్రుల్లో ప్రసవాలు పెరగడంతో ఆ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేస్తున్నారు. దీంతో గణాంకాలు సైతం స్పష్టంగా తెలుస్తున్నాయి. మరణాల నమోదులోనూ ఇదే పురోగతి ఉంది. రాష్ట్రంలో జననాల నమోదు 91.7 శాతం ఉండగా, మరణాల నమోదు 73.2 శాతంగా ఉంది. పిల్లలకు ఆధార్ నమోదుకు జనన ధ్రువీకరణ పత్రం తప్పనిసరి కావడంతో వాటి నమోదులో భారీ పెరుగుదల ఉంది. అదేవిధంగా మరణ ధ్రువీకరణ పత్రాలతో పలు పథకాలు అనుసంధానం కావడంతో వాటి నమోదు అనివార్యమైంది.

రాష్ట్రంలో జనన, మరణాల స్థితి ఇలా....

- 2017లో రాష్ట్రవ్యాప్తంగా 6.17 లక్షల జననాలు నమోదవగా ఇందులో మగ శిశువులు 3.22 లక్షలు, ఆడ శిశువులు 2.95 లక్షలు ఉన్నారు. అదేవిధంగా ఆ ఏడాది 1.78 లక్షల మరణాలు సంభవించగా ఇందులో లక్ష (1.007 లక్షలు) మంది మగవారు, 77.6 వేల మంది ఆడవారున్నారు.
- జననాల నమోదులో 20వ స్థానంలో, మరణాల నమోదులో 17వ స్థానంలో తెలంగాణ ఉన్నట్లు జనగణనశాఖ గణాంకాలు చెబుతున్నాయి. నిర్దిష్ట గడువులోగా 4,48,861 (72.7 శాతం) జననాలు రిజిస్ట్రేషన్ అయ్యాయి. 21 రోజుల నుంచి నెలలోగా నమోదైనవి 1,19,562, ఏడాదిలోగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు 31,815, ఏడాది తర్వాత రిజిస్టర్ అయినవి 17,380.
- రాష్ట్రంలో జననాల నమోదుతో పోలిస్తే మరణాల నమోదులో ముందున్నట్లు కనిపిస్తోంది. నిర్దిష్ట గడువులోగా మరణాల రిజిస్ట్రేషన్ 82 శాతం ఉంది. 1.78 లక్షల మరణాల్లో 1.46 లక్షల మరణాలకు సంబంధించి 21 రోజుల్లోగా రిజిస్ట్రేషన్ జరిగింది. అలాగే 21 రోజుల నుంచి నెలలోపు రిజిస్ట్రేషన్ అయిన మరణాలు 21,401, ఏడాదిలోపు నమోదైనవి 8,917, ఏడాది తర్వాత రిజిస్ట్రేషన్ అయినవి 1,783. మరణాల కేటగిరీలో రిజిస్ట్రేషన్ల పెరుగుదలను పరిశీలిస్తే మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందాలంటే మరణ ధ్రువీకరణ తప్పనిసరి కావడంతో రిజిస్ట్రేషన్లు పెరుగుతున్నట్లు కనిపిస్తోంది.



రాష్ట్రంలో నిర్దేశిత గడువులోగా జనన, మరణాల నమోదు
(2017 జనవరి 1-డిసెంబర్ 31)

కేటగిరీ	జననాలు	మరణాలు
21 రోజుల్లోపు నమోదు	4,48,861 (72.7%)	1,46,243 (82%)
మొత్తం రిజిస్ట్రేషన్లు	6,17,620	1,78,345

రాష్ట్రపతి నుంచి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు స్వీకరిస్తున్న ఆశారాణి

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాలు ప్రదానం

సాక్షి, న్యూఢిల్లీ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాలు అందుకున్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ గురువారం ఢిల్లీలో ఈ పురస్కారాలను ప్రదానం చేశారు. తెలంగాణ నుంచి జీడిమెట్ల జెడ్పీ ఉన్నత పాఠశాల ఆంగ్ల అధ్యాపకురాలు బెండి ఆశారాణి, ఆంధ్రప్రదేశ్ నుంచి కృష్ణా జిల్లా నిడమనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు సురేష్ కుమార్ రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.

రాష్ట్రానికి 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా

హైదరాబాద్: రాష్ట్రానికి సెప్టెంబర్‌లో 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేయనున్నట్లు క్రిభ్‌కో కంపెనీ వెల్లడించింది. గురువారం న్యూఢిల్లీలో మార్క్‌ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి, తెలంగాణ అపెక్స్ (టెస్కాబ్) బ్యాంకు చైర్మన్ కొండూరు రవీందర్ రావు క్రిభ్‌కో చైర్మన్ చంద్ర పాల్, వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సాంబశివరావులతో సమావేశమై.. రాష్ట్రానికి అదనంగా యూరియా సరఫరా చేయాలని కోరారు. వారి విజ్ఞప్తి మేరకు సెప్టెంబర్‌లో రాష్ట్రానికి 50 వేల మెట్రిక్ టన్నుల క్రిభ్‌కో యూరియాను సరఫరా చేసేందుకు యాజమాన్యం అంగీకరించింది.

ఆ అమ్మకు కవలలు..

▶ మొదటి పేజీ తరువాయి

అదే నెలలో గర్భ నిర్ధారణ అయిందన్నారు. 2019 జనవరి 28న గర్భం దాల్చినట్లు నిర్ధారించుకుని ఆమెకు ఆసుపత్రిలోనే ప్రత్యేక గదిలో వైద్య సేవలు అందించామన్నారు. బీపీ, సుగర్ లేకపోవడంతో ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా గర్భంలో బిడ్డ ఎదిగిందన్నారు. పుట్టిన శిశువులు ఒకొక్కరు 1.8 కేజీలు ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం వీరిద్దరినీ ఎన్ఐసీయూలో ఉంచామని, 21 రోజుల తర్వాత ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేస్తామని ఉమాశంకర్ తెలిపారు. దేశంలో మొట్టమొదటిసారిగా 73 ఏళ్ల వయస్సులో గర్భం దాల్చడం ఇదే మొదటిసారి అని ఆయనన్నారు.

ఆపరేషన్‌కు ముందు సీమంతం

ఇదిలా ఉంటే.. ఆపరేషన్ థియేటర్‌లోకి వెళ్లే ముందు మంగాయమ్మకు ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది సీమంతం చేశారు. మంగాయమ్మ భర్త రామరాజారావు, తల్లి దేవళ్ల తులసమ్మ (93) అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

కూల్చివేయడమే కరెక్ట్!

▶ మొదటి పేజీ తరువాయి

ఏ మాత్రం క్షేమకరం కాదని అభిప్రాయపడింది. ప్రస్తుతం సీఎంఓ, మంత్రులు, అధికారులు వేర్వేరు బ్లాకుల్లో ఉంటున్నారని.. అత్యంత రహస్యమైన డాక్యుమెంట్లు, ఫైళ్లను వివిధ బ్లాకులకు తిప్పాల్సి వస్తున్నందున అధికార రహస్యాలు బహిర్గతమవుతున్నాయని పేర్కొంది.

మంత్రి వేములతో సీఎం చర్చలు

తెలంగాణ రాష్ట్ర కొత్త సెక్రటేరియట్ నిర్మాణంపై ప్రభుత్వం ఇటీవల మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఈ నేపథ్యంలో సాంకేతిక అంశాలన్నింటినీ పరిశీలించి నివేదిక ఇవ్వాలని పేర్కొంటూ ఇంజనీరింగ్ శాఖలకు చెందిన నలుగురు ఈఎన్‌సీలతో ఓ నిపుణుల కమిటీని నియమిస్తూ ఉపసంఘం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత సచివాలయ భవనంలో మార్పులు, చేర్పులు చేసి కొనసాగించాలా? లేక కొత్త భవనం నిర్మించాలా? అనే అంశంపై అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని ఆ కమిటీకి సూచించింది. దీంతో రంగంలోకి దిగిన నిపుణుల కమిటీ.. డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్, ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్‌తో విస్తృతంగా చర్చించింది. అలాగే సచివాలయ భవన సముదాయం ప్రాంగణాన్ని సునిశితంగా పరిశీలించి, అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని, మంత్రివర్గ ఉపసంఘానికి తన నివేదిక సమర్పించింది. నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదికను పరిశీలించిన ఉపసంఘం.. తన అభిప్రాయాలతో కూడిన నివేదికను నాలుగు రోజుల క్రితం ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అందజేసింది. దీనిపై గురువారం రాత్రి సీఎం కేసీఆర్.. ఉపసంఘానికి నేతృత్వం వహించిన మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డితో చర్చించారు. సబ్ కమిటీ నివేదిక నేపథ్యంలో సచివాలయ భవనాల కూల్చివేత దాదాపు ఖాయమైనట్టేనని తెలుస్తోంది.

epaper.sakshi.com

గురువులకు ప్రాధాన్యత ఇవ్వడంలో సీఎంకు సాటిలేరు

- కేసీఆర్ నాయకత్వంలో విద్యావ్యవస్థ మరింత పటిష్టమైంది
- ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో విద్యాశాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

సాక్షి, హైదరాబాద్: ఉపాధ్యాయులకు ప్రాధాన్యత ఇవ్వడంలో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుకు సాటి మరెవరూ లేరని విద్యాశాఖ మంత్రి జి.జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. టీచర్లకు మనదేశంలో దక్కుతున్న గౌరవం మరెక్కడా లేదన్నారు. గురు పూజోత్సవం సందర్భం గా రవీంద్రభారతిలో జరిగిన రాష్ట్ర స్థాయి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తనకు చదువు నేర్పి న ఉపాధ్యాయులను సీఎం కేసీఆర్ పూజించిన తీరు రాష్ట్ర ప్రజలకంతా తెలుసన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉండే సంతృప్తి మరే వృత్తిలోనూ ఉండదన్నారు.

టీచర్లపై ఒత్తిడి వాస్తవమే..

పోటీ ప్రపంచానికి తగినట్లుగా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత గురువులపైనే ఉందని జగదీశ్‌రెడ్డి చెప్పారు. ప్రస్తుత సమాజంలో ఉపాధ్యాయులపై ఒత్తిడి పెరిగిన విషయం వాస్తవమేనన్నారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందుకునేందుకు టీచర్లంతా పోటీతత్వంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో విద్యావ్యవస్థ మరింత పటిష్టంగా మారిందన్నారు. కేజీ టు పీజీ విద్యా కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో వందల సంఖ్యలో కొత్త గురుకులాలు ఏర్పాటు చేసి ఉచిత నిర్బంధ విద్య అమలు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలలపై ఏటా రూ.15 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని మంత్రి ప్రత్యేకంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు కె.జనార్దన్‌రెడ్డి, ఎ.నర్సిరెడ్డి, కె.రఘోత్తంరెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి జనార్దన్‌రెడ్డి, ఉన్నత విద్యా మండలి చైర్మన్ పాపిరెడ్డి, వైస్ చైర్మన్ లింబాద్రి, ఇంటర్మీడియెట్ కమిషనర్ అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్‌జిల్లా బదిలీలు చేపట్టాలి

విద్యాశాఖలో అంతర్‌జిల్లా స్పౌజ్ బదిలీలు చేపట్టాలని పలువురు ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. టీచర్స్‌డే సందర్భంగా రవీంద్రభారతి వద్దకు చేరుకున్న మంత్రి జగదీశ్‌రెడ్డిని పలువురు టీచర్లు అడ్డుకుని నిరసన తెలిపారు. భార్య ఒక జిల్లాలో, భర్త మరో జిల్లాలో పనిచేస్తున్న అంశాన్ని పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చామని, దీన్ని ప్రభుత్వం ఆమోదించినప్పటికీ బదిలీల ప్రక్రియ చేపట్టలేదన్నారు. దీంతో అర్హులు ఇబ్బందులు పడుతున్నట్లు మంత్రికి వివరించారు. దీనిపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని మంత్రి హామీనిచ్చినట్లు టీచర్ల సంఘాలు తెలిపాయి.

'టీచర్స్' తాగుతారా.. ఆర్జీవీ ట్వీట్

సాక్షి, హైదరాబాద్: వివాదాలకు మారుపేరైనా సినీ దర్శకుడు రాంగోపాల్ వర్మ.. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం మరోమారు వార్తల్లోకి ఎక్కారు. ట్విట్టర్ వేదికగా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ దినోత్సవానికి సంబంధించి పలు వ్యాఖ్యలు చేశారు. 'టీచర్స్ డే సందర్భంగా ఉపాధ్యాయులు 'టీచర్స్ విస్కీ'తాగుతారా.. కేవలం ప్రశ్నిస్తున్నా అంతే..!'అంటూ ట్వీట్ చేశారు. అంతటితో ఆగకుండా 'నాకు చదు వు చెప్పిన ఉపాధ్యాయులు అందరూ నన్ను ఓ మంచి వి ద్యార్థిగా, మంచి మనిషిగా తీర్చిదిద్దడంలో దారుణంగా విఫలమయ్యారు. ఒకవేళ నేను చెడ్డ విద్యార్థినైనా.. నన్ను ఓ మంచి విద్యార్థిగా మలచుకోవాల్సిన బాధ్యత టీచర్లకు లేదా.. నన్ను మంచి విద్యార్థిగా మార్చడంలో విఫలమైనట్లుగా వారే రుజువు చేసుకున్నారు కాబట్టి.. వాళ్లే చెడు ఉపాధ్యాయులు. అందుకే ఉపాధ్యాయ దినోత్సవం గురించి ఇంతకంటే ఏం చెప్పాలో నాకు అర్థం కావడం లేదు.'అంటూ వరుస ట్వీట్లు చేశారు. అలాగే ఓ మద్యం బ్రాండ్ సీసాతో పాటు తన ఫొటోను జత చేసి 'హ్యాప్పీ టీచర్స్‌డే'అంటూ పోస్ట్ చేశారు.

మార్పు తీసుకొచ్చే మూలధనాన్ని పెంచాలని యస్ బ్యాంక్ కోరుకుంటోంది: రవనీత్ గిల్, ఎండి మరియు సిఇఒ, యస్ బ్యాంక్

ఇటీవల క్యూఐపి ఓవర్ సబ్‌స్క్రిప్షన్ కావడం బ్యాంకు నిర్వహణ మోడల్ ఇప్పటికీ శక్తివంతంగా ఉందని మరియు ఇది చాలా బలంగా తిరిగి ఆస్తులు పెంచుకోగల సామర్థ్యం ఉందనే ఇన్వెస్టర్‌ల నమ్మకాన్ని చాటుతోందని యస్ బ్యాంక్ ఎండి మరియు సిఇఒ రవనీత్ గిల్ అభివర్ణించారు.

యస్ బ్యాంక్ ఇటీవల చేపట్టిన క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్ (క్యూఐపి) మూడు రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయ్యింది. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్స్ (క్యూఐబిలు) నుంచి మొత్తం రూ. 1,930.4 కోట్లు సమీకరించింది. ఇదే కాలంలో మార్కెట్‌లో ప్రారంభించిన మరొక రెండు ఐపిఒలు అండర్‌సబ్‌స్క్రైబ్ అయ్యాయి. వాటాదారులు 10 శాతం డైల్యూషన్‌ని మాత్రమే ఆమోదించిన కారణంగా మరిన్ని ఫండ్స్‌కి డిమాండ్ ఉన్నప్పటికీ బ్యాంకు ఈ మొత్తాన్ని సమీకరించింది. క్యూఐపి బ్యాంక్ యొక్క సిఇటి-1ని (కామన్ ఈక్విటీ టైర్-1 క్యాపిటల్) 8 శాతం నుంచి 8.60 శాతానికి పెంచింది.

ఈక్విటీ పెట్టుబడి కోసం టెక్నాలజీ సంస్థలతో బ్యాంక్ చర్చలు జరుపుతున్నట్లుగా కూడా గిల్ చెప్పారు. పరివర్తక మూలధనం కోసం మేము చూస్తున్నాము. మా ప్రస్తుత మోడల్స్‌ని బలోపేతం చేసే సామర్థ్యాలను మాకు అందించే సంస్థల నుంచి మేము మూలధనం సేకరించాలనుకుంటున్నాము. కాబట్టి, ఉదాహరణకు, ఈ పెట్టుబడిదారుల్లో కొంతమంది మన డిజిటల్ సామర్థ్యాలను పెంచుతారా? ప్రైవేట్ ఈక్విటీతో కాకుండా, ఇది సాంకేతిక కంపెనీల నుంచి రావచ్చు."

"సమీకరించిన మొత్తం మేము మరింతగా గాలి పీల్చుకోవడానికి, మా భవిష్యత్తు వృద్ధి వథం గురించి ఆలోచించడానికి సమయం, మేము బోర్డులోకి భాగస్వాములను తీసుకురావడానికి వీలు కల్పిస్తుంది. ముందుగా మేము వృద్ధి మూలధనం మరియు పరివర్తక మూలధనం కోసం ఎదురుచూస్తున్నాము, ఇది మా వ్యాపారాన్ని వైవిధ్యంగా నిర్వహించడానికి మరియు సంస్థలుగా మమ్మల్ని భిన్నంగా చూపించడానికి సహాయపడుతుంది," అన్నారు రవనీత్ గిల్.

అప్పి పుస్తకం మరియు వృద్ధి వ్యూహం వరంగా మెరుగ్గా యస్ బ్యాంక్‌ని అర్థంచేసుకోవడం ఇన్వెస్టర్‌లు ప్రారంభించారనడానికి ఆఫర్ విజయవంతం కావడం సూచిక అని కూడా గిల్ అన్నారు.

బ్యాంక్ యొక్క అధీకృత వాటా మూలధనాన్ని ఇప్పుడున్న రూ. 800 కోట్ల నుంచి రూ. 1,100 కోట్లకు పెంచడం ద్వారా వృద్ధి మూలధనాన్ని పెంచాలనే ప్రతిపాదనను ఆగస్టు 30, 2019న నిర్వహించిన యస్ బ్యాంక్ బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ ఆమోదించింది. ప్రస్తుతం ఉన్న మొత్తం రూ. 800 కోట్లకు సమానమైన, ఒక్కొక్కటి రూ. 2 విలువ గల 300 కోట్ల ఈక్విటీ షేర్‌ల నుంచి మొత్తం రూ. 900 కోట్లకు సమానమైన, ఒక్కొక్కటి రూ. 2 విలువ గల 450 కోట్ల ఈక్విటీ షేర్‌లకు పెంచడం ద్వారా ఇది చేయబడుతుంది. మొత్తం రూ. 200 కోట్లకు సమానమైన ఒక్కొక్కటి రూ. 100 విలువ గల రెండు కోట్ల షేర్‌ల వద్ద ప్రిఫరెన్స్ షేర్‌లను తట్టుకుంగా ఉంచడం జరుగుతుంది.

యస్ బ్యాంక్‌ని ఎల్లప్పుడూ మంచి నిర్మాణాత్మకమైన ఆర్థిక సంస్థగా చూస్తున్నారు. మరొక రెండు ఇతర వ్యాపారాలు కూడా ఉన్నాయి– రిటైల్ బ్యాంక్ మరియు లావాదేవీ బ్యాంక్, ఇవి మంచివే అయినప్పటికీ, సైజు తక్కువగా ఉన్నాయి. కాబట్టి, ఈ వ్యాపారాలను పెంచేందుకు తన భవిష్యత్తు వ్యూహం గురించి ఇన్వెస్టర్‌లకు తెలియజేయవలసిన ఆవశ్యకత ఉన్నదానిగా బ్యాంకు దీనిని చూసింది. రిటైల్ ఆస్తులను క్రాస్-సెల్లింగ్ చేయడం ద్వారా రిటైల్ వృద్ధి కోసం సామర్థ్యాన్ని వినియోగించుకునేందుకు యస్ బ్యాంక్ ప్రస్తుతం చూస్తోంది, రుణాలు పుట్టించుకోవడానికి మరియు రుణాల ఫ్రాంచైసీని బలోపేతం చేసేందుకు ఇది ముఖ్యమైనది.

రిస్కు మదింపులో మరియు కొత్త మార్కెట్ విభాగాలను తెరవడంలో తనకు పైనేయినిచ్చేలా తన డిజిటల్ విభాగాన్ని, ప్రత్యేకించి డేటా మైనింగ్ మరియు విశ్లేషణను గణనీయంగా పెంచే వ్యూహాత్మక ఇన్వెస్టర్‌లు మరియు అంతర్జాతీయ సంస్థలతో యస్ బ్యాంక్ చర్చలు జరుపుతోంది.

సాంకేతిక పురోగతిపై, రవనీత్ గిల్ ఇలా అన్నారు, "బ్యాంకులు బ్యాంకింగ్ లైసెన్స్‌తో టెక్నాలజీ కంపెనీలుగా మారతాయనే నానుడి ఉంది. ఈ దృష్టికోణం నుంచి చూస్తే, యస్ బ్యాంక్ అంతగా డిజిటల్లీ ఎనేబుల్డ్ గల మరొక బ్యాంకు ఉందని నేను అనుకోవడం లేదు. మార్కెట్ ఈ విషయాన్ని ఇంత వరకు గుర్తించలేదు. మా ప్రస్తుత డిజిటల్ సామర్థ్యాలను నిర్మించుకోవడానికి మాకు సహాయపడే భాగస్వాముల కొరకు మేము చూస్తున్నాము. బ్యాంకులు బ్యాంకింగ్ లైసెన్స్‌తో టెక్నాలజీ కంపెనీలుగా మారినప్పుడు మేము అగ్రస్థానంలో ఉండాలనుకుంటున్నాము. "తన కాపాపుస్తకాన్ని విస్తరించుకోగలనని మరియు దీనిని అత్యధిక ప్రభావం-తక్కువ విజిబిలిటీ బ్యాంకుగా మార్చగలమని కూడా యస్ బ్యాంక్ ధీమాగా ఉంది".

ప్రకటన

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం
రెవిన్యూ శాఖ

కలెక్టర్, జనగాం గారి ప్రకటన

ఫారం-సి

(తెలంగాణ భూసేకరణ చట్టం లోని సెక్షన్ 11 ప్రకారము(10ఎ మినహాయింపు))

(రూల్ 6/12 చూడండి)

జిల్లా గెజిట్ నం. జెజి/ఎల్/ఎ/72/2019 తేది: 30-07-2019

జనగాం జిల్లా, దేవరుప్పుల మండలములోని సింగరాజుపల్లి గ్రామములో ఈ క్రింది చూపబడిన భూమి ప్రజా ప్రయోజన నిమిత్తం అనగా L2 సింగరాజుపల్లి మెయిన్ కెనాల్ ఆఫ్ నవాబుపేట రిజర్వాయర్ కి.మీ. 8.170 నుండి 10.810 వరకు నిర్మాణము నిమిత్తము అవసరమై ఉందని తెలంగాణ ప్రభుత్వము / జిల్లా కలెక్టర్ గారు భావిస్తున్నారు.

కావున, జనగాం జిల్లా, దేవరుప్పుల మండలములోని సింగరాజుపల్లి గ్రామములో గల భూమి ఈ దిగువ జతపరుచబడిన ప్రకారము సరసు మెయిన్ కెనాల్ సేకరించుటకుగాను ప్రతిపాదిత భూమి సవివరమైన వివరణ దిగువ ఇవ్వబడింది.

L2 సింగరాజుపల్లి మెయిన్ కెనాల్ నవాబుపేట రిజర్వాయర్ కి.మీ. 8.170 నుండి 10.810

కలెక్టర్, జనగాం ఫైల్ నం. G3/1744/2017

రాజస్వమండల అధికారి ఫైల్ నం. C/1458/2017

క్ర. సం.	సర్వే నం.	ప్రతిపాదిత భూమి (ఆసిస్/ ఆర)	భూమి రకం	భూ సేకరణ చేయు విస్తీర్ణము	పట్టాదారుల పేరు/ అనుభవదారుని పేరు	వివరములు
1	84	ఖుష్కి	పట్టా	0-10	వంగాల రవుందర్ రెడ్డి తండ్రి చంద్రారెడ్డి	ఉ:
					వంగాల మంబట్ రెడ్డి తండ్రి చంద్రారెడ్డి	ది:
					వంగాల సాయిరెడ్డి తండ్రి చంద్రారెడ్డి	భూ:
					తుమ్మ భుస్సేన్ రెడ్డి తండ్రి అజాసం రెడ్డి	సి:
					కొమ్ము రాములు తండ్రి నర్సయ్య	
					కొమ్ము రామమల్లు తండ్రి నర్సయ్య	
					భారత రామస్వామి తండ్రి పిల్లయ్య	
					అశోక్ రెడ్డి వంకరయ్య తండ్రి విఠపతి	
					సాది ప్రభాకర్	
					కమ్మూరి హోల్	
2	87	ఖుష్కి	పట్టా	0-22	వడ్లపల్లి నర్సయ్య తండ్రి పెంటయ్య	0-748,750
					వడ్లపల్లి నర్సయ్య తండ్రి రోశయ్య	ది: 735
					వడ్లపల్లి మల్లయ్య తండ్రి బుచ్చయ్య	భూ:733
					వడ్లపల్లి నర్సయ్య తండ్రి సాయిలు	సి: 746
					వడ్లపల్లి సోమయ్య తండ్రి బుచ్చయ్య	
					సాది ప్రభాకర్	
					వడ్లపల్లి సత్తయ్య	
		మొత్తం		0-32		

పెత్తమలుపు/నిర్మాణములు

గ్రామము: సింగరాజుపల్లి మండలము : దేవరుప్పుల జిల్లా: జనగాం

సర్వే నం.	విస్తీర్ణము	పెట్టు	నిర్మాణములు	వివరములు
-	-	-	-	-

భూమి యొక్క స్టౌన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్, జనగాం మరియు భూసేకరణ అధికారి మరియు రాజస్వ మండలం అధికారి జనగాం గారి కార్యాలయములో వుంచబడినది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పని దినములలో కార్యాలయ వేళలలో తనిఖీ చేసుకొనవచ్చును తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వము/జిల్లా కలెక్టర్, జనగాం గారు రాజస్వ మండలం అధికారి జనగాం గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించి సెక్షన్ 12 ప్రకారము పైన తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే, భూమి కొలతల, కిమకొనుటకు మరియు ఇతర పనులు చేపట్టడానికి అనుమతించబడినది.

చట్టం సెక్షన్ 11 (4) క్రింద జిల్లా కలెక్టర్, జనగాం గారి ముందస్తు అనుమతి లేకుండా ప్రాథమిక ప్రకటన జారీ చేసిన తేది నుండి ఆ ప్రకటనలో తెలుపబడిన భూములకు సంబంధించి ఎటువంటి వ్యవహారములు అనగా కొనుగోలు, అమ్మకము, తనిఖీ నంటి భూ హక్కుల దస్తులు మరియు భూమిపై హక్కులను స్వష్టించడము మొదలైన దస్తులు చేపట్టరాదు.

భూ సేకరణ విషయములో సంబంధిత భూ యజమానులకు ఏమైనా అభ్యంతరములున్న యెడల చట్టములోని 15 ఎఫగాము ప్రకారము జిల్లా కలెక్టర్ / భూ సేకరణ అధికారి, లేని ఆర్ డి యల్ ఐ పి జనగాం గార్లకు ఇట్టి ప్రకటన జారీ చేసిన (60) దినముల లోపల వారి అభ్యంతరములు లిఖిత పూర్వకముగా తెలియజేయవచ్చును.

సంతకం/- భూ సేకరణ అధికారి మరియు రాజస్వ మండలం అధికారి, జనగాం

సంతకం/- సంయుక్త కలెక్టర్, జనగాం

సంతకం/- జిల్లా కలెక్టర్, జనగాం

DIPR RO NO:710/LA/PP/2019-20

తెలంగాణ స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్
(తెలంగాణ ప్రభుత్వరంగ సంస్థ)
తెలంగాణ స్టేట్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్ కాంపౌండ్, సైఫాబాద్, హైదరాబాద్-500004
ఫోన్లు:040-27855008, 040-23230742, ఫ్యాక్స్: 040-23297143, ఇ-మెయిల్: headoffice@tsphcl.com

ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన-24

06 పనుల కోసం టెండరు నం.లు T140 నుండి T145/2019-20 తేది 04-09-2019 కొరకు నమిలి ఖనిజ కంపెనీల నుండి టెండరు నం.లు, జిల్లాలోగల పనుల & మొత్తం ECV (రూ. లక్షలలో) వరుసగా ఈ విధంగా ఉన్నాయి: T140-సిజూమాబాద్-1-49.83; T141-మేడ్చల్-1-49.90; T142-రాజన్న సిరిసిల్ల-1-528.68; T143, T144 & T145-హైదరాబాద్-3-47.89; **ఆన్‌లైన్‌లో సెమ్మలు లభ్యత: 05-09-2019 నుండి. టెండరు నం.లు** T140, T143, T144 & T145 **కోసం బిడ్ డాఖలుకు ఆఖరి తేదీ/సమయం:** 12-09-19/ సా.5.00 గం. **టెండరు నం.లు** T141 & T142 **కోసం బిడ్ డాఖలుకు ఆఖరి తేదీ/సమయం:** 19-09-19/ సా.5.00 గం. తదుపరి వివరాలు వెబ్‌సైట్ www.tender.telangana.gov.inలో చూడవచ్చును.

DIPR No.No.357-PP/CL/ADVT/1/2019-20, Dt:05-09-2019

సం/- మేనేజింగ్ డైరెక్టర్

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనాల శాఖ కార్యాలయం, నల్గొండ

CTN No.52-62/TS/T1/2019-20 **టెండరు ప్రకటన** తేది: 30.08.2019

11 పనులు: సూర్యాపేట మున్సిపాలిటీలో నివాసిర నిటజన, ప్రొటెక్టర్ అసోసియేషన్, బసవ, దూదేకుల, ఆరెకటిక, ఫోటోగ్రాఫర్స్, అవరకర్మల, మోచి, మేర, విశ్వకర్మ, బాలకేంద్రం భవనాల నిర్మాణం (2వ పిలుపు). **మొత్తం ECV: రూ.3.20 కోట్లు.** టెండర్ల స్వీకరణ ప్రారంభ మరియు చివరి తేది: 06.09.2019 మ.3.30 గం. నుండి 13.09.2019 మ.3.30 గం.వరకు. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా https://tender.telangana.gov.inలో చూడవచ్చును.

సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్ (R&B), రీజినల్ ఆఫీస్, నల్గొండ

DIPR RO.No.1071-DP/CL/Advt/1/2019-20, Dt:05.09.2019

తెలంగాణ ప్రభుత్వం
ప్రజారోగ్య మరియు మున్సిపల్ ఇంజినీరింగ్ శాఖ

ఈ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

"e" Procurement Notice No.SE/PH/WGL/Mancherial/DE/DMFT/2019-20/600 తేది: 03.09.2019

పని పేరు: DMFT నిధులతో మంచిర్యాల మున్సిపాలిటీలో పాడుపు 3650RMT పై పొడవు 1900RMT పాడుపు కోసం ముల్లల నుండి బ్రైపాస్ రోడ్ వద్ద ఫిల్ట్రేషన్ ప్లాంట్ నుండి 500mm dia DI K9 పైప్ తయారీ, సరఫరా, డెలివరీ, వేయుట, జోడించుట మరియు పరీక్షించుట. మొత్తం ECV: **రూ.215.95 లక్షలు.** స్వీకరణకు చివరి తేది/సమయం: **20.09.2019 సా.5.00 గం.** తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.eprocurement.gov.in లేదా http://tender.eprocurement.gov.inలో చూడవచ్చును.

సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్ (A/C), PH సర్కిల్, వరంగల్

DIPR RO. No.1074-DP/CL/ADVT/1/2019-20, Dt: 05.09.2019

తెలంగాణ ప్రభుత్వం
సూపరింటెండింగ్ ఇంజినీర్ కార్యాలయం, PR రిజియన్, వరంగల్

NIT Ref No.: 29 to 42/2BHK/19-20 **నివేదన నం. 1** తేది: 23-08-2019

మంథని & భూపాలపల్లి నియోజకవర్గాలలో 2BHK ఇళ్ళ నిర్మాణం. 10 మండలాల్లో పనుల సంఖ్య (14). మొత్తం ECV: రూ. 4087.44 లక్షలు. బిడ్ డాఖలు ప్రారంభ తేది & సమయం: 03.09.2019 రా. 9.00 గం. బిడ్ డాఖలు ముగింపు తేది & సమయం: 17.09.2019 మ. 3.00 గం. తదుపరి వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.eprocurement.gov.in లో చూడవచ్చును. సంప్రదించండి: 0870 - 2578114.

సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్ PR రీజియన్, వరంగల్

DIPR RO. No.1076-DP/CL/Advt/1/2019-20, Dt: 05.09.2019

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి
మార్కెటింగ్ శాఖ

ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

దిగువ తెలిపిన ఐటంల సేకరణ కోసం మార్కెటింగ్ శాఖ, T.T.D, తిరుపతి వారిచే ఇ-టెండర్ల కమ్ ఇ-రివర్స్ ఆక్షన్ కోరబడుచున్నది.

క్ర. సం.	ఐటమ్ పేరు	పరిమాణం	బయానా రూ.	డౌన్‌లోడ్ ప్రారంభ & ముగింపు తేదీలు
01	యాలకులు 8 MM AGEB రకం	49,100 కి.గ్రా.లు	రూ. 53,35,000/-	05-09-2019 19-09-2019
02	టిన్నుల ద్వారా అగ్‌మార్క్ స్పెషల్ (గ్రేడ్‌తో ఆవునెయ్యి	70,000 కి.గ్రా.లు	రూ. 5,10,000/-	07-09-2019 23-09-2019

టెండర్ ప్రకటన మరియు టెండర్ వివరాల కొరకు వెబ్‌సైట్ http://www.tirumala.org మరియు https://tender.apeprocurement.gov.in/ & https://konugolu.ap.gov.in/ కి లాగాన్ అవ్వండి. తదుపరి వివరాలకు సంప్రదించండి ఫోన్ నంబర్లు: 0877-2264079, 2264555, ఫ్యాక్స్ నం.0877-2264554.

Roc.No.PR4/13910/Adv.No.235/PRO/2019, Dt: 05-09-2019 ఎగ్జిక్యూటివ్ అధికారి

9 నుంచి గ్రూప్-4 పోస్టులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్

సాక్షి, హైదరాబాద్: గ్రూప్-4లోని జూనియర్ అసిస్టెంట్, టైపిస్టు పోస్టుల భర్తీకి సంబంధించి రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 9 నుంచి అక్టోబర్ 18 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించనున్నట్లు టీఎస్‌పీఎస్సీ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. హైదరాబాద్ బర్కత్‌పురలోని రాజా బహదూర్ వెంకట్రామ్ రెడ్డి (ఆర్‌బీవీఆర్‌ఆర్) ఉమెన్స్ ఫార్మసీ కాలేజీలో ఉదయం 10 గంటలకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుందని పేర్కొంది. వెరిఫికేషన్‌కు హాజరయ్యే అభ్యర్థులు సంబంధిత సర్టిఫికెట్లతోపాటు డాక్యుమెంట్లను కమిషన్ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని తమ వెంట తెచ్చుకోవాలని సూచించింది. పూర్తి వివరాలను తమ వెబ్‌సైట్ www.tspsc.gov.in లో చూడాలని తెలిపింది.

నాసా యాత్రకు భాష్యం ఐఐటీ విద్యార్థిని

హైదరాబాద్: ప్రతిష్టాత్మక నాసా యాత్రకు భాష్యం ఐఐటీఫౌండేషన్ అకాడమీ విద్యార్థిని సాయిపూజిత ఎంపికవడం గర్వకారణమని నాసా మాజీ వ్యోమగామి డాక్టర్ డాన్ థామస్ ప్రశంసించారు. గురువారం భాష్యం ఎస్.ఆర్.నగర్ శాఖలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇంటర్నేషనల్ స్పేస్ సైన్స్ కాంటెస్ట్-2019లో మంచి ప్రతిభ చూపిన సాయిపూజిత నాసా యాత్రకు వెళ్లే సువర్ణావకాశాన్ని దక్కించుకుందని పేర్కొన్నారు. నాసా నిర్వహించిన ఈపోటీల్లో అనేక అంచెల పరీక్షలను ఎదుర్కొని భారత్ నుంచి అర్హత పొందిన ముగ్గురిలో సాయిపూజిత ఒకరుగా నిలిచినందుకు అభినందిస్తూ ఆ యాత్రకు సంబంధించిన విమాన టికెట్‌ను అందజేశారు.

థామస్ కుక్
yono SBI
సమర్పించింది
THE GRAND INDIAN HOLIDAY SALE
04 -13 సెప్టెంబర్ వరకు
ఇండియా యొక్క అత్యుత్తమమైన ట్రావెల్ ఆపరేటర్ ఆహ్వానిస్తోంది తమ అతి పెద్దదైన హాలీడే సేల్‌కి
100* ఉచిత విహార యాత్రలు గెలుచుకునే అవకాశం
70 గమ్యం
20 థాయిలేండ్
10 యూరప్
5% అదనపు క్యాష్ బ్యాక్*
SBI Debit Card | SBI card | yono SBI
Sterling ప్రతి బుకింగ్‌తో 3-రోజుల స్టెర్లింగ్ హాలీడేని ఫ్రీగా పొందండి.
హోమ్ సర్వీస్: మా హాలీడే ఎక్స్‌పర్ట్, 48 గంటలలోగా మీకు సహాయపడేందుకు మీ వద్దకు వస్తారు. 5616198 కి TCH అని SMS చేయండి
అత్యుత్తమమైన ధర ఛాలెంజ్
హాలీడేస్ ఇండియా అంతటా మరియు ప్రపంచవ్యాప్తంగా ప్రతి బడ్జెట్‌కు సరిపోయేలా
సింపలీ థాయిలేండ్ (6రో) ₹37,799*
సింగపూర్ & మలేషియా (6రో) ₹64,899*
మిక్సరస్ నేపాల్ (బతౌట్ ఫ్లైట్) (6రో) ₹20,999*
సింపలీ అండమాన్ బడ్జెట్ (6రో) ₹36,499*
సింపలీ సింగపూర్ (5రో) ₹47,199*
ఈజిప్షియన్ ఎక్స్‌ట్రావగెంజా (8రో) ₹1,23,799*
హెవెన్‌లీ హిమాచల్ (బతౌట్ ఫ్లైట్) (7రో) ₹20,999*
నార్త్ ఈస్ట్ డిలైట్ (6రో) ₹40,499*
సింపలీ దుబాయి షాపింగ్ ఫెస్టివల్ (6రో) ₹49,299*
గ్రాండ్ బారియర్ ఆస్ట్రేలియా (9రో) ₹2,32,099*
సింపలీ శ్రీలంక బడ్జెట్ (5రో) ₹33,399*
బ్రిటిష్‌కింగ్ భూటాన్ విత్ కొలకత్తా (7రో) ₹59,499*
ఈ దగ్గర బ్రాంచ్ కోసం కాల్ చేయండి 1800 2661 500
ఆన్‌లైన్ బుకింగ్ అసిస్టెన్స్ కోసం 1800 2099 100
STUDY BUDDY
thomascook.in
Travel Smooth thomascook.in
HYDERABAD (040): SAIFABAD: 66742753/54/55/56, 66661103. ATTAPUR: 24015401. BANJARA HILLS: 66742761/62. BEGUMPET: 66386605/06. DILSUKHNAGAR: 40182931. GACHIBOWLI: 6301459458, 6301461827. KUKATPALLY: 40171392. TARNAKA: 27001144. SAINIKPURI: 48569421. JUBILEE HILLS: 9030009850/51/52. GUNTUR (0863): 2251000, 2271000. NELLORE (0861): 2345111. RAJAHMUNDRY (0883): 2433448/49. VISHAKAPATNAM (0891): 6

క్లుప్తంగా...

యూరియా క్యూను సినిమా టికెట్లతో పోలుస్తారా?

టీపీసీసీ చీఫ్ ఉత్తమ్

సాక్షి, హైదరాబాద్: ఎరువుల కోసం క్యూలో నిలబడి సిద్దిపేట జిల్లా దుబ్బాకలో ఎల్లయ్య అనే రైతు చనిపోయిన ఘటనపై వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడిన మాటలు ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి పరాకాష్ట అని టీపీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి విమర్శించారు. ఎల్లయ్య విషయమై మాట్లాడుతూ.. సినిమా టికెట్ల కోసం క్యూలో నిలబడి చనిపోతే సినిమా వాళ్లది బాధ్యతా అని మంత్రి నిరంజన్‌రెడ్డి వ్యాఖ్యానించడం చాలా దారుణమని గురువారం ఆయన ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయంపై, రైతులపై టీఆర్ఎస్ ప్రభుత్వానికి ఉన్న అభిప్రాయం దారుణమని, అన్నం పెట్టే రైతు మరణిస్తే కనికరం లేకుండా చులకనగా మాట్లాడటం ఏంటని ప్రశ్నించారు. ఎరువుల కొరత తీర్చాల్సిన పాలకులు సిగ్గు లేకుండా ప్రవర్తిస్తున్నారని, వెంటనే రాష్ట్ర రైతాంగానికి క్షమాపణలు చెప్పి ఎల్లయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

మంత్రి వ్యాఖ్యలు బాధ్యతారహితం: చాడ

సాక్షి, హైదరాబాద్: రైతు మృతిపై వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అసంబద్ధంగా ఉన్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి ఖండించారు. 'సినిమా టిక్కెట్ కోసం క్యూలో ఉన్న ఎవరికైనా ఆపద వస్తే థియేటర్ యజమాని బాధ్యుడా'అని మంత్రి చేసిన వ్యాఖ్యలు రైతుల పట్ల ప్రభుత్వ చిన్నచూపుకు సాక్ష్యమని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చనిపోయిన రైతు కుటుంబానికి రైతు బీమాతోపాటు రూ.5 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, రైతులకు వెంటనే యూరియా అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. రైతు మరణానికి సానుభూతి తెలియజేసే తీరిక ప్రభుత్వానికి, సీఎంకు లేకపోవడం శోచనీయమన్నారు.

ఓనర్‌షిప్ కోసం టీఆర్ఎస్ నేతల ఆర్భాటం

మాజీ ఎంపీ విజయశాంతి

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ ప్రజలు విషజ్వరాలతో అల్లాడుతుంటే అధికార టీఆర్ఎస్ మాత్రం ఓనర్‌షిప్ రాజకీయాలు చేస్తోందని మాజీ ఎంపీ విజయశాంతి ఎద్దేవా చేశారు. గులాబీ జెండాకు బాస్ ఎవరనే విషయంలో టీఆర్ఎస్ నేతలు వాదించుకుంటున్నారని, ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు. రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ ఉన్నప్పటికీ ఆరోగ్య మంత్రి పట్టించుకోవడం లేదని, సమస్యను కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. జీహెచ్ఎంసీలో సమీక్ష నిర్వహించి కనీసం పారిశుధ్య లోపం గురించి ప్రస్తావించకపోవడం దురదృష్టకరమన్నారు. అధికార దాహంతో టీఆర్ఎస్ నేతలు ప్రజల జీవితాలతో ఏ విధంగా ఆడుకుంటున్నారో ఇటీవలి పరిణామాలను చూస్తే అర్థమవుతోందని ఆమె దుయ్యబట్టారు.

ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వం: మల్లురవి

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర పాలకులకు వ్యవసాయం పట్ల చిత్తశుద్ధి లేదని, ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి విమర్శించారు. గురువారం గాంధీ భవన్‌లో ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం నియంతలా పాలిస్తోందని, రైతుల భూములను బలవంతంగా లాక్కొంటోందని ఆరోపించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు కోసం రంగారెడ్డి జిల్లా కుడికల్ గ్రామంలో భూములను లాక్కుంటున్నారని.. ఇదేమని ప్రశ్నిస్తే రైతులను లాఠీలతో కొట్టారని విమర్శించారు. పోలీసులు అరెస్టు చేసిన రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కల్వకుర్తి, మిషన్ భగీరథ ప్రాజెక్టుల కోసం తమ గ్రామ భూములే తీసుకున్నారని, ఇప్పుడు కూడా తమ భూములే తీసుకుంటారా అని ఆ గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు రైతుల పక్షాన కేసులు వేసిన ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి టీఆర్ఎస్‌లో చేరిన తర్వాత ఆ కేసులు విత్‌డ్రా చేసుకోవడం దురదృష్టకరమన్నారు. యూరియా కోసం నిలబడి సిద్దిపేట జిల్లాలో మృతి చెందిన ఎల్లయ్య అనే రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

మళ్లీ ఆ రైతుల భూములు లాక్కోవద్దు: సీపీఎం

సాక్షి, హైదరాబాద్: నాగర్‌కర్నూల్ జిల్లా కుడికిల్ల గ్రామాన్ని బుధవారం అర్ధరాత్రి పోలీసులు దిగ్బంధించి రైతులు, ప్రజాసంఘాలు, తమ పార్టీ జిల్లా నాయకులను అరెస్ట్ చేయడాన్ని సీపీఎం ఖండించింది. 'పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం' కాలువల కోసం రైతుల భూములను బలవంతంగా లాక్కోవాలని ప్రభుత్వం చూస్తోందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం గురువారం ఓ ప్రకటనలో ఆరోపించారు. ప్రభుత్వం వారిని భయభ్రాంతులకు గురిచేసే చర్యలకు దిగిందన్నారు. రైతుల పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని వారి భూముల్లో చేస్తున్న సర్వే పనులు వెంటనే నిలిపేయాలని, రైతుల భూములను బలవంతంగా లాక్కోవద్దని ఆయన కోరారు.

లేజర్ టెక్నాలజీ హబ్‌గా హైదరాబాద్

- భారీ సామర్థ్యమున్న లేజర్ కిరణాల సృష్టిపై పరిశోధన
- టీఐఎఫ్ఆర్‌లో పరిశోధనలకు రూ.896 కోట్లు కేటాయింపు
- బ్రిటన్‌తో మరిన్ని రంగాల్లో టీఐఎఫ్ఆర్ సంయుక్త పరిశోధన
- టీఐఎఫ్ఆర్‌లో 20 బ్రిటన్ వర్సిటీల వీసీల బృందం



సాక్షి, హైదరాబాద్: ఇన్నాళ్లూ ఫార్మా, ఐటీ రంగాలకు చిరునామాగా ఉన్న హైదరాబాద్ ఇకపై లేజర్ టెక్నాలజీ హబ్‌గా మారుతుందని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ (టీఐఎఫ్ఆర్) డైరక్టర్ ప్రొఫెసర్ సందీప్ త్రివేదీ వెల్లడించారు. బ్రిటన్‌కు చెందిన రెండు వేర్వేరు బృందాలు గురువారం టీఐఫ్ఐఆర్‌ను సందర్శించాయి. లేజర్ టెక్నాలజీపై పరిశోధనలకు వీలుగా హైదరాబాద్ టీఐఎఫ్ఆర్ ఆవరణలో కొత్తగా ఏర్పాటు చేసే ఫొటానిక్ ఇన్నోవేషన్ సెంటర్ (ఎపిక్)కు కేంద్రం రూ.896 కోట్లు కేటాయించిందని పేర్కొన్నారు. బ్రిటన్ భాగస్వామ్యంతో జరిగే ఈ పరిశోధనల కోసం యూకే రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ (యుక్రి) మరో రూ.25 కోట్లు వెచ్చిస్తుందని తెలిపారు. లేజర్ పరిశోధనకు అనువైన మానవ వనరులు హైదరాబాద్‌లో అందుబాటులో ఉండటంతో యుక్రి అనుబంధ సంస్థ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫెసిలిటీస్ కౌన్సిల్ (ఎస్‌టీఎఫ్‌సీ) ఆసక్తి చూపుతోందన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ టీఎఫ్ఐఆర్‌లో 150 టెరావాట్ల సామర్థ్యమున్న లేజర్ కిరణాలను సృష్టించి, పరిశోధనలు చేస్తున్నట్లు త్రివేదీ వెల్లడించారు. భవిష్యత్తులో ఎపిక్‌లో జరిగే పరిశోధనల ద్వారా ఒక పెటా వాట్ (సుమారు వేయి టెరావాట్లు) సామర్థ్యమున్న లేజర్ కిరణాలను సృష్టిస్తామన్నారు.

కృత్రిమ నక్షత్రాల తరహా..

ఈ లేజర్ కిరణాల ద్వారా అంతరిక్ష పరిశోధనలతో పాటు కేన్సర్, ఇతర వ్యాధి నిర్ధారణ పరీక్షలు మరింత మెరుగ్గా చేసేందుకు వీలుంటుందని సందీప్ త్రివేదీ వెల్లడించారు. ఎపిక్‌లో సృష్టించే అధిక సామర్థ్యం ఉన్న లేజర్ కిరణాలను 'కృత్రిమ నక్షత్రాలు'గా అభివర్ణిస్తూ, ఈ కిరణాల నుంచి వెలువడే ఎలక్ట్రాన్లు, రేడియేషన్, ప్లాస్మా కిరణాలు వివిధ రంగాల్లో పరిశోధనలకు కల్పిస్తాయన్నారు. సీసీఎంబీ, ఐఐసీటీ, ఐఐటీ వంటి సంస్థలకు కేంద్రంగా ఉన్న హైదరాబాద్‌లో ఎపిక్ ఏర్పాటు ద్వారా లేజర్ టెక్నాలజీ హబ్‌గా మారుతుందని చెప్పారు. యుక్రి అనుబంధ ఎస్‌టీఎఫ్‌సీ చైర్మన్ మార్క్ థాంప్సన్ మాట్లాడుతూ.. లేజర్ టెక్నాలజీ పరిశోధనలో భారత్, బ్రిటన్ భాగస్వామ్యం ద్వారా అనేక అద్భుత ఫలితాలు సాధించామన్నారు.

20 వర్సిటీల వీసీల బృందం

బ్రిటన్‌కు చెందిన 20 యూనివర్సిటీల వైస్ చాన్స్‌లర్ల బృందం టీఐఎఫ్ఆర్‌ను గురువారం సందర్శించింది. ఎక్సీటర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ స్టీవ్ స్మిత్ నేతృత్వంలోని ఈ బృందంలో ఆస్టన్, బర్మింగ్‌హామ్, కాన్వెంట్రీ, మాంచెస్టర్, బ్రిస్టల్, ఎడిన్‌బరో, నాటింగ్‌హాం తదితర యూనివర్సిటీలకు చెందిన వీసీలు ఉన్నారు. లేజర్ టెక్నాలజీ సంబంధ పరిశోధనలకే పరిమితం కాకుండా, ఇతర రంగాల్లోనూ టీఐఎఫ్ఆర్‌తో సంయుక్త భాగస్వామ్యంలో పరిశోధనలకు ఉన్న అవకాశాలపై వీసీల బృందం చర్చించింది. ఈ కార్యక్రమంలో సంస్థ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.చంద్రశేఖర్, కొలాబా విభాగం భౌతిక శాస్త్రవేత్త రవీంద్రన్ పాల్గొన్నారు.

టీపీసీసీ మార్పుపై కసరత్తు జరగడం లేదు

కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌చార్జి ఆర్‌సీ కుంతియా, బోసురాజు వెల్లడి

సాక్షి, న్యూఢిల్లీ: తెలంగాణ పీసీసీ అధ్యక్షుడి మార్పుపై ఎలాంటి కసరత్తు జరగడం లేదని రాష్ట్ర ఇన్ చార్జి ఆర్‌సీ కుంతియా, ఏఐసీసీ ఇన్ చార్జి కార్యదర్శి బోసురాజు స్పష్టం చేశారు. పీసీసీ అధ్యక్షుడి మార్పు అంటూ కొన్ని రోజులుగా జరుగుతున్న ప్రచారాన్ని వారు ఖండించారు. గురువారం ఢిల్లీలో ఏఐసీసీ కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణకు సంబంధించి సంస్థాగత అంశాలపై చర్చించేందుకు పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్, సీఎల్పీ నేత భట్టి విక్రమార్కతో సమావేశమైనట్లు తెలిపారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం, రాబోయే మున్సిపల్ ఎన్నికలపై ప్రధానంగా దృష్టి సారించినట్లు వారు తెలిపారు. మహబూబ్‌నగర్‌లో వర్కింగ్ కమిటీ సమావేశం అనంతరం సెప్టెంబర్ రెండో వారంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. టీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో కమర్షియల్ బ్యాంకుల నుంచి కార్పొరేషన్ల పేరుతో అప్పులు తీసుకొని రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన విధానం, సాగునీటి ప్రాజెక్టుల్లో, పవర్ ప్రాజెక్టుల్లో, భూ కేటాయింపుల్లో పాల్పడిన అవినీతిపై సమగ్ర వివరాలతో కేంద్ర హోం మంత్రి, గవర్నర్‌లకు ఫిర్యాదు చేయాలని నేతలు నిర్ణయించారు. సీబీఐ, విజిలెన్స్ సంస్థలతో విచారణ జరపాలని కోరనున్నారు.

సంక్షోభంలో తెలంగాణ రైతాంగం: భట్టి

తెలంగాణలో రైతాంగం సంక్షోభంలో కూరుకుపోయిందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు ఆందోళనలో ఉన్నారని, యూరియా కోసం గంటల కొద్ది క్యూలైన్లలో నిలబడి ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దుబ్బాకలో యూరియా కోసం క్యూలైన్ లో నిలబడిన రైతు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వానికి ముందుచూపు లేకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని అన్నారు. రైతు బంధు, రుణమాఫీ కింద రైతాంగానికి చెల్లించాల్సిన రూ. 20,500 కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

పీసీసీ రేసులో లేను..

పీసీసీ మార్పుపై మీడియా ప్రశ్నించగా.. పార్టీ సంస్థాగత విషయాలపై చర్చించేందుకే ఢిల్లీ వచ్చినట్లు భట్టి తెలిపారు. కాంగ్రెస్ ఇన్‌చార్జి కార్యదర్శులతో జరిగిన సమావేశంలో పీసీసీ మార్పులపై ఎలాంటి చర్చా జరగలేదన్నారు. సభ్యత్వ నమోదు, మున్సిపల్ ఎన్నికలు, టీఆర్ఎస్ అవినీతిపై దర్యాప్తు సంస్థల విచారణ కోరడంపై చర్చించినట్లు తెలిపారు. ఇక పీసీసీ రేసులో ఉన్నారా? అని ప్రశ్నించగా.. తాను లేనని భట్టి పేర్కొన్నారు.

సుప్రీం సీజేను కలిసిన లాయర్ల బృందం

- జస్టిస్ పి.వి.సంజయ్‌కుమార్ బదిలీ వ్యవహారంపై..
- కేంద్ర మంత్రి రవిశంకర్‌కు వినతి

సాక్షి, హైదరాబాద్: హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ పి.వి.సంజయ్‌కుమార్ బదిలీని రద్దు చేయాలని కోరుతూ న్యాయవాదుల బృందం ఢిల్లీలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగోయ్, కేంద్ర న్యాయశాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్‌లను కలసి వినతిపత్రాలు అందజేసింది. తెలంగాణ హైకోర్టులో నంబర్ టు స్థానంలో ఉన్న న్యాయమూర్తిని పంజాబ్ అండ్ హరియాణా హైకోర్టుకు బదిలీ చేయడం వల్ల జూనియర్ న్యాయమూర్తి అవుతారని, 12వ స్థానానికి పడిపోతారని, బదిలీని నిలుపుదల చేయాలని న్యాయవాదులు గురువారం వారికి విన్నవించారు. ఆరు అంశాలపై హైకోర్టు బార్ అసోసియేషన్ చేసిన తీర్మానాల ప్రతిని వారికి అందజేశారు. న్యాయవాదుల ప్రతినిధి బృందంలో హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సూర్యకరణ్‌రెడ్డి, రజనీకాంత్‌రెడ్డి, సీనియర్ న్యాయవాదులు దేశాయ్ ప్రకాశ్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి తదితరులున్నారు. తమ వినతిని పరిశీలిస్తామని సుప్రీం సీజే, కేంద్ర న్యాయ మంత్రి చెప్పారని న్యాయవాదులు తెలిపారు. ఇటు బార్ అసోసియేషన్ తీర్మానాల ప్రతులను సుప్రీంకోర్టు కొలీజియంలోని మిగిలిన నలుగురు సభ్యులైన న్యాయమూర్తుల కార్యాలయాల్లో అందజేశారు. బార్ అసోసియేషన్ తీర్మానాల్లో.. జస్టిస్ సంజయ్‌కుమార్ బదిలీని రద్దు చేయాలి. వేరే హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతిపై పంపాలి. హైకోర్టులో ఖాళీగా ఉన్న న్యాయమూర్తుల పోస్టులను భర్తీ చేయాలి.. వంటి అంశాలున్నాయి.

మూడో రోజు కూడా..

మూడో రోజు కూడా హైకోర్టులో న్యాయవాదులు విధులను బహిష్కరించారు. కేసుల విచారణ నామమాత్రంగానే జరిగింది. ముఖ్యమైన కేసుల్లోని మధ్యంతర ఉత్తర్వులు, స్టేలు ఉన్న ముఖ్యమైన కేసుల్లో ఆ ఉత్తర్వులు కొనసాగిస్తూ ఆదేశాలు వెలువడ్డాయి. న్యాయమూర్తులు బెంచ్ దిగి వారి చాంబర్లకు వెళ్లిపోయారు. తెలంగాణ హైకోర్టు న్యాయవాదుల ఆందోళనకు ఏపీ హైకోర్టు న్యాయవాదులు కూడా సంఘీభావాన్ని తెలిపారు.

26 టీఎంసీల ఎత్తిపోత

- కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, జూరాల ద్వారా తరలింపు
- ప్రస్తుతం వరద పెరగడంతో మరింత కృష్ణా జలాల ఎత్తిపోత
- ఎగువ నుంచి 1.75 వేల క్యూసెక్కులు దిగువకు..

సాక్షి, హైదరాబాద్: కృష్ణా బేసిన్‌లో ఎగువ నుంచి భారీ వరదలు వస్తున్న నేపథ్యంలో నికర, వరద జలాలపై ఆధారపడ్డ ప్రాజెక్టుల నుంచి ఎత్తిపోతలను ప్రభుత్వం ఉధృతం చేసింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్, కల్వకుర్తి ఎత్తిపోతల పథకాల ద్వారా వచ్చిన నీటిని వచ్చినట్లుగా ఎత్తిపోస్తోంది. ఇప్పటి వరకు 40 రోజుల వ్యవధిలో ఈ ఎత్తిపోతల పథకాల ద్వారా 26 టీఎంసీల మేర నీటిని ఎత్తిపోశారు. ఇందులో అధికంగా భీమా కింద 7 టీఎంసీల నీరు, కల్వకుర్తి ద్వారా 6.75 టీఎంసీలు, నెట్టెంపాడు కింద 5.50 టీఎంసీల మేర నీటిని ఎత్తిపోశారు. ఇక ప్రాజెక్టుల ద్వారా ఎత్తిపోసిన నీటితో చెరువులకు కొత్త ఊపిరిలూదింది. ఈ ఏడాది అన్ని ప్రాజెక్టుల కింద కలసి 1,146 చెరువులను నింపాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటివరకు 137 చెరువులను నింపారు. మరో 401 చెరువులను నింపే కార్యక్రమం కొనసాగుతోంది. మరో 610 చెరువులను ప్రస్తుతం వరద కొనసాగుతున్న నేపథ్యంలో నింపే అవకాశం ఉంది. జూరాల కింద లక్ష ఎకరాలు, భీమాలోని రెండు స్టేజీల లిఫ్ట్ వ్యవస్థల కింద 1.7 లక్షల ఎకరాలు, నెట్టెంపాడు కింద 1.5 లక్షల ఎకరాలు, కోయిల్‌సాగర్ ద్వారా 33 వేల ఎకరాలు, కల్వకుర్తి కింద 3 లక్షల ఎకరాల మేర ఆయకట్టు ఇచ్చేలా ఇప్పటికే ప్రణాళిక ఉంది. ఇందులో ఇప్పటికే కొంత ఆయకట్టుకు సాగునీరు అందుతుండగా, ప్రస్తుతం ఎగువ ఆల్మట్టి, నారాయణపూర్‌ల నుంచి జూరాలకు వరద ఉధృతి పెరగడంతో గురువారం నెట్టెంపాడు నుంచి 1,500 క్యూసెక్కులు, భీమా రెండు దశల నుంచి 2 క్యూసెక్కుల నీటిని దిగువ నారాయణపూర్‌కు వదులుతున్నారు. దీంతో నారాయణపూర్‌కు వచ్చిన నీటిని వచ్చినట్లుగా దిగువకు వదిలేస్తున్నారు. ఈ నీరంతా దిగువకు వస్తుండటంతో జూరాలకు వరద ఉధృతి పెరుగుతోంది. గురువారం రాత్రికి జూరాలకు 1.25 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండగా, 1.35 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువ శ్రీశైలానికి వదిలేస్తున్నారు. దీంతో శ్రీశైలానికి వరద ఉధృతి పెరిగింది. 50 వేల క్యూసెక్కులకు పైగా వరద నమోదైంది. ప్రాజెక్టులో నిల్వల 215 టీఎంసీలకు గాను 180 టీఎంసీలకు చేరింది. శుక్రవారం వరద మరింత పెరిగే అవకాశం ఉంది. ప్రాజెక్టు నుంచి 67 వేల క్యూసెక్కుల నీటిని ఏపీ, తెలంగాణ సాగు, తాగు నీటి అవసరాలకు వాడుకుంటున్నాయి. దీంతో సాగర్‌కు 16 వేల క్యూసెక్కుల మేర వరద వస్తోంది. ప్రాజెక్టులో 312 టీఎంసీలకు గాను.. 299 టీఎంసీల మేర నిల్వ ఉంది. ప్రస్తుతం ఎగువ కర్ణాటక, మహారాష్ట్రలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి.

ఇప్పటివరకు చేసిన నీటి ఎత్తిపోతలు (టీఎంసీల్లో)

నెట్టెంపాడు	5.50
భీమా లిఫ్ట్-1	4
భీమా లిఫ్ట్-2	3.10
కోయిల్‌సాగర్	1.50
జూరాల	5.15
కల్వకుర్తి	6.75
మొత్తం	26.00

నలుగురు డీఈవోలకు జైలు శిక్ష

డీఎస్సీ-98 వ్యవహారంలో తీర్పిచ్చిన కోర్టు

సాక్షి, హైదరాబాద్: డీఎస్సీ-1998కి సంబంధించిన వ్యవహారంలో ఆదేశాలను అమలు చేయలేదంటూ దాఖలైన కోర్టు ధిక్కార వ్యాజ్యంలో నలుగురు జిల్లా విద్యాధికారులకు (డీఈవో) 2 నెలల జైలు శిక్ష, రూ.2 వేలు జరిమానా విధిస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చింది. నల్లగొండ, ఖమ్మం, కరీంనగర్, వరంగల్ జిల్లాల డీఈవోలు పి.సరోజినీదేవి, మదన్ మోహన్, వెంకటేశ్వర్లు, నారాయణరెడ్డిలకు జైలు శిక్ష, జరిమానాలను విధిస్తూ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.నవీన్ రావు గురువారం తీర్పు చెప్పారు. జైలు శిక్షపై అప్పీల్‌కు వీలుగా తీర్పు అమలును 4 వారాలపాటు నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. గత విచారణ సమయంలో న్యాయమూర్తి ఆదేశాల మేరకు నలుగురు డీఈవోలు హైకోర్టుకు హాజరయ్యారు. డీఎస్సీ-1998 మెరిట్ లిస్ట్‌లోని అర్హులను ఖాళీగా ఉన్న పోస్టుల్లో భర్తీ చేయాలని గతంలో జారీ చేసిన హైకోర్టు ఉత్తర్వుల్ని అమలు చేయకపోవడంపై దాఖలైన కోర్టు ధిక్కార రిట్ పిటిషన్లపై ఈ తీర్పు వెలువడింది. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు మెరిట్ లిస్ట్ తయారు చేయాలన్న ఆదేశాలని ఉద్దేశపూర్వకంగానే అమలు చేయలేదని, 4 వారాల గడువు ఇచ్చినా అమలు చేయకుండా కోర్టు ధిక్కారానికి పాల్పడ్డారని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు.

సాగర్ టు శ్రీశైలం..

సాక్షి, హైదరాబాద్: కృష్ణా పరవళ్ల మధ్య షికారుకు ప్రజలను ఆహ్వానిస్తోంది పర్యాటకాభివృద్ధి సంస్థ. భారీ వర్షాలతో కృష్ణా నది పోటెత్తి నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు నిండుకుండలను తలపిస్తుండటంతో వీటి మధ్య క్రూయిజ్ నడపడానికి అధికారులు సిద్ధమయ్యారు. శనివారం నుంచి ఈ యాత్రలు మొదలవుతున్నాయి. కృష్ణమ్మ పరవళ్లు, చుట్టూ పచ్చిక పరుచుకున్న గుట్టలు వెరసి ప్రకృతి రమణీయత మధ్య పడవ ప్రయాణం ప్రయాణికులకు కొత్త అనుభూతిని పంచనుంది.

బడ్జెట్‌కు కోత!

▶ మొదటి పేజీ తరువాయి

కసరత్తు చేసిన ఆయన.. గత బుధ, గురువారాల్లో ఆర్థిక శాఖ ఉన్నతాధికారులతో సమావేశమై బడ్జెట్‌కు తుదిరూపునిచ్చారు. ఈ నెల 9న ఉదయం 11.30 గంటలకు రాష్ట్ర శాసనసభను సమావేశపరిచి అదే రోజు బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది.

రాబడులు 80వేల కోట్లకు మించవు!

2018-19లో రాష్ట్రం రూ.72,777 కోట్ల సొంత రెవెన్యూ రాబడులు సాధించగా, 2019-20లో రూ.94,776 కోట్లు సాధించే అవకాశాలున్నాయని ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో ప్రభుత్వం లెక్కకట్టింది. అలాగే కేంద్రం నుంచి వివిధ గ్రాంట్ల రూపంలో రూ.28,042 కోట్లు రానున్నాయని అంచనా వేసింది. అయితే మాంద్యం తీవ్ర రూపం దాల్చుతున్న నేపథ్యంలో రాష్ట్ర సొంత రెవెన్యూ రాబడులు రూ.80వేల కోట్లకు మించే అవకాశాలు లేవని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. జీఎస్టీ ఆదాయం బాగానే ఉన్నప్పటికీ.. పెట్రోల్ ఉత్పత్తులు, రవాణా రంగాల నుంచి రావాల్సిన పన్నుల ఆదాయం కొంత తగ్గినట్లు ప్రభుత్వం గుర్తించింది. ఇక కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన కేటాయింపులు కూడా తగ్గాయి. ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయించాల్సిన కేంద్ర ప్రన్నుల్లో రాష్ట్ర వాటాలో రూ.840 కోట్లు కోత పెట్టింది. దీంతో ఈ మేరకు రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయింపులను సైతం ప్రభుత్వం తగ్గించనుంది.

రైతుబంధు భారం తగ్గింపు దిశగా..

ఆర్థికంగా రానున్న రోజుల్లో క్లిష్ట పరిస్థితులు ఉత్పన్నం కానున్నాయని ప్రభుత్వం భావిస్తోంది. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడున్న పరిస్థితులతో పోల్చితే ప్రస్తుతం పరిస్థితులు మారినందున దాదాపు అన్ని శాఖలకు బడ్జెట్ కేటాయింపుల్లో కొంత వరకు కోతలు పెట్టే సూచనలు కనిపిస్తున్నాయి. అధికారవర్గాలు చెబుతున్న ప్రకారం.. సాగు, సంక్షేమం, విద్యుత్ రంగాలకు ప్రాధాన్యతను కొనసాగించి మిగిలిన రంగాలకు కోతలు పెట్టే అవకాశాలున్నట్లు తెలిసింది. ఓటాన్ అకౌంట్‌లో సాగునీటి రంగానికి రూ.22,500 కోట్లను కేటాయించగా, పూర్తిస్థాయి బడ్జెట్‌లో దాదాపు రూ.20వేల కోట్లకు తగ్గించే అవకాశాలున్నాయి. వ్యవసాయాభివృద్ధి కేటాయింపులు రూ.20,107 కోట్ల నుంచి రూ.18 వేల కోట్లకు తగ్గనున్నట్లు సమాచారం. రైతుబంధు పథకం భారాన్ని కొంత వరకు తగ్గించుకోవాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిసింది. విద్యుత్ సంస్థలు తీవ్ర ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో రూ.4,650 కోట్ల విద్యుత్ సబ్సిడీని మాత్రం యథావిధిగా కొనసాగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. బడ్జెట్‌లో కొత్త పథకాలకు కేటాయింపులు, కొత్త ప్రకటనలకు ఉండే అవకాశాలు సన్నగిల్లాయి. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల్లో ప్రధానమైన సామాజిక పింఛన్ల పెంపును ఇప్పటికే ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. ఇంకా అమలు చేయాల్సిన ఇతర హామీలకు ఈ ఏడాది కేటాయింపులు ఉండే అవకాశాలు లేనట్లే. కొన్ని ప్రతిష్టాత్మక పథకాలు, ప్రాజెక్టులు మినహా మిగిలినవాటికి బడ్జెట్‌లో భారీగా కోతలకు అవకాశాలున్నట్లు చర్చ జరుగుతోంది. వచ్చే ఏడాది నుంచి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా సాగు నీరు అందించాలని నిర్ణయించిన నేపథ్యంలో ఈ ప్రాజెక్టుకు రూ.10 వేల కోట్లు కేటాయించవచ్చని తెలిసింది.

2019 ఏప్రిల్ నుంచి జూలై వరకు రాష్ట్ర రాబడులు (రూ.కోట్లలో)

పన్నులు	ఆదాయం
జీఎస్టీ	7620
స్టాంపులు, రిజిస్ట్రేషన్లు	2129
అమ్మకం పన్ను	6259
ఎక్సైజ్ రాబడి	3245
ఇతర పన్నులు, డ్యూటీలు	1500
పన్నేతర రాబడి	1744
గ్రాంట్ ఇన్ ఎయిడ్	2586

పుట్టినరోజు కేక్‌లో విషం!

- కేక్ తిన్న తండ్రి, కుమారుడు మృతి
- మృత్యువుతో పోరాడుతున్న కుమార్తె
- అస్వస్థతతో చికిత్స పొందుతున్న తల్లి
- పాతకక్షలతో బాబాయి కుట్ర
- సిద్దిపేట జిల్లా ఐనాపూర్‌లో ఘటన



రవీందర్ (ఫైల్)



రామ్‌చరణ్ (ఫైల్)

చికిత్స పొందుతున్న పూజిత, తల్లి భాగ్యలక్ష్మి

సాక్షి, సిద్దిపేట/చేర్యాల: తండ్రి తర్వా

గురువారం పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం ప్రాజెక్టు జలజాతరకు తరలివచ్చిన జనం

కాళేశ్వరం పొడవునా జలజాతర

నందిమేడారం వద్ద జలభోజనాలు • విపక్షాలకు జలసమాధి తథ్యం: కొప్పుల

పెద్దపల్లి: మేడిగడ్డ నుంచి రాజధాని శివారు వరకు కాళేశ్వర ఫలాలు అందుతున్న ప్రతి చోట జలజాతర నిర్వహిస్తామని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ వెల్లడించారు. పెద్దపల్లి జిల్లా నంది మేడారం నంది ప్రాజెక్టు వద్ద గురువారం జల జాతర, జలభోజనాల కార్యక్రమం నిర్వహించారు. పెద్దపల్లి, జగిత్యాల జిల్లాలకు చెందిన శాసన సభ్యులు, జిల్లా పరిషత్ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు జలజాతర నిర్వహించామని, విపక్షాలు చేస్తున్న వాదనకు జలసమాధి చేస్తా మన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర జలవనరుల సంఘం 2008లోనే నిరా కరించిందని గుర్తు చేశారు. 142 కి.మీటర్ల మేర గోదావరి నదిని నిండుకుండలా మార్చిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. 650 టీఎంసీల నీటిని తెలం గాణ అవసరాలకు వాడుకునేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు ఉపయోగపడుతుందని వివరించారు. కాగా, కాళేశ్వరం ప్రాజెక్టుపై 'అసత్య ప్రచారాలకు నిజమైన సమాధానం'అనే పుస్తకాన్ని ఆవిష్కరిం చారు. కార్యక్ర మంలో ఎంపీ వెంకటేశ్ నేతకాని, ఎమ్మెల్యేలు దాసరి మనోహర్‌రెడ్డి, దివాకర్‌రావు, రవిశంకర్, కోరుకంటి చందర్, బాల్కసుమన్, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్టమధు, జగిత్యాల జెడ్పీ చైర్‌పర్సన్ వసంత పాల్గొన్నారు.

క్లుప్తంగా...

నిర్భయ నిధులతో సీసీటీవీలు

700 రైల్వే స్టేషన్లలో ఏర్పాటు: జీఎం

కాజీపేట రూరల్: దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ జోన్ పరిధిలోని ప్రధానమైన రైల్వే స్టేషన్లలో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.170 కోట్ల నిర్భయ నిధులతో సీసీ టీవీలు ఏర్పాటు చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ జోన్ ఆర్‌పీఎఫ్ ఐజీ జీఎం ఈశ్వర్ రావు తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం కాజీపేట ఆర్‌పీఎఫ్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ దక్షిణ మధ్య రైల్వేలో కొత్తగా 800 మంది ఆర్‌పీఎఫ్ సిబ్బంది ఆర్ఆర్‌బీ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ అయ్యారని, వీరిలో 425 మంది మహిళలు ఉన్నట్లు చెప్పారు. శిక్షణ తీసుకుంటున్న వీరు త్వరలో ఆర్‌పీఎఫ్ పోలీస్‌స్టేషన్లలో విధులు నిర్వహిస్తారని పేర్కొన్నారు. రైల్వేలో నేరాలను అరికట్టేందుకు సికింద్రాబాద్‌లో సైబర్ సెల్ ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు.

కవితను ఓడించినందుకు కక్ష సాధింపులా?

జిల్లాకు కేటాయించిన యూరియా పక్క జిల్లాకు తరలింపు: ఎంపీ అర్వింద్

సుభాష్‌నగర్ (నిజామాబాద్/అర్బన్): మాజీ ఎంపీ కవితను ఓడించినందుకే నిజామాబాద్ జిల్లాపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడు తున్నారా అని బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ ప్రశ్నించారు. గురువారం నిజామాబాద్‌లో విలేక రులతో ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతు న్నా.. ప్రభుత్వం చూసీచూడనట్లు వ్యవహరి స్తోందని విమర్శించారు. కవితను ఓడించినం దుకే జిల్లాకు కేటాయించిన ఎరువులను పక్క జిల్లాలకు తరలించి అన్నదాతలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారా ? అని ప్రశ్నించారు. స్పీకర్ పోచారం వ్యవసాయ అధికారులపై ఒత్తిడి తెచ్చి తొమ్మిది వేల మెట్రిక్ టన్నులతో పాటు బఫర్ స్టాక్ యూరియాను కామారెడ్డి జిల్లాకు తరలించుకుపోయారని పేర్కొన్నారు. ఇప్పటికైనా జిల్లాకు రావాల్సిన మరో 18 వేల మెట్రిక్ టన్నుల యూరియా కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ బోర్డు తప్ప ఏమీ మారలే!

ఈటలకు, నాకు అబద్ధాలు మాట్లాడటం రాదు

- మంత్రి ఈటల రాజేందర్‌కు మద్దతుగా ఎమ్మెల్యే రసమయి వ్యాఖ్యలు
- స్కూళ్లలో మౌలిక వసతులు లేవు • బీఈడీ టీచర్ పరీక్ష ఐఏఎస్ కంటే పెద్దది
- జాగ్రత్తగా మాట్లాడమన్న ఈటల • చర్చనీయాంశంగా కరీంనగర్ రాజకీయం
- టీచర్స్‌డే వేడుకలకు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ దూరం

సాక్షి ప్రతినిధి, కరీంనగర్: 'మంత్రి పదవి నాకు భిక్ష కాదు... గులాబీ జెండా ఓనర్లం మేం'అంటూ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ ఇటీవల గులాబీ గూటిలో కలకలం రేపగా.. కరీంనగర్ జిల్లాకే చెందిన మానకొం డూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తెలంగాణ ఏర్పాటయ్యాక పాఠశాలల తీరు మారలేదంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తానూ.. ఈటల కడుపులో ఏం పెట్టుకోకుండా నిజాలు మాట్లాడు తామని, అబద్ధాలు ఆడటం తెలియదని చెప్పారు. గురువారం కలెక్టరేట్‌లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో మంత్రులు ఈటల, కొప్పుల ఈశ్వర్, కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ తదితర అధికారులు, ఉపాధ్యాయుల సమక్షంలోనే రసమయి 'కడుపులో ఏమీ దాచు కోకుండా'తనదైన రీతిలో వ్యాఖ్యానాలు చేశారు. సర్కారు పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 'ఇటీవల నేను చదువు చెప్పిన (టీచర్‌గా) బడికి వెళ్తే అప్పు డెట్ల ఉందో.. ఇప్పుడు అట్లనే ఉంది. మారిందల్లా.. బోర్డు మీద ఆంధ్రప్రదేశ్ పేరు పోయి తెలంగాణ వచ్చింది. వేరే ఏమీ అను కోవద్దు. రాజేందర్ అన్నకు, నాకు వాస్తవాలు మాట్లాడటమే వచ్చు' అని కుండబద్దలు కొట్టారు. 'ఉద్యమాల నుంచి వచ్చినవాళ్లం, అబ ద్ధాలాడం.. వాస్తవాలు చెప్పకుంటే పొట్ట ఊర్కోదు. రాజేందర్ అన్నకు కొన్ని విషయాలు తెలియదు, ఉపాధ్యాయ వృత్తి నుంచి వచ్చిన వాడిని నేను కాబట్టి నాకన్నీ తెలుసు. బీఈడీ టీచర్ పరీక్ష ఐఏఎస్ కంటే పెద్దది.. కలెక్టర్ ఏమ నుకోవద్దు' అని వ్యాఖ్యానించారు. ఈ సంద ర్భంగా ఈటల రాజేందర్ నవ్వుతూ 'జాగ్రత్తగా మాట్లాడు'అని రసమయికి సూచించారు. 'ఏం కాదన్న. ఉన్నదున్నట్లు మాట్లాడుకోకపోతే నడు వదు. అప్పటికిప్పటికి పాఠశాలల్లో మౌలిక వస తుల కల్పనలో పెద్ద తేడా ఏమీ లేదు. ఇన్ని నిధులు ఇస్తున్నాం. విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నాం. మౌలిక వసతుల లేమి కనిపిస్తుంది' అని రసమయి వ్యాఖ్యానించారు. కాగా కరీంన గర్ కలెక్టరేట్‌లో జరిగిన ఈ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హాజరు కాలేదు. మంత్రిగా ఈటలను తప్పించి కమలాకర్‌కు అవ కాశం ఇస్తారనే ప్రచారంతో కరీంనగర్ టీఆర్ఎస్ రెండుగా విడిపోయిన నేపథ్యంలో కమలాకర్

మాట్లాడుతున్న రసమయి. చిత్రంలో ఈటల

గైర్హాజరు గురువారం చర్చనీయాంశంగా మారిం ది. ఈ విషయంపై ఎమ్మెల్యే గంగులను 'సాక్షి' సంప్రదించగా, అత్యవసర పని మీద హైదరా బాద్ వెళ్లడంతో రాలేదని, తాను ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు గైర్హాజరు అవుతున్న విషయాన్ని కలెక్టర్‌కు సమాచారం అందించానని తెలిపారు.

'హీరా' స్కామ్ 5,600 కోట్లు

దేశంలో 1.72 లక్షల మంది బాధితులు

సాక్షి, హైదరాబాద్: హీరాగోల్డ్ డిపాజిటర్లను మోసం చేసిన కేసులపై దర్యాప్తు వేగవంతంగా జరుగుతోందని, ఆ కంపెనీ ఎండీ నౌహీరా షేక్‌పై ఎనిమిది క్రిమినల్ కేసులు నమోదైతే నాలుగు కేసులో చార్జిషీట్లు దాఖలు చేశామని సీసీఎస్ పోలీసులు హైకోర్టుకు తెలిపారు. హీరాగోల్డ్ కంపెనీకి చెందిన 85 ఆస్తుల్ని జప్తు చేసి కోర్టు ఉత్తర్వుల కోసం దరఖాస్తు చేశామన్నారు. తనపై పలు పోలీస్ స్టేషన్లల్లో కేసులు నమోదు చేసి బెయిల్ లభిం చకుండా పోలీసులు అడ్డుకుంటున్నారని, కేసులన్నిం టినీ సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేటింగ్ ఆఫీసర్‌కు (ఎస్ఎఫ్ ఐఓ) బదిలీ చేయాలని ఆ కంపెనీ ఎండీ నౌహీరాషేక్ దాఖలు చేసిన కేసులో సీసీఎస్ తరపున ఏసీపీ కె.రామ్ కుమార్ అదనపు అఫిడవిట్ దాఖలు చేశారు. డబ్బు తరలింపు వ్యవహారాన్ని తేల్చేందుకు ఫోరెన్సిక్ ఆడిట్, డేటా విశ్లేషణ చేస్తున్నామన్నారు. తెలంగాణలోనే కాకుండా దేశవ్యాప్తంగా 1.72 లక్షల మంది నుంచి రూ.5,600 కోట్లను హీరాగోల్డ్ డిపాజిట్లుగా సేకరించిం దని, డిపాజిటర్ల ప్రయోజనాల కోసం దర్యాప్తు కొన సాగించాల్సిందేనన్నారు. ఎస్ఎఫ్ఐఓ, ఆదాయపు పన్ను శాఖ, ఆర్‌బీఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ల సమ న్వయంతో కేసు దర్యాప్తు జరుగుతోందన్నారు. నౌహీరా కు బెయిల్ మంజూరు చేయవద్దని కోరారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి

ఉధృతంగా గోదావరి

- కాళేశ్వరం వద్ద 9.65 మీటర్ల ఎత్తులో ప్రవాహం
- లక్ష్మీ బ్యారేజీలో 44, సరస్వతీ బ్యారేజీలో ఒక గేటు ఎత్తివేత

కాళేశ్వరం/వాజేడు: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం వద్ద గోదావరి నది ఉగ్రరూపం దాల్చింది. ఇక్కడ రెండు నదులు కలసి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. గురువారం సాయంత్రం వరకు పుష్కర ఘాట్లను తాకుతూ 9.65 మీటర్ల ఎత్తులో వరద దిగువకు మేడిగడ్డ వైపు వెళ్తుండటంతో రెవెన్యూ అధికారులు అప్రమత్తమయ్యారు. రాత్రి వరకు ప్రాణహిత వరద ప్రవాహం పెరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. కాగా, లక్ష్మీ బ్యారేజీలో 85 గేట్లకు గాను 44 గేట్లు ఎత్తడంతో దిగువకు 2.93 లక్షల క్యూసెక్కుల వరద వెళ్తోంది. ఇన్‌ఫ్లో 3.19 లక్షల క్యూసెక్కుల వరద వస్తోంది. బ్యారేజీ సామర్థ్యం 16.17 టీఎంసీలు కాగా 6.691 టీఎంసీల నిల్వ ఉంది. అన్నారం సరస్వతీ బ్యారేజీలో 66 గేట్లలో ఒక గేటు ఎత్తారు. ఇదిలా ఉండగా.. ములుగు జిల్లా వాజేడు మండల పరిధి పేరూరు వద్ద గురువారం ఉదయం నుంచి గోదావరి ఉధృతంగా పెరిగి 11.24 మీటర్ల ఎత్తున ప్రవహిస్తోంది.

మిర్చి @16,800

ఖమ్మం వ్యవసాయం: తేజా రకం మిర్చి ధర దూకుడు ప్రదర్శిస్తోంది. ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో 'తేజా'రకం మిర్చికి గురువారం రూ.16,800 పలికింది. ఈ రకం మిర్చికి అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్ ఉండటంతో ఇక్కడ కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసిన సరుకు ధర పెరుగుతోంది. గతేడాది పంటను రూ.7,500 నుంచి రూ.8,500 చొప్పున వ్యాపారులు కొనుగోలు చేసి.. కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేశారు. నిల్వ పంటకు ప్రస్తుతం రెట్టింపు ధర పలుకుతోంది.

ప్రేమ వేధింపులకు విద్యార్థిని బలి

గతనెల 29న ఆత్మహత్యాయత్నం

- చికిత్స పొందుతూ మృతి
- నిందితుడిపై నిర్భయ కేసు

కమలాపూర్: ప్రేమ వేధింపులకు ఓ విద్యార్థిని బలైంది. వరంగల్ అర్బన్ జిల్లా కమలాపూర్ మండలం మాదన్న పేటకు చెందిన కుమ్మరి కావ్య (20) హన్మకొండ భీమారంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో డిగ్రీ చదువుతోంది. ఓ ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలో రికవరీ బాయ్‌గా పనిచేస్తున్న మాదన్నపేటకే చెందిన శివరాత్రి సదయ్య (25) కొంత కాలంగా ప్రేమిస్తున్నానంటూ కావ్య వెంటపడుతూ వేధింపులకు గురి చేస్తు న్నాడు. ఈ క్రమంలో గత నెల 29న కావ్య కళాశాలకు వెళ్లగా అప్పటికే అక్కడ ఉన్న సదయ్య తనను ప్రేమిం చాలని వేధించి అవమానపర్చాడు. కళా శాల వద్ద జరిగిన విషయాన్ని తల్లిదం డ్రులకు చెప్పుకుని విలపించగా ఓదార్చారు. అనంతరం వారు కూలీ

కావ్య (ఫైల్)

పనులకు వెళ్లగా ఇంటి వద్ద ఒంటరిగా ఉన్న కావ్య పురుగుల మందు తాగగా.. ఇరు గుపొరుగువారు 108 వాహనంలో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందినట్లు ఇన్‌స్పెక్టర్ డి.రవిరాజు తెలిపారు. నిందితుడిపై నిర్భయ కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

పంచాయతీలకు 339 కోట్లు: ఎర్రబెల్లి

సాక్షి ప్రతినిధి, వరంగల్: గ్రామాల సమ గ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పంచాయ తీలకు ప్రతి నెలా రూ. 339 కోట్ల నిధు లను విడుదల చేస్తుందని పంచాయ తీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. సర్పంచ్ ఆదేశాల మేరకే ఉపాధి హామీ పనులు జరిగేలా చేశామన్నారు. సంత కాల కోసం సతాయించే ఉప సర్పంచ్ లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ప్రతి గ్రామానికి ఒక కార్యదర్శిని నియమిస్తున్నామని తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వము

జిల్లా కలెక్టర్ కార్యాలయము, వనపర్తి

లేఖ సంఖ్య. జ/1727/2018 తేది. 27-07-2019

భూసేకరణ ఫునరుపారి ఫునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టము 2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 19(1) మరియు రాష్ట్ర జూలై 25 (1)ను అనుసరించి)

ఫారం - VII

ముసాయిదా ప్రకటన (పబ్లికేషన్ ఆఫ్ డిక్లరేషన్)

ఈ దిగువ నిర్దిష్ట వరిచిని వనపర్తి జిల్లా గోపాలపేట మండలం యొక్క గోపాలపేట గ్రామంలోని పట్టా భూమి పెర్నిష్టములో (2-38) ఎకరముల భూమి ప్రజా ప్రయోజనం నిమిత్తం అనగా బుద్ధారం ఎదమ కాలువ నుండి కి.మీ. 8,500 నుండి 8,650 కాలువ రూపొందించుట వరుల నిమిత్తం, అవసరమైయున్నదని భావించి.

కావున వనపర్తి జిల్లా గోపాలపేట మండలం యొక్క గోపాలపేట గ్రామము పెర్నిష్టమ (2-38) గుంటలు గల భూమి ఈ క్రింది అనుబంధంలో చూపిన వారిని పైన చూపిన ప్రాజెక్టు నిర్మాణానకు అవసరమైనందుకు భూమిని సేకరించటకుఁ ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయునైనది.

పైద్యూల్

క్రమ సంఖ్య	సర్వే నెం.	పట్టా / ప్రభుత్వం	మొత్తం లేదా పాక్షికం	ఎంత విస్తీర్ణం లేదా పాక్షిక విస్తీర్ణం	పట్టాదారు పేరు / అనుభవదారు పేరు	ఇతర వివరం / సంఖ్య / కట్టడం రకం / మార్పిడి వివరాలు
1	560	పట్టా	మొత్తం	1.19	ఆశోక్ కుమార్ తండ్రి గోపాలమూర్తి	లేవు
2	560	పట్టా	మొత్తం	1.19	సునీత భర్త రమేష్ కుమార్	లేవు
			మొత్తం	2.38		

సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30/2013 క్రింద భూసేకరనపై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన పిదప ఇట్టి ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయునైనది.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇసుమ, ప్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూమిలలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టుకు నిర్మాణములకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును, లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఎథైన పని దినములలో మరియు కార్యాలయము పని వేళలలో భూసేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్ ఫీసా ప్రాజెక్ట్, అర్. ఎల్.ఐ.ఎస్.పి-2 పెబ్బేర్ గారి కార్యాలయములో పరిశీలించకొను నిమిత్తము అందుబాటులో ఉందును.

సం/- సం/- సం/- సం/-

ప్రత్యేక ఉప కలెక్టర్, (భూ.సే) సందుక్ష కలెక్టర్, జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి,

ఆర్.ఎల్.ఐ.ఎస్.పి, యూనిట్-2, పెబ్బేరు వనపర్తి వనపర్తి వనపర్తి

DIPR No.591/LA/PP/Agency/2019-20

తెలంగాణ ప్రభుత్వము

జిల్లా కలెక్టర్ కార్యాలయము, వనపర్తి

ఫారం - సి

నోటిఫికేషన్

భూసేకరణ ఫునరుపారి ఫునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం 2016 (చట్టం నెం.21/2017) ద్వారా సవరించబడిన భూసేకరణ ఫునరుపారి, ఫునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 సెక్షన్ 11(1) మరియు 10ఎ మినహాయింపు అనుసరించి (రూల్ 6/12) చూడుము

ఫైల్ నెం.జ/40/2019 తేది.06-02-2019

ప్రజా ప్రయోజనము నిమిత్తం అనగా రాజీవ్ రహ్ర అభోషన్ పథకం కి-14 ఎస్ఎమ్‌బి కడిల 0.002 నుండి 0.225 కాలువ రూపొందించుట కొరకు వనపర్తి జిల్లా శ్రీరంగా పూర్ మండలం యొక్క ఆలిపామూల గ్రామం యొక్క మొత్తం ఎ 0.26 1/4 గుంటలు భూమి అవసరమై ఉన్నదని తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్ వనపర్తి వారు భావించుచున్నారు.

అందువలన పై తెల్పిన సరసు ప్రాజెక్టు కొరకు వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండలం యొక్క ఆలిపామూల గ్రామంలో ఎ.0.26 1/4 గంటలు విస్తీర్ణం గల భూమి ఈ దిగువ తెల్పిన విధంగా వివరణాత్మక వివరం ప్రకారం స్వాధీనత కొరకు ప్రతిపాదించడమైనదని తెలుపబడ్డమైనది.

గ్రామము - ఆలిపామూల మండలం - శ్రీరంగాపూర్

క్రమ సంఖ్య	సర్వే నెం.	పట్టా / ప్రభుత్వం	మొత్తం లేదా పాక్షికం	ఎంత విస్తీర్ణం లేదా పాక్షిక విస్తీర్ణం	పట్టాదారు పేరు / అనుభవదారు పేరు				వివరాలు
1	2	3	4	5	6	7	8	9	10
1	188	పట్టా	మొత్తం	0.12 1/4	మాల్ల తండ్రి నకిమయ్య	188/1	186	188	189
				0.03 1/2	బి.జక్కన్న తండ్రి చిన్నయ్య	189	185	188	189
				0.03 1/2	బుద్దన్న తండ్రి చిన్నయ్య	189	185	188	189
				0.03	అలివేలు భర్త రాములు	189	185	188	189
2	189	పట్టా	మొత్తం	0.01	బి. మల్లు తండ్రి చిన్న వీరన్న	189	185	188	189
				0.01	రాములు తండ్రి చిన్న వీరన్న	189	185	188	189
				0.01	అంజమ్మ తండ్రి చిన్న వీరన్న	189	185	188	189
				0.01	నాగరాజు తండ్రి చిన్న వీరన్న	189	185	188	189
				0.38 1/4					

నెల్లు			నిర్మాణములు		
సర్వే నెంబర్	నెల్లు వివరములు	నెల్లు సంఖ్య	సర్వే నెంబర్	వర్షము	విస్తీర్ణము
-	-	-	-	-	-

భూసేకరణ పునరావాస మరియు రిసెటిల్మెంట్ (తెలంగాణ సవరణ) చట్టం 2016 (చట్టం నెం.21 ఆఫ్ 2017) పారదర్శకత మరియు పరిహారాన్ని కొరకు హక్కు చట్టం ద్వారా సవరించబడిన విధముగా భూసేకరణ పునరావాస మరియు రిసెటిల్మెంట్ (తెలంగాణ సవరణ) చట్టం 2013 (కేంద్ర చట్టము నెం.30/2013)లో నిక్షిప్తమ పరిహారం మరియు పారదర్శకత హక్కు యొక్క సెక్షన్ 11(1) యొక్క నిబంధనల క్రింద ఇందుకు సంబంధించిన వారందరికీ ఈ ప్రకటన చేయబడినది.

భూమి యొక్క ప్లాన్ జిల్లా కలెక్టర్, వనపర్తి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ భూసేకరణ ఆర్.ఎల్.ఐ.ఎస్.పి, -2 పెబ్బేర్ వారి కార్యాలయములో ఏథైనా పని దినములలో పరిశీలించుకొనవచ్చును. తెలంగాణ ప్రభుత్వం / కలెక్టర్ - కం-సరిధైన ప్రభుత్వము సదరు చట్టం యొక్క సెక్షన్ 12లో తెలిపిన మరియు నిర్దేశిత విధంగా వారి పనిని సరిగా చేవట్టుట కొరకు అవసరమైన అన్ని ఇతర చట్టాలను చేయుటకు & భూమిలోనికి ప్రవేశించుటకు మరియు సరిగా చేయుటకు ఏదేని భూమి యొక్క ఎత్తుపల్లాలు తీసుకొనులకు సబ్ సాయిల్ త్రావ్వటకు లేదా బోర్ చేయుటకు ప్రత్యేక ఉప కలెక్టర్ భూసేకరణ అధికారి మరియు అతని సిబ్బందిని అధికారిగా అధికారమిచ్చుటకు.

చట్టం సెక్షన్ 11(4) క్రింద కలెక్టర్ యొక్క ముందస్తు అనుమతులు లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేది నుండి భూమి యొక్క ఏదేని లావాదేవీలు అనగా అమ్మకాలు / కొనుగోలు మొదలైనవి లేదా అటువంటి భూములపై ఏదేని బాధాకారములు సృష్టించుటకు కారణమగుట లేదా ఏదేని లావాదేవి ఎ వ్యక్తి చేయరాదు. పరిహారం యొక్క సంప్రదింపుల ద్వారా సెటిల్మెంట్ కొరకు అసక్తి / ప్రభావితమయే వ్యక్తులందరి నుండి క్లెయింలు మరియు సేకరణకు అభ్యంతరాలు ఏమైనా ఉంటే భూమిలో ఆసక్తి గల వ్యక్తులు చట్టం యొక్క సెక్షన్ 15 క్రింద ఏర్పాటు ప్రకారం ఈ నోటిఫికేషన్ ప్రచురించిన తేది. నుండి 60 (అరువది) రోజుల లోపల భూమిలో ఆసక్తి గల వ్యక్తులంచే జిల్లా కలెక్టర్ / అధికృత సమక్షంలో సమర్పించవచ్చు

సం/- సం/- సం/- సం/-

ప్రత్యేక ఉప కలెక్టర్, (భూ.సే) సందుక్ష కలెక్టర్, జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి,

ఆర్.ఎల్.ఐ.ఎస్.పి, యూనిట్-2, పెబ్బేరు వనపర్తి వనపర్తి వనపర్తి

DIPR No.611/LA/PP/Agency/2019-20

ఎల్పీజీ, పెట్రోల్ బంకులకు వన్ టైమ్ లైసెన్స్

సాక్షి, హైదరాబాద్: ఎల్పీజీ, పెట్రోల్ బంకులు, కిరోసిన్ డీలర్లకు ప్రతి ఏడాది లైసెన్స్ రెన్యువల్ నుంచి మినహాయింపు నిస్తూ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఒకసారి లైసెన్స్ తీసు కున్నవారు ప్రతి ఏడాది రెన్యువల్ చేసు కోవాల్సిన అవసరం లేకుండా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా వన్ టైమ్ లైసెన్స్ ఇవ్వాలని నిర్ణయం తీసు కుంది. తెలంగాణ రాష్ట్ర పెట్రోలియం ప్రొడక్ట్స్ (లైసెన్సింగ్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ సప్లయిస్ ఆర్డర్-2016)లో అం దుకు అనుగుణంగా సవరణలు చేస్తూ గురువారం పౌరసరఫరాల శాఖ జీవో విడుదల చేసింది. దీంతోదాదాపు 2,553 పెట్రోల్ బంకులు, 723 ఎల్పీజీ డీలర్లు, 900 వరకున్న కిరోసిన్ డీలర్లకు ఈ జీవోతో ప్రయోజనం చేకూరుతుంది.

సిరిసిల్లలో జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజీ

ఏర్పాటుపై కేటీఆర్ ప్రత్యేక శ్రద్ధ

- 80 ఎకరాల స్థలాన్ని పరిశీలించిన కమిటీ
- వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రారంభం

సాక్షి, హైదరాబాద్: సిరిసిల్లలో జవహ ర్‌లాల్ నెహ్రూ టెక్నాలాజికల్ యూని వర్సిటీ (జేఎన్‌టీయూ) ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటుకాబోతోంది. మాజీమం త్రి, టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తా రక రామారావు ప్రత్యేక చొరవతో ఈ కాలేజీ ఏర్పాటుకు కసరత్తు మొదలైంది. ఇందుకోసం ఉన్నత విద్యాశాఖ ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ తుమ్మల పాపిరెడ్డి నేతృత్వంలోని ఆ కమిటీ ప్రతి నిధులు బుధవారం సిరిసిల్లలో స్థల పరి శీలన జరిపారు. సిరిసిల్లలోని టెక్స్‌టైల్ పార్కు సమీపంలో 80 ఎకరాల ప్రభు త్వభూమి అందుబాటులో ఉందని కమిటీ గుర్తించింది. అక్కడ యూనివ ర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీని ఏర్పాటు చేయవచ్చన్న నిర్ణయానికి వచ్చింది. దీనిపై రెండు, మూడు రోజుల్లో ప్రభు త్వానికి పూర్తిస్థాయి నివేదికను అందజే యనుంది. ఆ నివేదిక ఆధారంగా ప్రభుత్వం ఆమోదం లభించిన తరు వాత కాలేజీ నిర్మాణ పనులను ప్రారం భించవచ్చని కమిటీ ప్రతినిధులు పేర్కొ న్నారు. వచ్చే జనవరి, ఫిబ్రవరి నాటికి నిర్మాణాలు పూర్తి చేయాలన్న లక్ష్యంతో కమిటీ ముందుకుసాగుతోంది. అప్పుడు అఖిల భారత సాంకేతిక విద్యా మండలి గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకొని వచ్చే విద్యాసంవత్సరంలో తరగతులను ప్రారంభించే కసరత్తు ప్రారంభించింది. రాష్ట్రంలో జేఎన్‌టీయూ, ఉస్మానియా, కాకతీయ, మహాత్మాగాంధీ యూనివర్సి టీల పరిధిలో 14 యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలున్నాయి. వాటిల్లో 3,071 సీట్లు మాత్రమే అందు బాటులో ఉన్నాయి. ఆ సీట్లను పెంచాలని, కొత్త యూనివర్సిటీ కాలేజీలను ఏర్పాటు చేయాలన్న డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది. ఈ కాలేజీ ఏర్పాటైతే యూనివ ర్సిటీ కాలేజీల్లో సీట్ల సంఖ్య పెరుగనుం ది. జేఎన్‌టీయూ పరిధిలో నాలుగు ఇంజనీరింగ్ కాలేజీలున్నాయి. అందులో ఒకటి కూకట్‌పల్లిలోని జేఎన్‌టీయూ క్యాంపస్ కాలేజీ కాగా, మరో కటి సుల్తా న్‌పూర్‌లో, ఇంకొకటి మంథనిలో, మరో కాలేజీ జగిత్యాలలో ఉన్నాయి.

CPGET-2019

DIRECTORATE OF ADMISSIONS

OSMANIA UNIVERSITY, HYDERABAD

NOTIFICATION

- For 2nd Phase of Certificate Verification & Web Options
- For 1st Phase of Certificate Verification & Web Options for M.P.Ed. & M.Ed.
- For Certificate Verification & Web Options for Special Category NCC Quota
- For Manual Counseling of National Integration Quota (NIQ), PH, CAP, Teachers / Lab. Asst.
- All PG Diploma and Other PG Courses (Not included in 1st Phase).

The qualified candidates of **CPGET-2019** are hereby informed that the certificate verification,

సాక్షి

శుక్రవారం, సెప్టెంబర్, 6

జనాగ్రహానికి జడిసిన చైనా

జనాగ్రహం పోటెత్తితే ఎంతటి నియంతైనా తలవంచాల్సిందేనని హాంకాంగ్ ఉద్యమకారులు నిరూపించారు. తమ స్వేచ్ఛాస్వాతంత్ర్యాలను కొంచెం కొంచెంగా కబళించి, చివరకు పూర్తిగా నగరాన్ని చెప్పుచేతల్లోకి తీసుకోవచ్చుననుకున్న చైనాకు శృంగభంగం చేశారు. నేరస్తుల అప్పగింత చట్టం సవరణ బిల్లుకు వ్యతిరేకంగా మూడు నెలలుగా ఉవ్వెత్తున సాగుతున్న నిరసనోద్యమానికి చైనా తలొంచక తప్పిందికాదు. సవరణ బిల్లును ఉపసంహరించుకుంటున్నట్టు ఆ నగర చీఫ్ ఎగ్జిక్యూటివ్ కారీ లామ్ బుధవారం ప్రకటించారు. కానీ ఇప్పటికే ఆలస్యమైపోయింది. తమ ఉద్యమ పరిధి విస్తరించిందని, కేవలం బిల్లు ఉపసంహరణ మాత్రమే సరిపోదని ఆందోళనకారులు ఇప్పుడు చెబుతున్నారు. ఇది అక్షరాలా ప్రజోద్యమం. ఎందుకంటే దీనికి నాయకులంటూ ఎవరూ లేరు. అయిదు నెలలక్రితం ఈ చిన్నగా మొదలైన ఆందోళన చూస్తుండగానే విస్తరించింది. వేలాది మందితో జరిగే నిరసనలు కాస్తా లక్షల్లోకి ఎగబాకాయి. ఎప్పుడూ రద్దీగా ఉండే నగర విమానాశ్రయానికి పది లక్షలమంది వచ్చిపడటంతో చైనా పాలకులకు, వారి తరపున రాజ్యమేలుతున్న కారీ లామ్‌కు ఎటూ పాలుపోలేదు. ఆధునిక టెక్నాలజీ సాయంతో ఆందోళనకారుల కూపీ లాగి ఎక్కడి కక్కడ అరెస్టులు చేస్తే అంతా సద్దుమణుగుతుందని వారు భావించారు. సెల్‌ఫోన్ల ఆధారంగా ఆందోళనకారులు ఎక్కడినుంచి వస్తున్నారో, ఎటుపోతున్నారో సులభంగా తెలుసుకోవచ్చునను కున్న ప్రభుత్వ వ్యూహాన్ని అదే టెక్నాలజీ సాయంతో యువతరం తుత్తినియలు చేశారు. నిఘా కెమెరాలు తమను గుర్తుపట్టకుండా మాస్క్‌లు ధరించారు. రోజులు గడిచేకొద్దీ ఆందోళన ఉధృతమైందే తప్ప ఎక్కడా తగ్గలేదు. బిల్లు ఇక మురిగిపోయినట్టేనని, దాన్ని గురించి ఎవరికీ ఆందోళన అవసరం లేదని కారీ లామ్ కొన్ని వారాల క్రితం చేసిన ప్రకటన ఎవరినీ సంతృప్తిపరచలేదు. చివరకు పోలీసులు బాష్పవాయు గోళాలు ప్రయోగించారు. రబ్బర్ బుల్లెట్లు, పెప్పర్ స్ప్రే వగైరాలు వినియోగించారు. 1,100మందిని అరెస్టు చేశారు. ఉద్యమకారుల వేషంలో వెళ్లి నిరసనల్ని విచ్ఛిన్నం చేసే ప్రయత్నం చేశారు. ఏం చేసినా ఉద్యమం ఆగకపోవడంతో చైనాకు దిక్కుతోచలేదు. ఇక చేసేది లేక సవరణ బిల్లును ఉపసంహరించుకుంటున్నామని తాజాగా ప్రకటించాల్సివచ్చింది.

ఎన్నడో 1840లో ఈ ప్రాంతాన్ని అధీనంలోకి తెచ్చుకున్న బ్రిటిష్ వలస పాలకులు ఆ తర్వాత 1898లో చైనాతో 99 ఏళ్ల లీజుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. మధ్యలో రెండో ప్రపంచ యుద్ధ సమయంలో స్వల్పకాలం అది జపాన్ ఏలుబడిలోకి కూడా వెళ్లింది. లీజు పూర్తయ్యాక 1997 జూలై 1న హాంకాంగ్‌ను తన స్వాధీనంలోకి తెచ్చుకున్నప్పుడు 50 ఏళ్లపాటు... అంటే 2047 వరకూ ఆ నగరానికి స్వయంప్రతిపత్తిని పూర్తి స్థాయిలో కొనసాగిస్తామని ఆనాటి చైనా ఉపప్రధాని డెంగ్ జియావోపింగ్ రాతపూర్వకంగా హామీ ఇచ్చారు. 'ఒకే దేశం-రెండు వ్యవస్థల' విధానాన్ని పాటిస్తామని, ఆ నగరంపై తమ పెత్తనం రుద్దబోమని ఆయన చెప్పారు. ఈ విధానం కింద హాంకాంగ్ తన ఆర్థిక, వాణిజ్య విధానాలను తానే నిర్ణయించుకోవచ్చు. పాలనా నిర్వహణ, శాసనాధికారం, న్యాయవ్యవస్థ కూడా హాంకాంగ్‌వే కొనసాగాలి. కానీ ఆచరణలో ఇదంతా నీరుగారింది. పాలన హాంకాంగ్‌దే అయినా, తాను నిర్ణయించిన వ్యక్తే దాని చీఫ్ ఎగ్జిక్యూటివ్ అయ్యేవిధంగా చైనా పావులు కదిపింది. తెరవెనక ఉంటూ తన నిర్ణయాలు అమలు చేయడంతోపాటు హాంకాంగ్‌కి ఉన్న అధికారాలను కత్తిరించడం ప్రారంభించింది. 2017లో కారీ లామ్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచీ ఇదే తంతు కొనసాగుతూ వస్తోంది. పాలనా వ్యవస్థలోని చైనా వ్యతిరేకుల్ని అనర్హులుగా ప్రకటించడం, ఉద్యమాల్లో పాల్గొనేవారికి పోటీ చేసే హక్కును నిరాకరించడం, చైనా వ్యతిరేకులుగా ముద్రపడినవారిని చైనాకు అపహరించుకుని తీసుకెళ్లడం వగైరాలన్నీ సాగాయి. వీటన్నిటికీ పరాకాష్టగా నేరస్తుల అప్పగింత చట్టం సవరణ బిల్లు రంగ ప్రవేశం చేసింది. అది చట్టమైతే ఎవరినైనా, ఏ సాకుతోనైనా చైనాకు అప్పగించవచ్చు. ఏమాత్రం విశ్వసనీయతలేని న్యాయవ్యవస్థ రాజ్యమేలుతున్న చైనాలో నేరం రుజువైందన్న పేరిట ఎంత కఠిన శిక్షలైనా విధించే ప్రమాదం ఉంది. పైగా అది వెనకటి కాలంనుంచి వర్తిస్తుందన్న నిబంధన ఉండటంతో హాంకాంగ్ ప్రజల సహనం నశించింది. దాని పర్యవసానమే ప్రస్తుత ఉద్యమం. మార్చిలో తొలుత ఇది కేవలం చిన్న పాటి నిరసనలకే పరిమితమైంది. అది చూస్తుండగానే జూన్ నాటికి పూర్తిస్థాయి మహోద్యమంగా మారింది. ఒక దశలో చైనా సైన్యం రంగంలోకి దిగుతుందన్న కథనాలు వినబడ్డాయి. బిల్లు ఉపసంహరణకు అనుమతించమంటూ తాను కోరినా చైనా పాలకులు అందుకు అంగీకరించడంలేదని, ఇక రాజీనామా చేయడం తప్ప గత్యంతరం లేదని కారీ లామ్ వ్యాపారవేత్తల సమావేశంలో మాట్లాడిన మాటలు సామాజిక మాధ్యమాల్లో వెల్లడై చైనా పరువుతీశాయి.

ఆ ఉద్యమాన్ని అణిచేస్తే తన ఆర్థిక వ్యవస్థ ఒడిదుడుకుల్లో పడకతప్పదని చైనా ఆలస్యంగా నైనా గ్రహించకతప్పలేదు. గతంతో పోలిస్తే హాంకాంగ్ ఆర్థిక వ్యవస్థ నీరసించినా 2016 గణాంకాల ప్రకారం చైనాలోని 13,370 కోట్ల డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో 61 శాతం ఆ నగరంద్వారా వచ్చినవే. వేరే దేశాల్లో చైనా పెట్టే పెట్టుబడుల్లో 60 శాతం హాంకాంగ్‌లోనే ఉన్నాయి. ఉద్యమంపై ఉక్కుపాదం మోపితే ఇదంతా పేకమేడలా కూలుతుంది కనుకే ఆ దేశం వెనక్కి తగ్గింది. ఇలాంటి ఉద్యమమే తన గడ్డపైన తియనాన్మెన్ స్క్వేర్‌లో అంకురించినప్పుడు చైనా దాన్ని ఉక్కుపాదంతో అణిచేసింది. కానీ అలాంటి ఎత్తుగడలు హాంకాంగ్‌లో చెల్లుబాటు కాలేదు. అసమ్మతిని, భిన్నాభిప్రాయాలను గౌరవించలేని పాలకులకు హాంకాంగ్ ఉద్యమం కనువిప్పు కావాలి. ప్రజలకిచ్చిన హామీలను గౌరవించనప్పుడూ, వారి మనోభావాలను పరిగణనలోకి తీసుకోనప్పుడూ ప్రతిఘటన తప్పదని గుర్తించాలి.

గ్రహం అనుగ్రహం

శ్రీ వికారి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష ఋతువు
భాద్రపద మాసం, తిథి శు.అష్టమి రా.1.24 వరకు, తదుపరి నవమి
నక్షత్రం అనూరాధ ఉ.10.02 వరకు, తదుపరి జ్యేష్ఠ, వర్జ్యం ప.3.37 నుంచి 5.13 వరకు, దుర్ముహూర్తం ఉ.8.15 నుంచి 9.04 వరకు తదుపరి ప.12.21 నుంచి 1.10 వరకు
అమృతఘడియలు... రా.1.55 నుంచి 2.43 వరకు.

సూర్యోదయం : 5.49
సూర్యాస్తమయం: 6.07
రాహుకాలం : ఉ.10.30 నుంచి 12.00 వరకు
యమగండం : ప.3.00 నుంచి 4.30 వరకు

ఉపేక్షిస్తే ఇక ఉపద్రవాలే!

బిలీప్ రెడ్డి

స్థానిక పాలనా సంస్థల నిర్వాకాల నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయి దాటి అంతర్జాతీయ ఒప్పందాల వరకు పర్యావరణానికి అంతటా విఘాతాలే! నిజాయితీగా పర్యావరణ పరిరక్షణ జరుపడానికి ప్రభుత్వాలే అతి పెద్ద ప్రతిబంధకాలు. రాజకీయ విధాన నిర్ణయాలు-అమలే అవరోధాలు. ఇది అన్ని స్థాయిల్లో జరుగుతోంది. 'ఆవులు చేలో మేస్తే దూడలు గట్టున మేస్తాయా...?' అన్న చందంగా కార్పొరేట్లు, కంపెనీలు, పరిశ్రమలు, జన సమూహాలు... ఇలా ఎవరికి వారు విచ్చల విడిగా కాలుష్య కారకాలవుతున్నారు. వెరసి సమస్య రోజురోజుకూ జఠిలమౌతోంది. శాస్త్రవేత్తల అంచనాల్ని మించి భూతాపోన్నతి హెచ్చుతోంది. వాతావరణ మార్పులు వేగం పుంజుకున్నాయి. ధృవపు మంచు అసాధారణంగా కరుగుతోంది. సముద్రమట్టాలు పెరుగుతున్నాయి. తీర నగరాలు ప్రమాదపు అంచుకు జారుతున్నాయి. వర్ష రుతుక్రమం మారి వ్యవసాయ రంగం వికటిస్తోంది. ఎడారీకరణ వేగం పుంజుకుంది. అంతటా ప్రతికూల ప్రభావం పడి ఆహారోత్పత్తి మందగిస్తోంది. ఇబ్బడి ముబ్బడి వినియోగంతో శిలాజ ఇంధన నిల్వలు అడుగంటుతున్నాయి. ప్రత్యామ్నాయ-పునర్వినియోగ ఇంధనాల ఉత్పత్తి నత్తనడకన సాగుతోంది. అంత తేలిగ్గా నశించని ప్లాస్టిక్ భూమి, సముద్రం అని హద్దుల్లేకుండా సర్వత్రా వ్యాపిస్తోంది. ఇంటా బయటా గుట్టలుగా పేరుకుపోతోంది. ఇతరత్రా వ్యర్థాల నిర్వహణ కూడా దేశంలో నిరాశాజనకంగా ఉంది. భవిష్యత్తు భయం పుట్టిస్తోంది. ఐక్యరాజ్య సమితి (యూఎన్) ప్రతిపాదించిన పదిహేడు సుస్థిరాభివృద్ధి లక్ష్యాల (ఎస్డీజీ) సాధనవైపు అడుగులు తడబడుతున్నాయి. న్యాయస్థానాలు కల్పించుకొని మందలిస్తే తప్ప చలించని స్థితిలో ప్రభుత్వాలున్నాయి. అంతర్జాతీయ, జాతీయ ఒప్పందాలు, చట్టాలు, రాజ్యాంగ నిర్దేశాల ప్రకారం ప్రతిదీ నిర్వహించాల్సింది, నియంత్రించాల్సింది ప్రభుత్వాలే! అవి సక్రమంగా నడిస్తేనే కార్పొరేట్లు అదుపాజ్ఞల్లో ఉంటాయి. పౌర సమాజం బాధ్యతగా వ్యవహరిస్తుంది. అంతే తప్ప, అన్నిసార్లూ న్యాయస్థానాలే పరిస్థితి చక్కదిద్దాలంటే, సరైన నిర్వహణతో ఆదుకోవాలంటే అదంత తేలిగ్గా అయ్యేది కాదు. అంపైర్లు ఎన్ని మార్లని ఆటను ప్రభావితం చేస్తారు...? ఆటగాళ్లు, జట్లు ప్రతిభ ప్రదర్శిస్తే తప్ప గెలుపోటములు అంపైర్లే నిర్ణయించజాలరు. కానీ, చీటికి మాటికి న్యాయస్థానాలు, న్యాయప్రాధికార సంస్థలపై ఆధారపడాల్సిన అవసరం తలెత్తుతోంది. వ్యర్థాల నిర్వహణ, ఇసుక విధానం, మొక్కల పెంపకం నుంచి అణు విద్యుదుత్పత్తి, అటవుల సంరక్షణ, భూతాపోన్నతి నిలువరించడం వరకు అన్నీ పెనుసవాళ్లే! పాలనా వ్యవస్థల సమర్థ నిర్వహణతోనే వాటిని ఎదుర్కొగలం. అందుకు, ఒక కొత్త జీవావరణ రాజకీయ సంస్కృతి అవసరం కనిపిస్తోంది.

సర్కార్లు చేస్తున్నది మేలా? కీడా?

తమ అధికారాల కోసం అరిచి అల్లరి చేసే ప్రభుత్వాలు, రాజ్యాంగ విహిత బాధ్యతల్ని విస్మరిస్తున్నాయి. రాష్ట్రాల హక్కుల్ని హరిస్తోందని కేంద్రంపై పెడబొబ్బలు పెట్టే రాష్ట్ర ప్రభుత్వాలు, మరోవంక స్థానిక సంస్థల్ని అన్ని విధాలుగా నిర్వీర్యం చేస్తుంటాయి. నిధులు, అధికారాలు కల్పించకపోగా రాజ్యాంగం కల్పించిన వాటి అధికారాల్ని దొడ్డిదారిన లాక్కుంటాయి. సహజవనరుల పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణ, స్థానికంగా ఆదాయవనరుల పరికల్పన వంటి విషయాల్లో స్థానిక పాలనా సంస్థలకుండే అప్రతిహత అధికారాల్ని అవి కొల్లగొడుతుంటాయి. ఈ నిర్వాకాలవల్ల గ్రామ పంచాయితీలకుండే నిర్ణయాధికారం గాలికిపోతుంది. సహజవనరులకు విఘాతం కలిగించే ప్రభుత్వ విధానాల వల్ల తలెత్తే సామాజిక, పర్యావరణ ప్రభావాల అధ్యయనాలు కూడా సర్కారు జరిపించడం లేదు. జరిపినా, పలు నిర్బంధాల నడుమ వాటిని తూతూ మంత్రంగా 'అయిందం'ని పిస్తారు. గోదావరి నది వెంట 39 కిలోమీటర్ల నిడివి, 1400 హెక్టార్ల మేర (మేడిగడ్డ-అన్నారం బరాజ్‌ల వరకు) పూడిక తీసివేత పేరుతో ఇసుకు కొల్లగొట్టడాన్ని జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్జీటీ) తప్పుబట్టింది. ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వాన్ని బుధవారం తీవ్రంగా మందలించింది. 'ఇది పూడిక తీసివేత కాదు, విధ్వంసం' అంది. ఆ ముసుగులో నదిగర్భం నుంచి 4 కోట్ల క్యూబిక్ మీటర్ల ఇసుక తరలించుకుపోవడాన్ని ఎన్జీటీ తీవ్రంగా పరిగణించింది. పర్యావరణ అనుమతి తీసుకోకపోవడం, పర్యావరణ ప్రభావాల అధ్యయనమే జరిపించకపోవడంపట్ల అభ్యంతరం వ్యక్తం చేసింది. దేశంలో కీలకమైన పర్యావరణ చట్టాలేవీ రావడానికి ముందే, స్థానిక సంస్థల అధికారాలు-బాధ్యతలకు సంబంధించి... రాత్లమ్ మున్సిపాలిటీ కేసు (1980) విచారిస్తూ జస్టిస్ కృష్ణయ్యర్ ఓ గొప్ప మాట చెప్పారు. 'పబ్లిక్ న్యూసెన్స్..... అనేది చట్ట ప్రకారం అందించాల్సిన సామాజిక న్యాయానికే ఓ సవాల్' అన్నారు. '.... పద్ధతి, మర్యాద, గౌరవంగా బతకడం అనేవి మానవహక్కుల్లో రాజీపడటానికి వీల్లేని అవిభాజ్య అంశాలని, వాటి పరిరక్షణ స్థానిక పాలనా సంస్థల ప్రాథమిక కర్తవ్యమ'ని ఆ తీర్పులో విస్పష్టంగా చెప్పారు. 'స్వచ్ఛభారత్'

సమకాలీనం

పేరుకే తప్ప, బాధ్యతాయుత కర్తవ్య నిర్వహణ స్థానిక సంస్థలు చేయట్లేదు. ప్రచార యావ తప్ప రాష్ట్ర-కేంద్ర ప్రభుత్వాలు చేస్తున్నదీ అంతంతే! పౌర సమాజం కూడా ఈ విషయంలో నిర్మాణాత్మక పాత్ర, బాధ్యత తీసుకోవాలి. చాలా చోట్ల అది జరగట్లేదు. ఫలితంగా ఆ కార్యక్రమమే మొక్కుబడిగా మారింది.

పెనుభూతాన్ని అద్దుకునేదెలా?

మనిషి దైనందిన జీవితంలో భాగమైన ప్రమాదకర ప్లాస్టిక్కును నియంత్రించడం ఎలా? ఈ సమస్య ప్రపంచమంతటికీ ఓ సవాల్ విసురుతోంది. కరిగించి, మరో రూపంలో తిరిగి వాడడం సాధ్యపడే మందపు ప్లాస్టిక్‌తో పెద్దగా ఇబ్బంది లేదు. పునర్వినియోగం లేకుండా ఒకేసారి వాడి-పాడేసే పలుచని ప్లాస్టిక్ అత్యంత ప్రమాదకారి. రోజువారీ అనేకానేక అవసరాలకు విచ్చలవిడిగా మనం వీటిని వాడుతున్నాము. చేతి సంచులు, కప్పులు, పార్శిల్ కవర్లు, ప్యాకింగ్‌కు వినియోగించే ర్యాపర్లు, రవాణా అయ్యే ఎలక్ట్రానిక్ వస్తువుల భద్రతకు వాడే సన్నని వ్యాక్యూమ్ కవర్లు.. ఇలా వివిధ రూపాల్లో పలుచని ప్లాస్టిక్ ఉంటోంది. ఇది కరగదు, తరగదు, నాశనమవకుండా వేయి సంవత్సరాల పైనే మనుగడలో ఉంటుంది. దీంతో రకరకాల ఇబ్బందులున్నాయి. భూమిపైన, భూపొరల్లో, వివిధ జల వనరుల్లో, సముద్ర గర్భంలో గుట్టలుగా పేరుకుపోతూ మనిషి మనుగడకు సవాల్‌గా మారింది. ఆహారంతో పాటు తక్కువ పరిమాణం, సూక్ష్మ రూపంలో ఇది జంతువుల, మనుషుల కడుపుల్లోకి వెళుతోంది. కేన్సర్ వంటి ప్రమాదకర జబ్బులకూ కారణమౌతోంది. ప్రధాని మోదీ, జాతినుద్దేశించి పది రోజుల కింద 'మనసులో మాట' చెబుతూ ప్లాస్టిక్ పెనుభూతంపై విరుచుకుపడ్డారు. 'హానికర ప్లాస్టిక్ రహిత భరతమాత'ను తీర్చిదిద్దుకోవాలని జాతికి పిలుపునిచ్చారు. పునర్వినియోగం లేని తక్కువ మందపు ప్లాస్టిక్ ఉత్పత్తిని నిషేధించబోతున్నట్టు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సంకేతాలిచ్చారు. మనిషి పరిణామ-ప్రగతి క్రమంలో ప్లాస్టిక్ క్రియాశీల భూమిక నిర్వహించింది. కానీ, కాలక్రమంలో చెడ్డ ప్లాస్టిక్ వల్ల ఉపయోగకరమైన మంచి ప్లాస్టిక్‌కూ అపకీర్తి వస్తోందని, సర్కారు ప్రచారంలోకి తెచ్చిన ఒక వీడియో టాక్‌లో కేంద్ర మంత్రి జావదేకర్ అన్నారు. 50 మైక్రాన్‌ల లోపు మందపు ప్లాస్టిక్ చేతి బస్తాలు, స్ట్రాలు, కప్పులు, కవర్లు తదితరాల్ని అక్టోబరు 2 (గాంధీ జయంతి) నుంచి నిషేధించే ఆలోచన ఉన్నట్టు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి. పౌర సమాజం సహకరించి ప్రత్యామ్నాయాల్ని వినియోగించాలని కోరారు. తక్కువ మందపు ప్లాస్టిక్ వినియోగంపైనే ఇన్నాళ్లు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల స్థాయిలో నిషేధం ఉండేది. అసలు ఉత్పత్తే లేకుంటే వినియోగం ఉండదు కదా! ఉత్పత్తినెందుకు నిషేధించరు? అనే ప్రశ్న జనసామాన్యంలో ఉదయించేది. ప్లాస్టిక్‌ను నిషేధించడం, లేదా అందుకోసం ఒక చట్టం తీసుకురమ్మని ఆదేశించడం తాము చేయజాలమని సుప్రీంకోర్టు 2016 (కరుణ సొసైటీ కేసు)లో స్పష్టం చేసింది. అది కార్యనిర్వాహక వ్యవస్థ బాధ్యత అనేది న్యాయస్థానం ఉద్దేశం. కఠిన నిబంధనలు, విధి విధానాలు రూపొందించుకొని అమలు చేయొచ్చుంది. బాధ్యత కలిగిన ప్రభుత్వాలు ఇందుకు సరిపోయే చట్టాలు-నిబంధనలు తెచ్చి, పకడ్బందీగా అమలుపరచడానికి ఉన్నత న్యాయస్థానం తీర్పేమీ అడ్డంకి కాదు.

కోట్లాది మందిని తరలించాల్సిందే!

సముద్ర తీర ప్రాంతాల జనావాసాలు భవిష్యత్తులో పెను ప్రమాదాన్ని ఎదుర్కోబోతున్నాయి. కారణం, వేగంగా సముద్ర జలమట్టం పెరగటమే! నాగరికత వికాస క్రమంలో పెద్ద సంఖ్యలో జనుల వలసకు గమ్యస్థానాలైన మహానగరాలెన్నో సాగరతీరాల్లోనే వృద్ధి చెందాయి. ఇప్పుడవే ప్రమాదంలో పడ్డాయి. కర్బన కాలుష్యాల క్రమం ఇలాగే ఉంటే, భూతాపోన్నతి ఇదే రీతిన పెరిగితే... సమీప భవిష్యత్తులోనే ధృవప్రాంతపు మంచు శిఖలు కరిగి సముద్ర మట్టాలు అసాధారణంగా పెరుగనున్నాయని ఐక్యరాజ్యసమితి (యూఎన్) ముసాయిదా పత్రమొకటి ఇటీవల వెల్లడించింది. ఈ ప్రమాద ప్రక్రియ ఇప్పటికే మొదలయిందని, వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టకపోతే ఇది అత్యంత వేగంగా నష్టం కలిగిస్తుందన్నది నివేదిక సారం. ఉత్తర దక్షిణ ధృవాల్లోని గ్రీన్‌లాండ్, అంటార్కిటికాలు వేగంగా కరిగిపోతున్నాయి. కర్బన ఉద్గారాలవల్ల, ఇతర కాలుష్యాల కారణంగా పెరిగే భూతాపోన్నతే ఈ మంచు ఖండాల్లోని ప్రస్తుత సంక్షోభానికి కారణం. 'వాతావరణ మార్పులపై ఏర్పడ్డ అంతర్‌ప్రభుత్వాల కమిటీ' (ఐపీసీసీ) ఇచ్చిన ప్రత్యేక నివేదిక ఇది. ఇప్పటికే మత్స్య సంపద తరుగుదల మొదలయింది. మానవ కారక కాలుష్యాన్ని తగు చర్యలతో నియంత్రించకుంటే, ఉత్తర ధృవపు మంచుకొండలు ఈ శతాబ్దాంతానికి కనీసం 30 శాతం కరిగి పోతాయనేది అధ్యయనం. అదే జరిగితే, 2050 నాటికి చిన్ని చిన్న దీవులు, కడలి తీరాల్లోని మహానగరాలు తీవ్ర 'సముద్ర జల మట్టాల' సమస్యను ఎదుర్కోనున్నాయి. భూతాపోన్నతి 2 డిగ్రీలు మించి పెరక్కుండా కట్టడి చేసినా, 2100 నాటికి సముద్రమట్టాలు 43 సెంటీమీటర్లు పెరుగుతాయనేది పరిశీలన. అప్పుడు సాగరతీరాల నుంచి 25 కోట్ల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సి ఉంటుంది. ఒక వైపు అమెజాన్ అడవుల్లో కార్చిచ్చు అంతర్జాతీయ రాజకీయ పరిణామాల్నే శాసిస్తోంది. ముప్పిరిగొనే ఈ ప్రకృతి విపత్తులు ఇంకే విపరిణామాలకు దారితీస్తాయో తెలియదు! పాలకులు, ప్రభుత్వాలు, పౌరసమాజం సమన్వయంతో చొరవ చూపితేనే సమస్య తీవ్రతను కట్టడి చేయగలవు.

ఈ-మెయిల్ : dileepreddy@sakshi.com

సోషల్ మీడియా

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!

బోధన

"ప్రధాని మోదీకీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాకీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు. ఆర్థిక వ్యవస్థను ఎలా నడపకూడదో, ప్రజలతో ఎలా వ్యవహరించకూడదో, దేశాన్ని ఎలా నడపకూడదో, మతం, కులం, వర్గం ఆధారంగా ప్రజలను ఎలా విడదీయకూడదో వాళ్లు ఎప్పటికప్పుడు నేర్పుతూనే ఉన్నారు" - దేవాన్ష్ వసంత్, విద్యార్థి

అమెరికా

"ఇండియాలో ట్రాఫిక్ చలానా రుసుం పెంపు గురించి గోల పెట్టే వారు అమెరికా రాగానే తప్పకుండా సీట్ బెల్ట్ పెట్టుకుంటారు" - కృతిక శివస్వామి, కళాకారిణి

విశ్వాసం

"తమ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పని చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వాలపై కశ్మీరీలకు నమ్మకం ఉండేది. నెల రోజుల సమాచార నిర్బంధం గతంలో ఎన్నడూ ఊహించనిది. కశ్మీరీల కోసం కాంగ్రెస్ ఎంతో చేసింది. బీజేపీ మాత్రం వాళ్లను ఖైదీల్లా చూస్తోంది" - షమా మహమ్మద్, కాంగ్రెస్ నేత

మళ్లింపు



"370వ అధికరణం ఎత్తివేత, యోగా దినోత్సవం, స్వచ్ఛ భారత్, రామ మందిరం వ్యవహారం ఇవన్నీ కూడా దేశం ఎదుర్కొంటున్న భయంకరమైన ఆర్థిక సంక్షోభం నుంచి దృష్టి మళ్లించడానికే" - మార్కండేయ కట్జూ, సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి

ఆరోగ్యం

"నా మెడికల్ రిపోర్ట్‌లు ఇప్పుడే వచ్చాయి. సరిగ్గా అదే సమయంలో చిదంబరానికి జైలు తప్పదని టీవీల్లో ఫ్లాష్ న్యూస్ వచ్చింది. సుప్రీంకోర్టు ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించింది. మందులా లేక ఈ మంచి వార్త నా ఆరోగ్యానికి మేలు చేస్తుందా అనేది నాకు అర్థం కావడం లేదు" - అమర్ సింగ్, ఎంపీ

ఉపాధ్యాయులు

"పిల్లలకు చపాతీ, ఉప్పు వడ్డిస్తున్న ప్రస్తుత తరుణంలో, గొప్ప ప్రొఫెసర్‌ను ఆధారాలు ఇవ్వమని అడుగుతున్న వేళ, ఆవులు, బాతులు ఆక్సిజన్ విడుదల చేస్తాయని మాట్లాడుతున్న సందర్భంలో మంచి ఉపాధ్యాయుల అవసరం చాలా ఉంది" - రాకేష్ ఎం. చతుర్వేది, జర్నలిస్ట్

చలాన్

"డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడి చలాన్ కట్టలేక ఢిల్లీలోని మాలవీయ నగర్‌లో ఒక వ్యక్తి తన బైక్ ను దగ్ధం చేశాడుట. ఇతరుల ప్రాణాలను పణంగా పెట్టి తాగి బండి నడిపడానికి ఇబ్బంది లేదుగానీ, ఫైన్ కట్టమంటే నిరసనగా బండి తగలబెడతాడా? చెత్త పని" - ప్రియాంకా చతుర్వేది, కాలమిస్ట్

జననేత జవ్వాజీ

ఆదివాసీ ఉద్యమ ప్రతినిధి, పీడిత ప్రజల పక్షాన పోరాడిన ఉద్యమయోధుడు, ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి జవ్వాజీ లక్ష్మీనారాయణ గత సంవత్సరం సెప్టెంబర్ 6న అనారోగ్యంతో అమరుడయ్యారు. జవ్వాజీ ఉద్యమ ప్రస్థానం అరణ్యంలో మొదలై ప్రజారణ్యంలో ప్రజల గొంతుకై నినదించింది. నాటి పీపుల్స్‌వార్ తరపున లీగల్‌గా పనిచేస్తూ వచ్చిన జవ్వాజీ అన్యాయాలపై గళమెత్తాడు. ఎన్నో నిర్బంధాలకు గురయ్యాడు. తాను నమ్మిన సిద్ధాంత కట్టుబాట్లను దాటలేదు. ఆర్థిక సమస్యలు వెంటాడినా, ఎన్ని అవరోధాలు ఎదురైనా చలించకుండా అనునిత్యం పీడిత ప్రజల పక్షాన పోరాటాలు చేసి జననాయకుడిగా ఎదిగాడు. గుండాల మండలంలో బొగ్గుబావులు ప్రారంభించడానికి ప్రయత్నించిన ప్రభుత్వ యంత్రాంగం, సింగరేణికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించాడు. బొగ్గుబావులు వస్తే గిరిజన, గిరిజనేతర ప్రజల బతుకులు చిద్రం అవుతాయని ప్రజలను చైతన్యపర్చి ఉద్యమదారులు వేశాడు. గుండాల మండలంలో జవ్వాజీ గిరి జననేతగానే కాకుండా సకలవర్గాలకు కావాల్సిన ప్రజానేతగా గుర్తింపు పొందాడు. కొమురం భీం, బీర్సా ముండాల వారసత్వాన్ని, సోయం గంగులు గెరిల్లా పంథాని ఆదర్శంగా తీసుకున్న జవ్వాజీ ఆదివాసీ ఉద్యమ నిర్మాత, ఉద్యమాల దిక్సూచిగా వెలిగాడు.

(నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండల కేంద్రంలో జవ్వాజీ ప్రథమ వర్ధంతి)

ప్రహ్లాద్, గుండాల

పెద్దల చదువుల మర్మమేమి?

విశ్లేషణ

మాడభూషి శ్రీధర్

డాక్టర్ రమేష్ పోక్రియాల్ నిషాంక్ మన విద్యా శాఖ మంత్రి, కవి, సాహితీవేత్త. హిందీలో పేరెన్నికగన్న రచయిత. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రిగా కూడా పని చేశారు. ప్రస్తుతం మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగా మోదీ మంత్రివర్గంలో పనిచేస్తున్నారు. ముఖ్య మంత్రి అయిన తరువాత కొలంబోలో ఉన్న ఒక అంతర్జాతీయ ఓపెన్ యూనివర్సిటీ ఆయనగారికి సాహిత్యంలో విశిష్టమైన సేవలందించారని ఒక డాక్టరేట్, అంతకుముందు శాస్త్రీయరంగంలో రచనలకు మరొక డాక్టరేట్ ఇచ్చింది. గ్రాఫిక్ ఎరా యూనివర్సిటీ ఒకటి, ఉత్తరాఖండ్ సంస్కృత విశ్వవిద్యాలయం మరొక గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశాయి. అయితే విచిత్రమేమంటే శ్రీలంకలో అంతర్జాతీయ ఓపెన్ యూనివర్సిటీకి అసలు యూనివర్సిటీగా గుర్తింపు లేదు. శ్రీలంకలోని యూజీసీ కూడా దాన్ని గుర్తించలేదు. ఇతరదేశాల్లో ఉన్న విశ్వవిద్యాలయాలకు యూజీసీ గుర్తింపు లేకపోతే మన యూజీసీ కూడా అంగీకరించదు. వారిచ్చే డిగ్రీలకు విలువ ఇవ్వదు. అంతేకాదు. మన దేశంలో సిఎస్ఐఆర్ (సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసర్చ్ సెంటర్) 1998లో దేశంలోని అన్ని జాతీయ ప్రయోగశాలలకు ఒక సర్క్యులర్ జారీ చేసింది. ఈ శ్రీలంక విశ్వవిద్యాలయం ఇచ్చే డిఎస్సీ డిగ్రీలను గానీ, మరే ఇతర డిగ్రీలను గానీ యూజీసీ గుర్తించలేదని, కనుక ఆ డిగ్రీలు చెల్లవని చాలా స్పష్టంగా పేర్కొంది. ఇటువంటి అద్భుతమైన సంస్థ ఇచ్చిన డిగ్

సాక్షి ఫ్యామిలీ
నల్లగొండ ॥ శుక్రవారం
6-9-2019

చంద్రయాన్-2 జాబిల్లిని చేరుతున్న వేళ

చల్లనయ్యా చందరయ్యా

ఎంతెంత దూరం... జాబిలెంత దూరం...
మనిషి చందుడ్ని అందుకోవడానికి ఆరాటపడుతూనే ఉన్నాడు.
చంద్రుడిపై పారాడడానికి మారాం చేస్తూనే ఉన్నాడు.
వెన్నెల కురిపించే ఆ రాజు రాజ్యంలో
తన జెండాను పాతడానికి దండెత్తుతూనే ఉన్నాడు.
చంద్రుడు బహుశా నవ్వుకుంటూ ఉంటాడు.
మేనమామకు ఉండే వాత్సల్యంతో గమనిస్తూ ఉంటాడు.
ఏం కావాలి చంద్రుడి నుంచి?
ఆ ప్రశ్న, దాని జవాబు శాస్త్రజ్ఞులకు వదిలిపెడదాం.
మనం మాత్రం చంద్రుడిలోని కుందేలును చూద్దాం.
అక్కడ కూర్చుని రాట్నం వడికే బామ్మతో కబుర్లు చెబుదాం.
చంద్రుడొచ్చే వేళ కథలకు ఊ కొడదాం.
చంద్రుడి వెన్నెలలో తడుస్తూ దుప్పటి కప్పుకుని కలలు కందాం.

ఆదిమ మానవునికి ప్రకృతి ఇచ్చిన తొలి టార్చ్‌లైట్ చంద్రుడు.

కారడవులలో, కారుచీకట్లలో, మహావృక్షాల నీడన, రాతి గుహల భయంకర ఛాయలలో నాటి మనిషికి లభించిన తొలి ఓదార్పు చంద్రుడు.

పగలల్లా వేట. రోజంతా తినీ తినక. తీరైన తిండి రాత్రి వేళలోనే. నలుగురి సమక్షంలోనే. గుంపంతా ఒకే చోట చేరి... నెగడు వేసుకొని... వేట కాల్చుకుంటూ... చంద్రుణ్ణి చూస్తూ తిన్న తిండే తిండి.

అందుకే చంద్రుడు గోరుముద్దలకు తోడు వచ్చాడు.

'చందమామ రావే జాబిల్లి రావే కొండెక్కి రావే గోగుపూలు తేవే' అని పసి పెదవుల నోటికి పాల బువ్వ అయ్యాడు. వారి మోమున దివ్య దరహాసమయ్యాడు.

చెట్టు కింద అవ్వ

చంద్రుణ్ణి ఇంత కాలంలో, ఎన్ని లక్షల కోట్ల మంది తేరిపార చూసుంటారు. చంద్రుడిలోకి చూపులు గుచ్చి ఎంత అన్వేషణ చేసి ఉంటారు. చంద్రుడి గురించి ఎన్ని ఊహలు అల్లి ఉంటారు. చంద్రుడి చుట్టూ ఉన్న మార్మికతకు ఎంత ఉద్విగ్న పడి ఉంటారు. చంద్రుడిపైకి చేరుకోవడం ఎలా అని అక్కడకు వెళితే బాగుండు అని ఎన్ని అనుకుని ఉంటారు.

ఎంతసేపు చూసినా వారికి చంద్రుడి నుంచి ఏ సమాధానమూ రాదు.

అక్కడ ఒక నీడ కనిపిస్తుంది.లేదంటే కుందేలు లాంటి ఛాయ కనిపిస్తుంది. ఊళ్లలోని పిల్లలు నులక మంచాలపై మెడ వరకూ దుప్పటి కప్పుకుని చంద్రుడి వైపే చూస్తూ అక్కడ చెట్టు కింద అవ్వ కూచుని దోసెలు పోస్తూ ఉంటుందని ఆకారాన్ని పోల్చుకుంటారు.

తనివి తీరదు.ఎన్నిసార్లు చూసినా తనివి తీరదు.

కళ్ల నిండా చూసుకోవడానికి సూర్యుడు పనికి రాడు. తారల తీరం బహుదూరం. మరి చేతికి చిక్కే వాడు... చూపుకు దక్కేవాడు ఒక్కడే. చందురుడు.

వెన్నెలను తాగి మాత్రమే చకోర పక్షి జీవిస్తుందట. అదెంత ధన్యజీవి. అమావాస్య రోజు పస్తులతో అది ఏం పాటలు పాడుకొని ఉంటుందో. వెన్నెలను చూసే కలువ రెక్క విప్పుకుంటుందట. వెన్నెల ముద్దాడుతున్న కలువను చూడని, ఆ దొరవు గట్టున కాసేపైనా చేరని, ఆ రెంటి వాట్సప్ చాట్‌ను మౌనంగా చదవని జన్మ వృథా.

సముద్రుడి కుమారుడు

పురాణాల ప్రకారం చంద్రుడి పుట్టుక క్షీర సాగరమథన సమయంలో జరిగింది.

చంద్రుడు ఉబికి వచ్చాక లక్ష్మి పైకి తేలింది. అందుకే చంద్రుడికి లక్ష్మి తోబుట్టువు అయ్యిందని అంటారు. సముద్రుడు తండ్రి. హాలాహలాన్ని గరళాన నొక్కి పట్టాక ఆ అగ్నిని చల్లార్చడానికి చంద్రుణ్ణి ధరించాడట శివుడు. అందువల్ల ఆయన చంద్రశేఖరుడు అయ్యాడు. చంద్రుడు ఎంతటి చల్లటి వాడైనా చవితినాడు చూస్తే నిందలు కలిగిస్తాడని భయం ఉంది. కాని ఆ నిందలన్నీ లోక కల్యాణానికే దారి తీశాయి.

మచ్చ తప్పలేదు

ఈ చంద్రుడు ఎన్నింటికో సాక్షి. ఈ చంద్రుడు ఎన్ని విరహాగ్నులకో శ్రోత. ఎన్ని విందులలోనో సహ పంక్తిదారుడు. ఎన్ని విలాపాలనో సేద తీర్చిన చందన పూత.

ఈ చంద్రుడితో ప్రేమలో పడకుండా ఉండటం కష్టం.

తార ఈ శశాంకుడితో మోహంలో పడి 'తారా శశాంకాని'కి కారణమైంది. చంద్రుడికి కూడా 'మచ్చ' ఉంటుంది. 'మచ్చ లేని చంద్రుడు' అన్న పొగడ్త దొడ్డ పొగడ్త ఎవరి గురించైనా. చిన్న చిన్న తప్పులు చేసిన గొప్పవాళ్లను 'చంద్రుడికే ఉంది మచ్చ. ఈయనది ఏ పాటి' అని అప్పుడు కూడా చంద్రుణ్ణే అడ్డం పెట్టుకుని పొగుడుతారు.

అయితే చంద్రునికి స్థిమితం లేదు. రోజు రోజుకూ కరుగుతాడు. రోజురోజుకూ ఎదుగుతాడు. ఈ అస్థిమిత దర్శనంతో మనుషుల మనసులను కూడా అస్థిమితం చేస్తాడు. అమావాస్యకీ పున్నమికీ కొందరు మనుషులకు రేగుతుందని పెద్దలు చెబుతారు. కనుక చంద్రుణ్ణి నమ్మడానికి లేదు. ఎంత ప్రియమైన మనిషి అయినా అస్తమానూ ఇంట్లో ఉంటే చేదై పోతాడు. ఇలా వస్తూ అలా వెళుతూ ఉండాలి. ఇలా కనిపించి అలా మాయమవుతూ ఉండాలి– అమ్మని చూడటానికి వచ్చిన మేనమామలా. అందుకే చందురుడు చందమామ అయ్యాడు. అందరి మామ అతడు.

బాటలో తోడు

అందరం గమనించిందే.

దారిలో మనం వెళుతూ ఉంటే చందమామ కూడా మనతో వచ్చినట్టు అనిపిస్తాడు. మనతో పాటే వస్తున్నట్టు కనిపిస్తాడు. ఎంత మెల్లగా నడిచినా. ఎంత వేగవంతమైన వాహనాల్లో దూసుకుపోతున్నా. ప్రయాణాలలో చంద్రుడు మన తోడు. ఎన్నో దూరాలను దాటించినవాడు. ఎన్నో తీరాలకు చేర్చినవాడు.

ఒక అమ్మా నాన్న ఉండేవారట. వారికి ఇద్దరు కొడుకులట. పెద్ద కొడుకు కారం ముద్దలు పెట్టేవాడట. చిన్న కొడుకు నేతి ముద్దలు తినిపించేవాడట. తల్లిదండ్రులంటే ఎవరు? ఈశ్వర సమానులు. వీళ్లిద్దరి వాలకం చూసి 'అరె పెద్దోడా... నువ్వు పగలు పొద్దంతా ధగధగమని మండుతా తిరుగు... అరె చిన్నోడా... నువ్వు రాత్రేళ నిమ్మళంగా మసలు' అని ఆశీర్వదించారట. చిన్నోడు చంద్రుడయ్యి మన కోసం నేతి పూసల వంటి వెన్నెలను కురిపిస్తూ ఉంటాడు.

ఎడారికి రాజు

అడవుల్లో కొమ్మలు అడ్డు రావచ్చు. జనావాసాలలో భవంతులు చాటు చేయవచ్చు. కాని ఎడారిలో చంద్రుడికి ఏ అడ్డంకీ ఉండదు. రాత్రయితే ఆ అనంత ఇసుక సముదాయాలకు చంద్రుడే రాజు. అందుకే ఇస్లాంలో చంద్రుడికి చాలా ప్రాధాన్యం ఉంది. నెల వంక దర్శనంతో మొదలయ్యే పనులు అనేకం ఉన్నాయి. మహమ్మద్ ప్రవక్త తన జీవిత కాలంలో మహిమలు చూపలేదనే

అసంతృప్తి ఆయన అనుయాయులకు ఉండేది. వారి కోసమని ప్రవక్త ఒక రాత్రి తన చూపుడువేలును చంద్రుడి వైపు చూపించారు. వెంటనే చంద్రుడు రెండు ముక్కలయ్యి మళ్లీ కలిశాడు. ఈ మహిమతో ప్రవక్త గొప్పతనం వారికి తెలిసింది. ప్రవక్త ఈ మహిమను చూపించారని ఇస్లాం ఆరాధకులలో బలంగా నమ్మేవారున్నారు.

పున్నమే పండుగ

అమావాస్య రోజు చీకటి అలుముకుంటుంది. పౌర్ణమి రోజు ఆకాశాన దీపం వెలుగుతుంది. చీకటి రోజుల్లో వెలుతురు రావడమే పండుగ. అందుకే చాలా పండుగలను జానపదులు పౌర్ణమికి ముడిపెట్టారు. 'ఏరువాక పున్నమి' సేద్యానికి సిద్ధం కమ్మంటుంది. 'కామని పున్నమి' పంచెకట్టనూ జడ కుచ్చులనూ ఒక చోట కూడమంటుంది. 'మొలకల పున్నమి' నేలన విత్తు గుచ్చమంటుంది. మనిషి గర్భంలో, నేలనా పంట పండిస్తాడు. జీవి కొనసాగింపుకు జీవన కొనసాగింపుకు రెండూ ముఖ్యం. జీవితాల వెలుగుకు దైహిక రసాస్వాదన కూడా ముఖ్యం. అందుకు పురిగొల్పేవాడు చందురుడు. వెన్నెల వేళ స్త్రీ పురుషులకు రమ్యవేళ అని వాత్సాయనుడు చెప్పాడు. చేను మీద బిరుసైన మంచె కట్టగలిగిన ప్రతి జానపదుడూ చెప్పాడు.

సాహిత్యంలో ముఖ్యపాత్ర

'చంద్రుడు కర్కూరపొడిలా వెన్నెలను రాలుస్తున్నాడు' అని ఒక ప్రాచీనకవి అన్నాడు.'పాండవులకు, కౌరవులకు సంధి కుదరదని తేలేసరికి ఆకాశాన చంద్రుడి ముఖం వివర్ణమైంది' అని ఒక పురా రచయిత వాక్యం పలికాడు. 'మనసున మల్లెల మాల లూగెనే మనసున వెన్నెల డోలలూగెనె' అన్నాడు కృష్ణశాస్త్రి. కాని శ్రీశ్రీ మాత్రం 'గగనమంతా నిండి పొగలాగా క్రమ్మి బహుళ పంచమి జ్యోత్స్న భయపెట్టు నన్ను' అన్నాడు. 'ఆకాశపుటెడారిలో కాళ్లు తెగిన ఒంటరి ఒంటెలాగుంది జాబిల్లి' అని కూడా అన్నాడు. దేవరకొండ బాలగంగాధర తిలక్ తన 'నల్లజర్ల రోడ్డు' కథను 'ఆకాశంలో చంద్రుడు భయంకరంగా ఉదయించాడు' అని మొదలెడతాడు. ఆరుద్ర కవిత్వ సంపుటి పేరు 'సినీవాలి'. ఇస్మాయిల్ కవిత 'బాల్చీలో చంద్రుడు' చాలా ఖ్యాతికెక్కింది.

ఆధాహై చంద్రమా.. రాత్ ఆధి...

హిందీ ఉర్దూ భాషలలో సాహిత్యంలో మౌఖిక వాఙ్మయంలో చంద్రుడి ప్రస్తావన అనంతం. హిందీ సినిమా పాటల్లో ప్రతి మూడో పాట చంద్రుణ్ణి ప్రస్తావిస్తూనే సాగుతుంది. 'ఆధా హై చంద్రమా... రాత్ ఆధి.. రెహన జాయే తేరి మేరి బాత్ ఆధి.. ములాకాత్ ఆధి'... పాట 'నవరంగ్' సినిమాలో ఎందరికో ప్రీతిపాత్రమైంది. 'ధీరే ధీరే చల్ చాంద్ గగన్ మే', 'ఖోయా ఖోయా చాంద్ ఖులా ఆస్మాన్', 'తుజే సూరజ్ కహూ యా చందా', 'రుక్ జా రాత్ రెహోర్ జారె చందా'... ఎన్నో పాటలు.

చంద్రుడిపై మనిషి కుతూహలం తీరదు. చంద్రుడి చుట్టూ మానవ అన్వేషణ ఆగదు. కాని ఆకాశాన ఉన్న ఆ మహిమాన్విత దీపం ఈ ప్రయత్నాలన్నింటిని చల్లగా చూస్తూ ఉంటుంది. దయగా నవ్వుకుంటూ ఉంటుంది. పాకుతూ వచ్చిన శిశువును తల్లి ఎలా అక్కున చేర్చుకుంటుందో వేల ఏళ్లుగా తన దరికి చేరడానికి ప్రయత్నిస్తున్న మనిషిని అలాగే అక్కున చేర్చుకుంటుంది.

చంద్రుడు లేని బతుకు గుడ్డి బతుకు.

చంద్రుడు లేని బతుకు ఎండ బతుకు.

ఎండలో డస్సిపోయిన ప్రతి సందర్భాన ఆకాశాన లేచే ఆత్మీయబింబం చంద్రుడు.

చంద్రుడు చల్లగా ఉండాలి. మనుషుల హృదయాలలో చల్లటి కాంతులే సదా విరజిమ్ముతూ ఉండాలి.

– సాక్షి ఫీచర్స్ ప్రతినిధి

లవ్ యూ చందమామ

వెన్నెల రోజున భూమి ఎలా ఉంటుంది? వెన్నెల కురిసే ఆ రోజున కాస్తంత ఎత్తు మీద నుంచో, వీలైతే ఏ కొండపై నుంచో చూడండి. ఎలా కనిపిస్తుంటుంది భూమి?

వెన్నెల టాల్కమ్ పౌడర్‌ను దూమెరుగ్గా రాసుకుని, ఫ్రెష్‌గా ఉన్నట్టుంటుంది భూమి.

రాత్రి చీకటిలో డార్క్ కాంప్లెక్షన్ చాయతక్కువగ ఉన్నట్టుండే ధరణి... ఫెయిర్‌నెస్ క్రీము రాసుకుని ఫెయిర్‌గా కనిపిస్తున్నట్టుంటుంది. ఆ నిగారింపుల మిలమిలలతో, వెన్నెల సింగారింపుల కళకళలతో మెరిసిపోతుంటుంది.

చందమామ అనగానే అందరికీ భావావేశమే. కోటిపూలతో కొండెక్కి, బంతిపూలతో బండెక్కి, పల్లకీలో పాలుపెరుగులతో, పరుగుపరుగున పనస పండుతో, అలయకుండా అరటిపండుతో రావాలనీ... అన్నింటినీ తెచ్చి తమ చిన్నారికి ఇవ్వాల్సిందే అని అన్నమయ్య డిమాండ్ చేశాడు. ఇక శ్రీరాముడు మాత్రం తక్కువా? చందమామ అందితే గానీ అన్నం తిననని మారాం చేశాడు. అద్దం చేత నుంచుకొని, దాంట్లో చూసి, అద్దం ఫ్రేమ్‌లో బిగించాడు కాబట్టే రామ'చంద్ర'మూర్తి అయ్యాడేమో. ఇంతటి చందమామ గురించి ఎన్నెన్నో విశేషాలు. అందులో కొన్నింటిని తెలుసుకుందాం.

గ్రహాల మధ్య గురుత్వాకర్షణ శక్తి ఉంటుందన్న విషయం తెలిసిందే కదా. ఆ శక్తి కారణంగానే అవి పరిభ్రమిస్తూ ఒకదానితో ఒకటి ఢీకొనకుండా తిరుగుతూ ఉంటాయి. చంద్రుడి గురుత్వాకర్షణ శక్తి కారణంగానే సముద్రజలాలు ఆకర్షితమై ఆటుపోట్లు వస్తుంటాయని తెలుసు. మరి భూభాగం సంగతో?... అక్కడా ఆ శక్తి పనిచేస్తుంటుంది. జలాలు ద్రవరూపంలో ఉంటాయి కాబట్టి ఆటుపోట్ల ప్రభావం స్పష్టంగా కనిపిస్తూ... నీటిమట్టం పెరగడం తగ్గడం జరుగుతుంది. అలాగే మన కాళ్ల కింది భూభాగమూ కాస్తంత ఉబుకుతూ తగ్గుతూ ఉంటుంది. ఈ భూమ్మీద ఉన్న సమస్త కొండగుట్టలూ, భవనాలూ, నిర్మాణాలూ ఒకింత పైకి లేస్తాయి. మళ్లీ సాధారణ స్థితికి వస్తాయి. కాకపోతే దాన్ని మనం గమనించలేం అంతే.

చంద్రుడు సరిగ్గా భూమి చుట్టే తిరుగుతున్నాడా?

చంద్రుడు భూమి చుట్టూ తిరుగుతుంటాడని మనం చిన్నప్పట్నుంచీ చదువుకున్నాం. అది నిజమే అయినా పూర్తిగా వాస్తవం కాదు. భూమీ, చంద్రుడూ పరస్పరం ఆకర్షించుకుంటూ ఉంటాయి కాబట్టి చంద్రుడు తిరిగే కేంద్రం భూమి కేంద్రస్థానానికి కొద్ది దూరంలో ఉంటుంది. ఆ ఊహాకేంద్రకాన్ని మనం 'బ్యారీసెంటర్' అని పిలుస్తాం. ఈ బ్యారీసెంటర్ అన్నది భూమి పైపొర అయిన క్రస్ట్‌లో ఉంటుంది.

అక్కడా కావాల్సినంత చెత్త!

మనిషి అంటేనే చెత్త పుట్టించేవాడు. తానెంత మంచి పిక్నిక్ స్పాట్‌కు వెళ్లినా తాగేసిన నీళ్లబాటిళ్లు, ఇతరత్రా చెత్తనక్కడ పడేస్తూ ఉంటాడు. చంద్రుడూ ఇందుకు మినహాయింపు కాడు. మీకు తెలుసా? ఒక అంచనా ప్రకారం ఇప్పటివరకూ మానవుడు వెళ్లినప్పుడు వదిలేసినవీ, మనం పంపించిన ఉపగ్రహాల వల్ల వెలువడినవీ... ఇవన్నీ కలిసి దాదాపు లక్షా ఎనభై రెండు వేల కిలోల (కచ్చితంగా చెప్పాలంటే 1,81,437 కిలోల) చెత్త చంద్రుడి ఉపరితలం మీద చేరిందట.

అదో మరుస్థలి కూడా...

అంతేకాదు... అక్కడ ఓ శ్మశానం కాని శ్మశానమూ ఉంది. ఆ కథాకమామిషూ చూద్దాం. యూజీన్ షూమాకర్ అనే ఓ అద్భుతమైన ఖగోళ పరిశోధకుడూ, జియాలజిస్టూ చాలా కీలకమైన పరిశోధనలు చేశాడు. చంద్రుడి మీదకు వెళ్లాలన్నది అతడి తీరని కోరిక. కానీ అతడిలోని చిన్న శారీరక లోపం చంద్రుడిమీదకు వెళ్లడానికి అవరోధంగా మారింది. తన ప్రగాఢ వాంఛ అందని చందమామ అయ్యింది. ఖగోళరంగంలో అతడి కీలక పరిశోధనలకు ఓ నివాళిగా అతడి చివరి కోర్కెను మరోలా తీర్చారు శాస్త్రవేత్తలు. అతడు చనిపోయాక అతడి చితభస్మాన్ని లూనార్ ప్రాస్పెక్టర్ ద్వారా 1998లో చంద్రుడి మీదకి తీసుకెళ్లి అక్కడి చంద్ర ధూళిలో ఖననమయ్యేలా చూశారు. అలా అతడి చివరి కోర్కెను తీర్చారు నాసా వారు.

అంతేనా... చంద్రుడి మీద తమ చితాభస్మం పడాలన్నది చిరకాలంగా చాలా మంది మన భూలోక వాసుల కోరిక కూడా. అందుకే దాదాపు క్రీస్తుపూర్వం 450 నాటి నుంచే కొందరి కోరిక మేరకు వారి చితాభస్మాన్ని ఎత్తైన ప్రదేశం నుంచి ఆకాశంలోకి విసిరేసేవారు. అది చంద్రుడి మీదికి చేరి అక్కడ ధూళిలో కలిసిపోతుందని వాళ్ల ఆశ. అయితే ఇలాంటి కోరికలెవరికైనా ఉంటే అవి భవిష్యత్తులో తీరే అవకాశాలున్నాయి. 'లూనార్ మెమోరియల్ సర్వీస్' పేరిట 'ఎసైలమ్ స్పేస్' వంటి కొన్ని కంపెనీలు చంద్రుడి మీద వారి చితాభస్మాలనూ, అవశేషాలను ఖననం చేసే పనికి పూనుకుంటున్నాయి. 2013 నెలకొల్పిన ఎసైలస్ స్పేస్ సంస్థ ఇస్తున్న భరోసా ప్రకారం... కేవలం చంద్రుడి మీదే కాకుండా... సౌరకుటుంబానికి ఆవలనున్న సుదూర అంతరిక్ష స్థలాల్లోనూ ఆ చితాభస్మాన్ని వదులుతామంటూ ఆ కంపెనీ వాగ్దానాలు చేస్తోంది. అయితే ఈ దిశగా వారి మొదటిమజిలీ శ్మశాన స్థలి మాత్రం జాబిల్లేనట.

చంద్రకంపాలూ ఉంటాయి

భూమ్మీద భూకంపాలు వస్తాయన్నది మనకు తెలిసిందే కదా. అలాగే చంద్రుడిమీద కూడా అలాంటివే సంభవిస్తాయి. మనం భూకంపం అన్నట్టుగానే దాన్ని చంద్రకంపం అనవచ్చు. ఇంగ్లిషులో 'మూన్‌క్వేక్' అన్నమాట. ఇందులోనూ మళ్లీ నాలుగు రకాలుంటాయి. చాలా లోతుగా వచ్చే డీప్ క్వేక్స్, ఏవైనా ఉల్కలు చంద్రతలం మీద పడటం వల్ల వచ్చే కంపనాలైన మీటియోరైట్ ఇంపాక్ట్స్, సూర్యుడి ఉష్ణోగ్రత ప్రభావం వచ్చే థర్మల్ క్వేక్స్... ఈ మూడూ ఒకింత తక్కువ శక్తిమంతమైనవి. కానీ రిక్టర్ స్కేలు మీద 5.5 వరకు వచ్చే 'షాలో మూన్‌క్వేక్' లనేవి మాత్రం చాలా భయంకరమైవి. మన భూమ్మీద భూకంపం వస్తే అది సెకన్లపాటు, మహా అయితే కొన్ని అరనిమిషం ఉంటుంది. కానీ చంద్ర కంపం దాదాపుగా అరగంట పాటూ రావచ్చు. నాసా పరిశీలన ప్రకారం.. ఒక గంట మోగుతున్నప్పుడు ఆ లోహంపై కలిగే ప్రకంపనల్లాగే చంద్ర కంపం సమయంలో చంద్రుడి ఉపరితలం అలా ప్రకంపనాలకు లోనవుతుంటుంది. నాసా భాషలో చెప్పాలంటే 'ద మూన్ రింగ్స్ లైక్ ఎ బెల్'!

ఇప్పట్లో పిక్నిక్ స్పాట్ కాబోదు

చంద్రుడి మీదకెళ్లడం మన ఆరోగ్యానికి అంత మంచిదేమీ కాదు. అక్కడి చంద్రధూళి మానవుల ఆరోగ్యానికెంతో ప్రమాదం. మనం స్పేస్ సూట్ తొడుక్కుని పోయినప్పటికీ ఆ ధూళి ఎలాగోలా మన బట్టల్లోకి చేరిపోతుంది. ఈ ధూళి కారణంగా మనకు 'లూనార్ హే ఫీవర్' అనే వైద్య సమస్య రావచ్చట. దీన్నే 'మూన్ డస్ట్ ఫీవర్' అని కూడా అంటారట.

అందరి చంద్రుడు అందని చంద్రుడవుతున్నాడా?

మనందరికీ ప్రియాతి ప్రియమైన చందమామ రోజురోజుకూ మనకు దూరమవుతున్నాడా? ఒకనాటికి మనకు అందకుండా పోతాడా? అవుననే అంటున్నారు శాస్త్రవేత్తలు. ప్రతి ఏడాది చంద్రుడు మననుంచి 3.78 సెం.మీ. దూరంగా జరుగుతున్నాడట. ఇప్పటికైతే జాబిల్లి దూరమవుతున్నందువల్ల మనకా ప్రభావం గణనీయంగా కనిపించకపోవచ్చు. కానీ ఒకనాటికి బాగా దూరం వెళ్లిపోతే మన భూగోళం తిరిగే వేగం (భూభ్రమణ వేగం) కూడా తగ్గిపోతుందట. అయితే ఆ ప్రమాదం మాత్రం ఇప్పట్లో లేదంటున్నారు శాస్త్రవేత్తలు.

మీరు చందమామ అనండి. జాబిల్లి అనండి. ఇంగ్లిష్‌లో మూన్ అనండి. లూనా అనండి. కానీ చందమామ కేవలం ఒక గ్రహం మాత్రమే కాదు. మన ఎన్నో ఎమోషనల్ అంశాలకు ఒక కేంద్రస్థానం. సౌరకుటుంబంలో మన భూమితో పాటు పుట్టిన మన ఉపగ్రహం. భూమిని మనం భూమాత అంటాం. అంటే మన తల్లిలాంటిదే మన భూగ్రహం. మరి దాని తోబుట్టువు మనకు మేనమామే కదా. అందుకే చంద్రుణ్ణి మనం చందమామ అంటాం. తల్లి పుట్టిలు మనం మేనమామకు చెబితే ఎలా ఉంటుంది. అందుకే మన తల్లి అయిన భూమాత పుట్టుకకు సంబంధించిన ఎంతో సమాచారం తెలుసుకోవాలన్నా చంద్రుడికి తెలుసేమో. దాని గురించి ఆయన్నే అడగాలేమో! అలా అడగగా వెల్లడయ్యే ఎన్నో అంశాలు తెలిసిరావచ్చు. మరెన్నో రహస్యాలు విడివడవచ్చు.

మన చంద్రుడికి సంబంధించిన చిత్రవిచిత్రాల్లో ఇవి కొన్ని మాత్రమే. తెలుసుకోవాల్సినవి ఇంకా ఎన్నో ఉన్నాయి. అందుకే అప్పటి విక్రమార్కుడు చెట్టెక్కి శవాన్ని దించినట్టుగా మన ఈ పరిశోధనా విక్రముడు... చంద్రుడి ఎత్తులు విక్రమార్కుడిలా ఎక్కుతూనే ఉంటాడు. తెలియని చిక్కు ప్రశ్నలకు సమాధానాలు వెతుకుతూనే ఉంటాడు.

– యాసీన్

సాక్షి ఫ్యామిలీ సినిమా
నల్లగొండ ॥ శుక్రవారం
6-9-2019

యాక్షన్‌కి వేళాయె

బాలకృష్ణ హీరోగా కె.ఎస్. రవికుమార్ దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతోన్న సంగతి తెలిసిందే. సోనాల్ చౌహాన్, వేదిక కథానాయికలుగా నటిస్తున్నారు. హ్యాపీ మూవీస్ బ్యానర్‌పై సి.కల్యాణ్ నిర్మిస్తున్న ఈ సినిమా రెండో షెడ్యూల్ హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ''బాలకృష్ణ నటిస్తోన్న 105వ చిత్రమిది. ఇటీవల థాయ్‌ల్యాండ్‌లో తొలి షెడ్యూల్ పూర్తయింది. రెండో షెడ్యూల్ గురువారం మొదలైంది. ఈ షెడ్యూల్‌లో భాగంగా అన్బు, అరవి ఆధ్వర్యంలో భారీ యాక్షన్ సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్నాం. ఈ చిత్రంలో బాలకృష్ణ రెండు డిఫరెంట్ లుక్స్‌లో కనిపిస్తారు. ఇటీవల విడుదలైన ఓ లుక్‌కి, పోస్టర్స్‌కి ప్రేక్షకుల నుంచి చాలా మంచి స్పందన వచ్చింది'' అని చిత్రవర్గాలు పేర్కొన్నాయి. ప్రకాశ్‌రాజ్, జయసుధ, భూమిక చావ్లా, షాయాజీ షిండే, నాగినీడు, సప్తగిరి, శ్రీనివాస్‌రెడ్డి, రఘుబాబు, ధన్‌రాజ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: చిరంతన్ భట్, కెమెరా: సి.రామ్‌ప్రసాద్, సహ నిర్మాతలు: వి.రావ్, పత్సా నాగరాజు.

● బాలకృష్ణ

● ఇలియానా

నిన్ను నువ్వు ప్రేమించుకో

''**మ**నకు ఎవ్వరూ లేరనుకున్నప్పుడు, మనల్ని విడిచి ఎవరైనా వెళ్లిపోతున్నారు అని అనుకున్నప్పుడు మనల్ని మనం ప్రేమించుకోగలగాలి. మనతో మనం ఉండగలగాలి'' అని అర్థం వచ్చే 'సెల్ఫ్ లవ్' (మనల్ని మనం ప్రేమించుకోవడం) కొటేషన్లను తన సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు ఇలియానా. హఠాత్తుగా ఈ 'సెల్ఫ్ లవ్' వెనక కారణం ఏంటబ్బా? అంటే బాయ్‌ఫ్రెండ్ ఆండ్రూ నీబోన్‌తో బ్రేకప్పే కారణమయ్యుంటుంది అని ఊహిస్తున్నారు కొందరు. ఇటీవలే ఆండ్రూకి, ఇలియానాకు బ్రేకప్ జరిగిందట. ఒకరి నొకరు తమ సోషల్ మీడియాలో అన్‌ఫాలో అవ్వడమే కాకుండా ఇద్దరూ కలసి దిగిన ఫొటోలను డిలీట్ చేశారు కూడా. అందుకే సడెన్‌గా సెల్ఫ్ లవ్ గురించిన కొటేషన్లను ఇలియానా షేర్ చేస్తున్నారు అంటున్నారు కొందరు. 'నీ జీవితం నుంచి ఎవ్వరు బయటకు వెళ్లిపోయినా నిన్ను నువ్వు మాత్రం కోల్పోవద్దు', 'కంట్లో నిప్పులు చెలరేగుతున్నా, స్వర్గంలాంటి చిరునవ్వు మాత్రం తనతోనే ఉంది'' అంటూ పలు కొటేషన్లను షేర్ చేశారు ఇలియానా. ఈ విషయం ఇలా ఉంటే కొరటాల శివ దర్శకత్వంలో చిరంజీవి హీరోగా చేయబోయే సినిమాలో హీరోయిన్‌గా ఇలియానా పేరును పరిశీలిస్తున్నారని టాక్.

● విజయ్ దేవరకొండ

చేజింగ్.. చేజింగ్

విజయ్ దేవరకొండ ఎవర్నో చేజ్ (వెంబడించడం) చేస్తున్నారు. ఇంతకీ వాళ్లతో విజయ్‌కి పనేంటి? దాని వెనక ఉన్న కారణమేంటి? ఆ కథేంటి? తెలియాలంటే సినిమా రిలీజ్ వరకూ వేచి చూడాలి. 'మళ్లీ మళ్లీ ఇది రాని రోజు' ఫేమ్ క్రాంతి మాధవ్ దర్శకత్వంలో విజయ్ దేవరకొండ హీరోగా ఓ సినిమా రూపొందుతోంది. కేయస్ రామారావు సమర్పణలో కేయస్ వల్లభ నిర్మిస్తున్నారు. రాశీ ఖన్నా, ఐశ్వర్యా రాజేశ్, ఇసబెల్లే హీరోయిన్లుగా నటిస్తున్నారు. ప్రేమకథా చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో విజయ్ సింగరేణి ఉద్యోగి పాత్రలో కనిపిస్తారు. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్ నగర శివార్లలో జరుగుతోంది. ఫైట్ మాస్టర్ కణల్ కణ్ణన్ ఆధ్వర్యంలో ఓ చేజింగ్ సీన్‌ని చిత్రీకరిస్తున్నారు.

● నిత్యామీనన్

నిత్యా @ 50

గతంలో హీరోహీరోయిన్లు ఏడాదికి నాలుగైదు సినిమాలు చేసి యాభై, వంద, నూటయాభై మైలురాళ్లు సులువుగా దాటేసేవాళ్లు. ఇప్పుడు పరిస్థితి అలా లేదు. ఇలాంటి పరిస్థితుల్లో 50వ సినిమా మైలురాయిని అందుకున్నారు నిత్యామీనన్. మలయాళంలో నిత్యామీనన్ చేయబోతున్న 'ఆరామ్ తిరుకల్పన' తన 50వ సినిమా. ఈ సినిమాలో నిత్యా పాత్ర చాలా విభిన్నంగా ఉండబోతోందని సమాచారం. సెప్టెంబర్ నెలాఖరున ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. 1998లో 'ది మంకీ హూ న్యూ టూ మచ్' అనే ఇంగ్లీష్ సినిమా ద్వారా చైల్డ్ ఆర్టిస్ట్‌గా పరిచయమైన నిత్యామీనన్ కథానాయికగా మారి, తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో సినిమాలు చేస్తున్నారు. 2008లో హీరోయిన్‌గా మలయాళ సినిమా చేశారు. 2010లో 'అలా మొదలైంది' సినిమాతో తెలుగుకు పరిచయం అయ్యారు. 'మిషన్ మంగళ్'తో ఈ ఏడాదే బాలీవుడ్‌లోనూ ఎంట్రీ ఇచ్చారు.

డిజిటల్ ఎంట్రీ

నెట్‌ఫ్లిక్స్ తమిళంలో ఓ వెబ్ యాంథాలజీ ప్లాన్ చేస్తున్న సంగతి తెలిసింది. ఈ వెబ్ యాంథాలజీ (పలువురు దర్శకులు పలు కథలతో ఒక సినిమాగా రూపొందించడాన్ని యాంథాలజీ అంటారు) రూపొందించడం కోసం నలుగురు దర్శకులను కూడా సంప్రదించింది. గౌతమ్ మీనన్, సుధా కొంగర, వెట్రిమారన్, విఘ్నేష్ శివన్ ఒక్కో భాగాన్ని డైరెక్ట్ చేస్తారు. పరువు హత్యల నేపథ్యంలో ఈ యాంథాలజీ సాగుతుందని సమాచారం. విఘ్నేష్ శివన్ దర్శకత్వం వహించే భాగం చిత్రీకరణ కూడా మొదలైందట. ఇందులో అంజలి, బాలీవుడ్ నటి కల్కి కొచ్లిన్ కీలక పాత్రల్లో కనిపించనున్నారని తెలిసింది. ఇదే అంజలి డిజిటల్ ఎంట్రీ కావడం విశేషం. మిగతా దర్శకుల భాగాల్లో నటించే వారి వివరాలు తెలియాలి.

● అంజలి

"దెబ్బలు ఎక్కడ పడ్డాయో తెలుసు, బెటర్ చేసుకుంటా. ఓ పది రోజులు బ్రేక్ తీసుకుందాం అనుకుంటున్నాను. ఇప్పుడు ఏం నిర్ణయం తీసుకున్నా, అది ఎవరో పెట్టిన రచ్చకు మనం ఆలోచిస్తున్నట్టు ఉంటుంది. ఫ్రెష్‌గా మొదలుపెడతాను" అన్నారు సుజీత్. ప్రభాస్ హీరోగా సుజీత్ దర్శకత్వంలో వంశీ, ప్రమోద్ నిర్మించిన 'సాహో' ఆగస్ట్ 30న విడుదలైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా దర్శకుడు సుజీత్ 'సాక్షి'కి ఇచ్చిన ఇంటర్వ్యూ విశేషాలు.

● సుజీత్

అలా చేస్తే సినిమా బాగాలేదని ఒప్పుకున్నట్లే!

● 'బాహుబలి'తో ప్రభాస్‌కి వచ్చిన స్టార్‌డమ్ వల్ల స్క్రిప్ట్‌లో ఏదైనా మార్పులు చేశారా?

ఏ మార్పులూ చేయలేదు. అయితే యాక్షన్‌లో చేశాం. దాని వల్ల యాక్షన్ పెద్దగా అనిపించి కథ లేదనిపించిందేమో? సినిమాలో కథ ఉంది. కథ లేదంటే నేను ఒప్పుకోను. ఒకటి ఎక్కువ డామినేట్ చేస్తే మిగతావి చిన్నగా అనిపిస్తాయి. ఉదాహరణకు సినిమాలో పాటల్లాగా. ఒక పాట బావుంటే మిగతావి కిల్ అయిపోతుంటాయి.

● 300 కోట్ల సినిమాను డీల్ చేయడం ఎలా అనిపించింది?

350 కోట్లతో సినిమా చేయాలనే లక్ష్యంతో చేయలేదు. అలానే అనుకుంటే ఆ రోజే చేసేవాళ్లం కాదేమో? రాజమౌళిగారు 'బాహుబలి'ని ఒక్క సినిమాలా చేయాలనుకున్నారు. మొదలు పెట్టాక రెండు భాగాలు అయింది. ఎవ్వరైనా సరే పనిలో దిగిన తర్వాతే పెరిగే చాన్స్ ఉంటుంది. సినిమా సినిమాకు అనిపిస్తుంది. రన్నింగ్ కామెంట్రీ ఇస్తున్నారు. కొంచెం బాధ అనిపించింది.

● 'సాహో' సినిమాకు వస్తున్న స్పందన ఎలా ఉంది?

ప్రస్తుతం బెటర్‌గా ఉంది. ఆడియన్స్ ఎంజాయ్ చేస్తున్నారు. కలెక్షన్లు బావున్నందుకు హ్యాపీ. రివ్యూలు కఠినంగా ఉన్నాయనిపించింది. మరీ అంత సెన్సిబులిటీస్ లేకుండా తీయను కదా? షార్ట్ ఫిల్మ్స్ నుంచి వచ్చాను. నా జర్నీ వేరే వాళ్లకు ఆశ కలిగించాలి. నా టీమ్ నన్ను బాగా సపోర్ట్ చేసింది. ప్రభాస్ అన్న, నిర్మాతలు రివ్యూలకు కంగారు పడొద్దని ధైర్యం ఇచ్చారు. రివ్యూ రాసేవాళ్లు సినిమాను సినిమాలా చూడకుండా కొంచెం పర్సనల్ అయినట్టు అనిపించింది. బహుశా వాళ్లు 'బాహుబలి 3'లా ఉంటుందని ఊహించుకొని ఉండొచ్చు. వాళ్లు ఊహించినట్టు సినిమా లేకుండా ఉండి ఉండొచ్చు. బాలీవుడ్ క్రిటిక్ తరణ్ ఆదర్శ్ బాలేదు అన్నట్టు రాశారు. రెండు రోజుల తర్వాత 'ఎక్కువగా ఊహించుకొని వెళ్లడం వల్ల ఎంజాయ్ చేయలేదేమో' అన్నారు. అయితే నాకు కోపం ఏమీ లేదు. హిందీ వాళ్లు ఏ ఉద్దేశంతో తక్కువ రేటింగ్ ఇచ్చారో? మన వాళ్లు కూడా అలానే రాశారు కదా (నవ్వుతూ). అది ఆడియన్స్‌ను సినిమాకు వెళ్లకుండా ఆపేస్తుంది. రివ్యూలను ఒకటీ రెండు రోజులు ఆపితే బావుండు కదా అనిపించింది.

● 'సాహో' కథ హాలీవుడ్ సినిమా 'లార్గో వించ్' పాయింట్ నుంచి తీసుకున్నారనే కామెంట్స్ గురించి?

ఇలా కామెంట్ చేసే వాళ్లలో సగం మంది 'లార్గో వించ్' సినిమా చూసి ఉండరు. చూసే సినిమా కూడా కాదది. 'ప్రపంచానికి తెలియకుండా కొడుకుని ఓ తండ్రి దాచిపెట్టడం అనే కాన్సెప్ట్‌తో ఇది వరకు చాలా సినిమాలు వచ్చాయి'. ఆ సినిమా స్క్రీన్‌ప్లే వేరు. నా సినిమా స్క్రీన్‌ప్లే వేరు. వాళ్లకు నెక్ట్స్ సినిమా రిలీజ్ వరకూ ఫీడింగ్ కావాలి. ప్రస్తుతానికి మేమే ఉన్నాం. ఈ కాంట్రవర్శీ ఇంకా జనాల్లో ఉండాలి. అందుకే రాస్తుంటారు. ఓ పెద్ద హిట్ సినిమా నుంచి ప్రేరణ పొందాం అని చెప్పినా సంతోషపడొచ్చు.

● ఇదంతా మీ మీద ఏదైనా ప్రభావం చూపిస్తుందా?

ఇది రియాలిటీ. ఈ వారం నేను, నెక్ట్స్ వారం మరొకరు. జనం మారుతుంటారు. కథ మాత్రం ఇలానే జరుగుతుంటుంది. ఆ కాంట్రవర్శీలు ఇక్కడితో ఆగిపోవాలా, ఇంకా నడుస్తుండాలా అన్నది నా చేతుల్లో ఉంది. దాని గురించి మాట్లాడి ఇంకో నాలుగు రోజులు ఫీడింగ్ ఇవ్వదలచుకోలేదు.

● 'సాహో' సినిమాకు ఎన్ని భాషల్లో ఎన్ని రోజులు పనిచేశారు?

ఎనిమిది భాషల్లో ఏడాదిన్నర పనిచేశాం. ఎనిమిది భాషలకు ఎనిమిది మంది డబ్బింగ్ ఆర్టిస్టులు ఉన్నారు. ఒక్కొక్కరికి ఒక్కో విధానం ఉంటుంది. ఒక్కొక్కరి ఒక్కో స్టైల్ ఉంటుంది. ఒక్కొక్కరి ఒక్కో మెథడ్ ఉంటుంది. ఒక్కొక్కరి ఒక్కో ఫ్లో ఉంటుంది. ఒక్కొక్కరి ఒక్కో ఎనర్జీ ఉంటుంది. ఒక్కొక్కరి ఒక్కో ఎమోషన్ ఉంటుంది. ఒక్కొక్కరి ఒక్కో ఫీలింగ్ ఉంటుంది. ఒక్కొక్కరి ఒక్కో ఎక్స్‌ప్రెషన

సాక్షి ఫ్యామిలీ
నల్లగొండ
శుక్రవారం
6-9-2019

ఫ్యాషన్

లేతవన్నెల జాబిలమ్మ

నిటారుగా పెరిగిన చెట్లు, అల్లిబిల్లిగా అల్లుకున్న తీగెలు, పచ్చని ఆకులు, విచ్చుకున్న పువ్వులను చూస్తుంటే మనసు పరవశించక మానదు. ఆ అందాలన్నీ వేసుకున్న దుస్తులపై కనువిందు చేస్తే ప్రకృతి కట్టిన చీరతో మనసు మైమరచిపోక మానదు. వెన్నెలాంటి డ్రెస్సులపై చేతో పొందికగా రూపుకట్టిన డిజైన్లు ఇవి.

లేత రంగుల్లో మృదువైన సిల్క్ ఫ్యాబ్రిక్. వాటి మీద హ్యాండ్‌పెయింట్ చేసిన లతలు, ఆకులు, పువ్వుల డిజైన్లు ఉంటే మనసు ఆహ్లాదభరితం అవుతుంది. అది చీర, గాగ్రా చోలీ, కుర్తా పైజామా, ఇండోవెస్ట్రన్... ఏ డ్రెస్‌గా రూపు కట్టినా లుక్ మాత్రం రిచ్‌గా ఆకట్టుకుంటుంది. పార్టీవేర్ అనగానే చాలా మంది కాంతిమంతమైన రంగుల ఎంపికకు వెళుతుంటారు. అలా అయితేనే నలుగురిలో ప్రత్యేకంగా కనిపిస్తామని అపోహపడుతుంటారు. ఈ ఆలోచనకు భిన్నంగా, పార్టీలో ఎక్కడ ఉన్నా ప్రత్యేకంగా కనిపించేలా ఇలా డిజైన్ చేసుకోవచ్చు.

నిర్వహణ
- నిర్మలారెడ్డి

పార్టీకే కాదు రోజూ ప్రత్యేకంగా ఉండాలని కోరుకునేవారు ఈ స్టైల్ డ్రెస్సులను డిజైన్ చేసుకోవచ్చు. దీనికోసం ఎక్కువ కష్టపడనక్కరలేదు. తెలుపు, పేస్టల్ షేడ్స్, లేత పసుపు, పచ్చ, పీచ్ కలర్ క్రేప్, సిల్క్ క్లాత్‌పైన చేత్తో వేసిన పువ్వులు, ఆకుల ప్రింట్లు ముచ్చట గొలుపుతాయి. ఈ క్లాత్‌తో నచ్చిన విధంగా డ్రెస్‌ను డిజైన్ చేసుకోవచ్చు. ఈ తరహా డిజైన్లు మొదటిసారి మా వేదిక.ఎమ్ లేబుల్‌తో క్రియేట్ చేశాం.

– వేదిక మెర్వ్స్, ఫ్యాషన్ డిజైనర్, ఫలక్ కలెక్షన్

కొన్ని ప్రశ్నలు - కొన్ని సందేహాలు

ఇంత లేటు వయసులో...
ఎంతటి మాతృత్వ అనుభూతులో...

ఒక జీవి మరో జీవికి జన్మనివ్వడం సహజం. సంతానానికి జన్మనివ్వకపోవడాన్ని మనిషి అసంపూర్ణత్వంగా భావిస్తాడు. సంతానం కోసం ప్రయత్నిస్తూనే ఉంటాడు. అయితే అలాంటి అన్ని ప్రయత్నాలూ సరైనవేనా? లేక చర్చకు ఆస్కారమిచ్చేవా?

మాతృత్వంలోని మధురిమలు అనిర్వచనీయమైనవి. తల్లి కావడం ఒక తీయని అనుభూతే. కానీ బిడ్డకు జన్మనివ్వడం తల్లికి పునర్జన్మ అన్న వాడుక కూడా మనలో ఉంది. ఈ నేపథ్యంలో తూర్పుగోదావరి జిల్లా నెలపర్తిపాడుకు చెందిన 74 ఏళ్ల మంగాయమ్మ గురువారం కవల పిల్లలకు జన్మనిచ్చారు. పుట్టిన ఆడ శిశువులు ఇద్దరూ 1.5 కిలోల బరువుతో ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యవర్గాలు చెబుతున్నాయి. ఇది చాలా సంతోషదాయకమైన అంశం. అయితే ఇంత లేటు వయసులో గర్భధారణ అన్నది చాలా రకాలైన ముప్పులతో కూడి ఉంటుంది. డెబ్భయి నాలుగేళ్ల వయసును పక్కన ఉంచితే... గర్భధారణ విషయంలో అసలు 35 ఏళ్ల దాటిన దగ్గర్నుంచి అనేక రకాల సమస్యలు పొంచి ఉంటాయి. ఇందులోని కొన్ని వైద్యపరమైన అంశాలతో పాటు అటు నైతిక, ఇటు సామాజిక అంశాలనూ ఒకసారి పరికిద్దాం.

వయసు పెరుగుతున్న కొద్దీ మహిళల అండాల సంఖ్య, నాణ్యత తగ్గుతుంటుంది. అందుకే రక్తపరీక్ష, అల్ట్రాసౌండ్ పరీక్షల ద్వారా ఒక మహిళలో ఇంకా మిగిలి ఉన్న అండాల సంఖ్యను (ఒవేరియన్ రిజర్వ్) తెలుసుకుంటారు. దాన్ని బట్టి వారికి అవసరమైన సంతాన సాఫల్య ప్రక్రియ ఏమిటన్నది నిర్ణయిస్తారు. అయితే ఇక్కడ ఒక అంశాన్ని గమనించాలి. ఇలా చేసే పరీక్షల ఫలితాలన్నీ ఉజ్జాయింపుగా ఉంటాయే తప్ప... నిర్దిష్టంగా ఏ పరీక్ష కూడా వంద శాతం కచ్చితత్వంతో ఉండదు. ఇక గర్భధారణ జరిగినా పిండంలో వైకల్యాలు ఏర్పడే అవకాశాలూ పెరుగుతాయి. అంతేకాదు... గర్భస్రావం అయ్యే అవకాశాలూ హెచ్చుతాయి. సాధారణంగా వయసు పెరుగుతున్న కొద్దీ ఆలస్యంగా గర్భధారణ జరిగే వారిలో గర్భస్రావాలు అయ్యే అవకాశాలు ఎక్కువ. గర్భస్రావం అయ్యే అవకాశాలు 35 ఏళ్ల కంటే చిన్న వయసు ఉన్నవారిలో 13 శాతం ఉంటాయి. అదే 45 ఏళ్ల వయసు పైబడిన వాళ్లలో అవి 54 శాతానికి పెరగవచ్చు.

గర్భధారణకు పురుషుడి లోపాలూ దోహదం

ఇక ఆలస్యంగా గర్భధారణ జరిగే ప్రక్రియలో పురుషుడి వీర్య సంబంధమైన లోపాలు కూడా గర్భధారణను సంక్లిష్టం చేస్తాయి. వయసు మీరిన పురుషుడికి సెమన్ అనాలసిస్ పరీక్ష చేసినప్పుడు అందులో పురుష బీజకణాలు తక్కువగా ఉండటం, వాటి రూపంలో లోపం, వాటి కదలికలు సరిపడనంతగా లేకపోవడం వంటి అసాధారణ పరిస్థితులు కనిపిస్తుంటాయి. అదే జరిగితే... అడ్వాన్స్‌డ్ స్పెర్మ్ అనాలిసిస్, టెస్టిక్యులార్ బయాప్సీ, జనెటిక్ టెస్ట్, స్ట్రోటల్ అల్ట్రాసౌండ్, కేరియోటైప్ టెస్ట్ వంటి మరికొన్ని పరీక్షలూ అవసరమవుతాయి.

తల్లి మంగాయమ్మ

మంగాయమ్మకు జన్మించిన కవలలు

పుట్టే పిల్లలకూ ఏర్పడే ముప్పులు

ఆలస్యంగా గర్భధారణ జరిగిన మాతృమూర్తులకు పుట్టే పిల్లల్లోనూ జన్యుపరమైన కొన్ని లోపాలు తలెత్తేందుకు అవకాశం ఉంది. అదెలా జరుగుతుందో చూద్దాం.

తల్లిదండ్రుల తాలూకు ఈ లక్షణాలన్నింటినీ బిడ్డలకు వచ్చేలా చేసే మౌలిక అంశాలను క్రోమోజోములు అంటారు. తల్లి నుంచి ఒక 23, తండ్రి నుంచి మరో 23... ఇలా ఈ రెండు 23 జతలు కలగలసి 46 క్రోమోజోములు పిండంలోకి చేరితేనే అది పూర్తిస్థాయిలో లోపాలు లేని ఒక మానవ పిండంగా ఎదుగుతుంది. పుట్టబోయే బిడ్డలందరిలోనూ ఇవే 23 జతల క్రోమోజోములుంటాయి. ఉండాలి కూడా. అయితే దురదృష్టవశాత్తు కొంతమంది పిల్లల్లో మాత్రం ఈ క్రోమోజోముల సంఖ్యలో తేడా వస్తుంది. అప్పుడు ఆ బిడ్డలో దేహనిర్మాణపరమైన లోపాలు, ఇతరత్రా లోపాలు రావచ్చు. అలా ఆ లోపాలతోనే బిడ్డ పుట్టేందుకు అవకాశం ఉంది.

బిడ్డ పుట్టాక లోపాలను కనుగొంటే చేయగలిగేదేమీ ఉండకపోవచ్చు. అయితే బిడ్డ పుట్టకముందే వాటిని కనుగొనగలిగితే తల్లిదండ్రులకూ, కొన్ని సార్లు పుట్టబోయే బిడ్డకు ఉపయోగకరమైన నిర్ణయం తీసుకోడానికి వీలవుతుంది. ఇలా బిడ్డలోని క్రోమోజోముల సంఖ్యలో తేడా వచ్చినప్పుడు బిడ్డకు వచ్చే వ్యాధుల్లో ఒక ప్రధానమైన సమస్యే 'డౌన్స్ సిండ్రోమ్'.



కవలల తండ్రి

ఏమిటీ డౌన్స్ సిండ్రోమ్?

మానవుల్లో 23 జతల క్రోమోజోములకు బదులు ఒక క్రోమోజోము అదనంగా వచ్చి చేరినప్పుడు పెరిగే పిండం బిడ్డగా రూపొందితే అప్పుడు పుట్టే బిడ్డ కొన్ని లోపాలతో పుడుతుంది. అలా పుట్టే బిడ్డను 'డౌన్ సిండ్రోమ్'తో పుట్టిన బిడ్డగా చెబుతారు. ఈ లోపాన్నే 'ట్రైజోమీ 21' అని కూడా అంటారు. బిడ్డలోని 21వ క్రోమోజోముకు అదనంగా మరో క్రోమోజోము చేరడం వల్ల ఇలా డౌన్ సిండ్రోమ్‌తో బిడ్డ పుడతాడు. ఇలా డౌన్స్ సిండ్రోమ్‌తో పుట్టిన బిడ్డలో మెదడు ఎదుగుదల తక్కువ. కాబట్టి ఆ బిడ్డలో నేర్చుకునే శక్తి, మానసిక ఎదుగుదల ఇవన్నీ తక్కువగా ఉంటాయి. కొందరిలో గుండె లోపాలు కూడా రావచ్చు. తల్లిలో గర్భధారణ చాలా ఆలస్యంగా జరిగినప్పుడు ఇలా డౌన్స్ సిండ్రోమ్‌తో బిడ్డ పుట్టే అవకాశం ఉంది. ఉదాహరణకు 20 ఏళ్ల వయసులో గర్భధారణ జరిగినప్పుడు ప్రతి 1140 మంది మహిళల్లో ఒకరికి డౌన్స్ సిండ్రోమ్‌తో బిడ్డ పుట్టే అవకాశం ఉండగా... 30 ఏళ్ల వయసులో గర్భధారణ జరిగినప్పుడు ప్రతి 720 మహిళల్లో ఒకరికీ, అదే 40 ఏళ్ల వయసు తర్వాత గర్భధారణ జరిగితే ప్రతి 65 మందిలో ఒకరికి ఇలా డౌన్స్ సిండ్రోమ్‌తో బిడ్డ పుట్టవచ్చు.

డౌన్స్ సిండ్రోమ్‌ను ముందుగానే తెలుసుకోవచ్చా?

కొన్ని పరీక్షలతో డౌన్స్ సిండ్రోమ్, మరికొన్ని జన్యుపరమైన సమస్యలను తెలుసుకోవచ్చు. ఇందులో మొదటిది స్క్రీనింగ్ పరీక్ష. ఈ స్క్రీనింగ్ పరీక్షలో.. సమస్య వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తేలితే, ఆ తర్వాత చేసేది నిర్ధారణ పరీక్ష. ఇందులో స్క్రీనింగ్ పరీక్షను హైరిస్క్ ఉన్న ప్రతి గర్భవతీ చేయించుకోవడం మంచిది. గర్భిణి పిండంలో ఏదైనా ముప్పు (హైరిస్క్) ఉందా అని తెలుసుకోవడం కోసం ఈ పరీక్ష ఉపయోగపడుతుంది. ఇది చాలా చిన్న సాధారణ రక్త పరీక్ష మాత్రమే. కాకపోతే కొంచెం ఖర్చుతో కూడుకున్నది.

ఒకవేళ ఈ స్క్రీనింగ్ పరీక్ష (డబుల్ మార్కర్ టెస్ట్, క్వాడ్రపుల్ టెస్ట్)లో ఏదైనా సమస్య ఉండే అవకాశమున్నట్లు ఫలితం వస్తే అప్పుడు పూర్తి స్థాయి నిర్ధారణ కోసం మరో పరీక్ష అంటే కోరియానిక్ విల్లస్ బయాప్సీ, అమ్నియోసెంటైసిస్ పరీక్ష (ఉమ్మనీరు పరీక్ష) అవసరమవుతాయి.

ఇవేగాక ఆలస్యంగా గర్భధారణ జరిగిన తల్లిదండ్రులకు పుట్టే బిడ్డలు చాలా రకాల అవయవ లోపాలతోనూ, ఇంకా అనేక రకాల జన్యుపరమైన సమస్యలు, మెటబాలిక్ సిండ్రోమ్స్‌తో పుట్టవచ్చు. మూగ, చెవుడు, ఆటిజమ్ వంటి సమస్యలు రావడం కూడా ఎక్కువే. ఇలాంటి చాలా సమస్యలు ఎంత అడ్వాన్స్‌డ్ పరీక్షలు అందుబాటులోకి వచ్చినప్పటికీ అవన్నీ కచ్చితంగా తెలియకపోవచ్చు. పుట్టిన తర్వాత, బిడ్డ ఎదుగుతున్న క్రమంలో తెలుస్తాయి. ఇక ఇంత లేట్ వయసులో తల్లిలో క్యాల్షియం తగ్గడం, ఎముకలు అరిగిపోవడం, రక్తం గూడు కట్టుకుపోయే ముప్పు, గర్భధారణ సమయంలో సాధారణంగా రక్తపోటు పెరగడం, జెస్టెషనల్ డయాబెటిస్ వంటి అనేక ముప్పులు కలుగుతాయి.

ఇవన్నీ వైద్యపరమైన ముప్పుల్లో కొన్ని మాత్రమే. కాగా ఇక నైతికంగా, సామాజికంగానూ, ఆర్థికపరమైన ముప్పులు కూడా ఉంటాయి.

ఈ ముదిమి వయసులో పిల్లలు కలగాలనే తమ గాఢమైన తాపత్రయాన్ని నెరవేర్చుకుని సేఫ్‌గా ఆరోగ్యకరమైన పిల్లలను కన్న తల్లిదండ్రులనూ, బిడ్డ పుట్టిన తర్వాత ఆ బిడ్డలో ఎదురయ్యే సమస్యలూ, వాటి పరిష్కారాలు, వాటి ఆధారంగానే ముందుకు వెళ్లడం... ఇవన్నీ వారి వారి విచక్షణ మేరకే ఉంటాయి. కాబట్టి అటు వైద్యులూ, ఇటు తల్లిదండ్రులూ ఈ విషయంలో ఎవరికి వారే విచక్షణతో మెలగాలి. అలాంటి విచక్షణలతో కూడినది కనుకనే ఈ వార్త ఇప్పుడు మనందరిలోనూ, వైద్యవర్గాల్లోనూ చర్చనీయాంశమైంది. ఏమైనా అద్భుతాలు అరుదుగా మాత్రమే జరుగుతాయి. అద్భుతాలతో పాటు కాంప్లికేషన్లు ముడిపడి ఉంటాయి. సఫలమైనప్పుడు మాత్రమే అది అద్భుతం అవుతుంది. అందరూ ప్రతిసారీ తమ విషయంలో అద్భుతాన్ని ఆశించడం అంత సమంజసం కాకపోవచ్చు. అందుకే సాధ్యమైనంత వరకు ప్రకృతి ధర్మాన్ని అనుసరించే ముందుకెళ్లాలి. ●

ఆర్థికపరమైన అంశాలు

సాధారణంగా తల్లిదండ్రులు పెద్ద వయసులో ఉన్న వారు కావడం, కృత్రిమ గర్భధారణ ద్వారా పిల్లలు పుట్టినందున, కవలలు అయినందున కొన్ని రకాల వైద్యపరమైన సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఇది అటు తల్లిదండ్రులకూ, ఇటు బిడ్డలకూ రావచ్చు. వారు బాగా కలిగినవారే అయినప్పటికీ ఇప్పుడు వైద్యం చాలా ఖరీదైన నేపథ్యంలో ఇది ఖర్చు పరంగా కాస్తంత ఆర్థిక భారంగా పరిణమించేందుకే అవకాశాలు ఎక్కువ.

నైతికపరమైన అంశాలు

పిల్లలను పొందడం అన్నది ఒక భావోద్వేగపరమైన అంశం. ప్రతివారికీ తమ రక్తం పంచుకు పుట్టిన పిల్లలపై అపేక్ష, ప్రేమ, అనిర్వచనీయమైన అనుబంధం ఉంటాయి. ఆ హక్కును కాదనలేం. కానీ గర్భధారణ జరిగిన మహిళకు ఏదైనా ముప్పు వచ్చి, తల్లీబిడ్డలిద్దరిలో తల్లిని రక్షించాలా, బిడ్డను రక్షించాలా అన్న సంశయం వస్తే... పెద్దప్రాణానికే విలువనివ్వడం మన గమనానికి వచ్చే అంశమే. అలాంటప్పుడు 74 ఏళ్ల వయసులో బిడ్డ ఆరోగ్యంగానే పుడతాడా... ఒకవేళ పుట్టినా ఈ కేసులో అవసరమైనట్లే సిజేరియన్ అవసరమైతే ఆ మహిళకు శస్త్రచికిత్సలకు తట్టుకునే శక్తి ఉంటుందా... తల్లికి గండంగా పరిణమించే ఇంత రిస్క్ అవసరమా అన్నది ఆలోచించాల్సిన అంశం. ఇక మన మంగాయమ్మ గారి విషయంలో అదృష్ట వశాత్తూ బిడ్డల్లో జన్యుపరమైన లోపాలేవీ తలెత్తలేదు. కానీ ఒకవేళ ఇంత పెద్ద వయసులో డౌన్స్ సిండ్రోమ్‌కు స్పష్టమైన అవకాశాలు ఉన్నందున అదేజరిగితే అది అటు తల్లిదండ్రులతో పాటు ఇటు సమాజంపై కూడా భారం పడేదే. ఇక ఇప్పుడు తల్లి వయసు 74 ఏళ్లు, మరి తండ్రి వయసు తప్పక అంతకంటే ఎక్కువగా ఉంటుంది. ఒకవేళ తండ్రి వయసు కూడా కాసేపు అంతే అనుకుందాం. ఉదాహరణకు ఆ పిల్లలను సాకే విషయంలో ఎదురయ్యే ఒక చిన్న అంశాన్ని చూద్దాం. ఆ పిల్లలిద్దరూ పదవ తరగతి, ఇంటర్‌కు చేరే సమయానికి వారి వయసు 89, 92కి చేరుతుంది. దాదాపు 90 ఏళ్ల నాటికి కూడా టీనేజీకి చేరని ఆ పిల్లలను ఆ తల్లిదండ్రులు సమాజానికి భారం కాకుండా బాధ్యతగా సాక గలరా అనేది మరో అంశం.

డా॥ వేనాటి శోభ,
సీనియర్ గైనకాలజిస్ట్
బర్త్‌రైట్ బై రెయిన్‌బో,
హైదర్‌నగర్, హైదరాబాద్

epaper.sakshi.com

'రావోయి చందమామా' అని కదా పాట!
ఇప్పుడిక 'వస్తున్నాం జాబిలమ్మా' అనాలి.
ఎందుకంటారా..?!
ఈ రాత్రికే.. చంద్రుడిపైకి చేరుకుంటున్నాం!
అందని చందమామపై..
ఎన్ని వందల పల్లవులు! ఎన్ని వేల చరణాలు.
అన్నీ మరపురానివే.. మధురమైనవే.
ఈ క్విజ్‌లో మీకెన్ని గుర్తున్నాయో టిక్ పెట్టుకోండి.
అన్నీ కరెక్ట్ అయితే..
చంద్రుడే మీ చెంతకు వచ్చాడనుకోండి.

2 'రావోయి చందమామ మా వింత గాథ వినుమా' అంటూ ఎన్టీఆర్‌తో కలిసి చందమామకు తమ కథను వినిపించిన తార ఎవరు?
ఎ) అంజలి బి) సావిత్రి సి) జమున డి) దేవిక

3 వెన్నెల చాలా హాయిగా ఉంటుంది. ఆ హాయిని ఆస్వాదిస్తూ 'వెన్నెల్లో హాయ్ హాయ్...' అంటూ ఆనందంగా ఆడిపాడిన మాస్ హీరో ఎవరంటే?
ఎ) అర్జున్ బి) రవితేజ సి) సుమన్
డి) భానుచందర్

4 'చందురుని మించి అందమొలికించు ముద్దు పాపాయివే' పాట ఉన్న 'రక్తసంబంధం' సినిమాలో ఎన్.టి.ఆర్ పాత్రను తమిళ మాతృక 'పాసమలర్'లో ఎవరు చేశారు?
ఎ) శివాజీ గణేశన్ బి) జెమినీ గణేశన్
సి) జయశంకర్ డి) ఎంజీఆర్

5 'చందమామ దిగి వచ్చే లోన.. ఇంటిలోన' పాటకు సంగీత దర్శకుడు ఎవరు? (చిన్న క్లూ: సినిమా పేరు 'జస్టిస్ చక్రవర్తి')
ఎ) రమేశ్ నాయుడు బి) ఎమ్మెస్ విశ్వనాథన్
సి) చక్రవర్తి డి) ఇళయరాజా

6 'ఓ నిండు చందమామ నిగ నిగల భామ' అంటూ హీరోయిన్‌ని చందమామతో పోల్చి 'బంగారు తిమ్మరాజు' చిత్రంలో ఆరుద్ర వర్ణించారు. ఆ పాట పాడిన ప్రముఖ గాయకుడు ఎవరు?
ఎ) ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం బి) కె.జె. ఏసుదాస్
సి) మహ్మద్ రఫీ డి) ఘంటసాల

7 'మల్లెలు పూసే వెన్నెల కాసే... ఈ రేయి హాయిగా..' పాట 'ఇంటింటి రామాయణం' సినిమాలోనిది. ఈ పాట పాడిన ప్రముఖ గాయకుడు ఎవరు?

8 'వస్తాడు నా రాజు ఈరోజు.. రానె వస్తాడు నెలరాజు'.. అంటూ 'అల్లూరి సీతారామరాజు' చిత్రంలో విజయ నిర్మల పాడారు. హీరో ఎవరు?
ఎ) కృష్ణ బి) కృష్ణంరాజు సి) శోభన్‌బాబు
డి) అక్కినేని నాగేశ్వరరావు

9 పౌర్ణమి రోజున చిరంజీవి ఉన్మాదిగా మారి స్త్రీలను కబళించే పాత్ర పోషించిన సినిమా ఏది?
ఎ) రాక్షసుడు బి) పున్నమి నాగు సి) మోసగాడు
డి) యమకింకరుడు

10 అంత్యాక్షరి ఆటలో 'క్ష' పదంతో పాట దొరక్క 'క్షణమామ రావే...' అంటూ చందమామను క్షణమామ చేసిన సినిమా ఏది?
ఎ) గబ్బర్ సింగ్ బి) గ్యాంగ్ లీడర్ సి) సుడిగాడు
డి) అత్తారింటికి దారేది

11 'వెండి చందమామలు... వేయి తీపిరాత్రులు' పాట ఉన్న 'బావా మరదళ్లు' సినిమాలో ఒక హీరోయిన్ సుహాసిని. మరో హీరోయిన్ ఎవరు?
ఎ) రాధ బి) రాధిక సి) అంబిక డి) సుమలత

12 'రావోయి చందమామ' సినిమాలో నాగార్జున సరసన కథానాయికగా నటించిన హిందీ హీరోయిన్ ఎవరు?
ఎ) అంజలా జవేరి బి) శిల్పా శెట్టి సి) రవీనా టాండన్ డి) మీనాక్షీ శేషాద్రి

13 'క్షణ క్షణం' సినిమా కోసం 'సిరివెన్నెల సీతారామశాస్త్రి' రాసిన 'జాము రాతిరి జాబిలమ్మ జోల పాడగా ఇలా..'లో వెంకటేశ్‌తో కలిసి నటించిన అందాల తార ఎవరు?
ఎ) శ్రీదేవి బి) రంభ సి) కరిష్మా కపూర్
డి) ఖుష్బూ

14 ప్రభుదేవా, కాజోల్, అరవింద్ స్వామి కాంబినేషన్‌లో వచ్చిన 'మెరుపు కలలు'లో 'వెన్నెలవే వెన్నెలవే మిన్నే దాటి వస్తావా విరహానా జోడీ నీవే' పాట చాలా పాపులర్. ఈ చిత్ర దర్శకుడు ఎవరు?
ఎ) కె. బాలచందర్
బి) కె.విశ్వనాథ్ సి) రాజీవ్ మీనన్
డి) కె. రాఘవేంద్రరావు

15 'అసెంబ్లీ రౌడీ'లో 'అందమైన వెన్నెలలోన... అచ్చ తెలుగు పడుచువలె' పాటలో మోహన్ బాబుతో కలిసి నటించిన హిందీ భామ గుర్తుందా?
ఎ) శిల్పా శిరోద్కర్
బి) మమతా కులకర్ణి సి) నగ్మా
డి) దివ్యభారతి

16 వడ్డే నవీన్ నటించిన 'పెళ్లి' సినిమాలో 'జాబిలమ్మ నీకు అంత కోపమా...' పాట చాలా బాగుంటుంది. ఈ పాట రాసిన ప్రముఖ రచయిత ఎవరు?
ఎ) 'సిరివెన్నెల' సీతారామ శాస్త్రి బి) చంద్రబోస్
సి) వేటూరి డి) వెన్నెలకంటి

17 'రాజకోట రహస్యం' సినిమాలోని 'నెలవంక తొంగి చూసింది..' పాటను ఘంటసాలతో కలిసి పాడిన గాయని ఎవరు?
ఎ) కె. రాణి బి) ఎస్. జానకి
సి) పి. సుశీల డి) జిక్కీ

18 మహేశ్‌బాబు 'మురారి' సినిమాలోని 'గోగులు పూచె గోగులు కాచె..' పాటలో 'అచ్చొచ్చినా జాబిల్లివే మాటున్న మనసున్న ముత్యానివే' అంటూ చందమామ ప్రస్తావన ఉంటుంది. ఈ సినిమాలో కథానాయిక ఎవరు?
ఎ) సోనాలి బింద్రే బి) ప్రీతీ జింతా
సి) సిమ్రాన్ డి) అమీషా పటేల్

19 'పట్టి తెచ్చానులే పండు వెన్నెల్ని నేనే..' పాట 'ఆత్మబంధువు' సినిమాలోనిది. తమిళ చిత్రం 'ముదల్ మరియాదై'కి ఇది తెలుగు అనువాద చిత్రం. ఈ చిత్ర దర్శకుడు ఎవరు?
ఎ) భారతీరాజా
బి) భాగ్యరాజా
సి) ఉదయ్‌కుమార్
డి) మణిరత్నం

20 'హాయి హాయిగా జాబిల్లి.. తొలి రేయి వెండి దారాలల్లి.. ' పాట ఏ సినిమాలోనిది?
ఎ) దేవదాసు
బి) తోడి కోడళ్లు
సి) మూగ మనసులు
డి) వెలుగు నీడలు

నిర్వహణ: డి.జి. భవాని

1 'వెన్నెలింత వేడిగా.. ఎండ ఇంత చల్లగా' అంటూ వెంకటేశ్ ఏ హీరోయిన్‌తో తన ప్రేమను వ్యక్తపరిచారో తెలుసా? (చిన్న క్లూ: ఆ సినిమాలో వెంకీ పాత్ర పేరు తులసీరామ్).
ఎ) ఆర్తీ అగర్వాల్ బి) స్నేహ సి) నయనతార
డి) అనుష్క

మీరు 6 సమాధానాల కంటే తక్కువ చెబితే... మీకు సినిమా అంటే ఇష్టం
10 సమాధానాల వరకూ చెప్పగలిగితే... మీకు సినిమా అంటే ఇంట్రెస్ట్
15 సమాధానాల వరకూ చెప్పగలిగితే... మీకు సినిమా అంటే పిచ్చి
20 సమాధానాలూ చెప్పగలిగితే... ఇంకోసారి ఈ క్విజ్ చదవకండి!

(ఇ) 17 (ఎ) 18 (ఎ) 19 (ఎ) 20
(ఎ) 10 (ఎ) 11 (ఇ) 12 (ఎ) 13 (ఎ) 14 (ఇ) 15 (ఇ) 16
1. (ఇ) 2 (ఇ) 3 (ఇ) 4 (ఎ) 5 (ఎ) 6 (ఇ) 7 (ఎ) 8 (ఎ) 9

ఇంటర్వ్యూస్

గురవే నమహా...

దేవిశ్రీ ప్రసాద్

మాండొలిన్ శ్రీనివాస్

రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ ఈ తరం సంగీత దర్శకుల్లో ఓ సంచలనం. మరి.. ఈ సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ గురువు ఎవరు? అంటే.. 'మాండొలిన్ శ్రీనివాస్'. గురువారం టీచర్స్ డే ని పురస్కరించుకుని తన గురువు మాండొలిన్ శ్రీనివాస్‌కి ఓ పాట అంకితం ఇచ్చారు. 'గురవే నమహా...' అంటూ సాగే ఈ లిరికల్ వీడియో సాంగ్‌ని ప్రముఖ డైరెక్టర్ సుకుమార్, పాటల రచయిత చంద్రబోస్ విడుదల చేశారు. ఈ సందర్భంగా దేవిశ్రీ ప్రసాద్ మాట్లాడుతూ– ''మన టీచర్స్, మన గురువులు.. మనకు చదువు చెప్పిన వాళ్లు, సంగీతం నేర్పిన వాళ్లు.. ఇలా అందరూ మనకు ముఖ్యం. టీచర్స్ డే సందర్భంగా నా గురువు మేస్ట్రో మాండొలిన్ శ్రీనివాస్‌గారికి ఒక చిన్న నివాళి. ఆయన దగ్గర నేర్చుకున్న మాండొలిన్ నాలెడ్జ్‌తోటే ఈ పాటను నేను కంపోజ్ చేశా. మీ అందరికీ నచ్చిన పాటే. తన జీవితంలో ఎంతో మంది శిష్యుల్ని సంపాదించుకున్నారాయన. అలాంటి గురువు గొప్పతనం మాటల్లో వర్ణించలేం. అందుకే సంగీతంతో నా భావాలను వ్యక్తం చేశా. నా గురువుకు బాగా ఇష్టమైన రాగాల్లో ఒకటైన కీరవాణి రాగంలో ఈ పాటని కంపోజ్ చేశా. జీవితాలకు అర్థం చెప్పిన ప్రతి గురువుకు ఈ పాట అంకితం'' అన్నారు.

హ్యాట్రిక్ కాంబినేషన్

సూర్య

హీరో సూర్య, దర్శకుడు గౌతమ్ మీనన్ కాంబినేషన్ మంచి హిట్. గతంలో వీరి కాంబినేషన్‌లో 'కాక్క కాక్క' (తెలుగులో వెంకటేశ్ చేసిన 'ఘర్షణ), 'వారనమ్ ఆయిరమ్' ('సూర్య సన్నాఫ్ కృష్ణన్') సినిమాలు వచ్చాయి. సూర్యను స్టార్ లీగ్‌లో నిలబెట్టిన చిత్రాల్లో ఈ రెంటికి కూడా ప్రధాన స్థానం ఉంది. ఇప్పుడు మూడో సినిమా కోసం ఈ కాంబినేషన్ కలవబోతోందని చెన్నై టాక్. ఈ చిత్రాన్ని లైకా ప్రొడక్షన్ నిర్మించనుందట. ఈ నెల 20న విడుదల కానున్న సూర్య చేసిన 'కాప్పాన్' ('బందోబస్త్')ను లైకా సంస్థే నిర్మించింది. తాజా చిత్రం త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లనుంది.

గౌతమ్ మీనన్

రామచక్కని సీత టైటిల్ బాగుంది

– బి. గోపాల్

''రామచక్కని సీత' మంచి టైటిల్.. చాలా బాగుంది. ఈ సినిమా హీరో ఇంద్ర చాలా మంచి అబ్బాయి. తనంటే నాకు చాలా ఇష్టం. ఈ సినిమా మంచి విజయం సాధించి, హీరో, హీరోయిన్‌కి, యూనిట్‌కి మంచి పేరు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా'' అని ప్రముఖ దర్శకుడు బి.గోపాల్ అన్నారు. ఇంద్ర, సుక్రుతా వేగల్ జంటగా తెరకెక్కిన చిత్రం 'రామచక్కని సీత'. శ్రీహర్ష మండాని దర్శకునిగా పరిచయం చేస్తూ విశాలాక్షి మండా, జి.ఎల్. ఫణికాంత్ నిర్మించారు. ఈ చిత్రం ట్రైలర్‌ను బి.గోపాల్ విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీహర్ష మండా మాట్లాడుతూ– ''మా సినిమాని ప్రోత్సహించిన దాసరి కిరణ్‌గారికి ప్రత్యేక కృతజ్ఞతలు. ఫణి కాంత్ నా స్నేహితుడు. నా కోసం ఈ సినిమా తీశాడు. మా చిత్రం ద్వారా ఇంద్ర, సుక్రుతా వేగల్ పరిచయం అవుతున్నారు. ఈ నెలలోనే సినిమాను విడుదల చేయనున్నాం'' అన్నారు. ''ఎంతో కష్టపడి ఈ చిత్రాన్ని ఇంత దూరం తీసుకువచ్చాం'' అన్నారు ఫణీంద్ర. ''మా సినిమాని అందరూ ఆశీర్వదించాలని కోరుకుంటున్నా'' అన్నారు విశాలాక్షి. ''నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చినందుకు దర్శక-నిర్మాతలకి కృతజ్ఞతలు'' అన్నారు ఇంద్ర. ''కన్నడలో నేను 7 చిత్రాల్లో నటించా. తెలుగులో ఇదే నా మొదటి చిత్రం. కన్నడ ప్రేక్షకుల్లా తెలుగు ప్రేక్షకులు కూడా నన్ను ఆదరిస్తారని భావిస్తున్నా'' అని సుక్రుతా వేగల్ అన్నారు. రచయిత విస్సు, నిర్మాత మల్టీ డైమన్షన్ వాసు తదితరులు పాల్గొన్నారు.

ఆ ఆలోచన నుంచి పుట్టినదే 83

విష్ణు ఇందూరి

''మహాభారతం, గాంధీ' సినిమాలను ఒకే భాగంలో పూర్తి చేశారు. వాటిలాగా యన్‌టీఆర్ బయోపిక్‌ని ఒకే భాగంలో చెప్పి ఉంటే బాగుండేది. 60 శాతం షూటింగ్ పూర్తయ్యాక 'యన్.టి.ఆర్. కథానాయకుడు, యన్.టి.ఆర్ మహానాయకుడు' అంటూ రెండు భాగాలుగా చెప్పడం, పైగా అప్పటి ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత మా సినిమా పరాజయానికి కారణాలు. ఏదేమైనా యన్‌టీఆర్ బయోపిక్ తీసినందుకు గర్వంగానే ఉంది'' అని నిర్మాత విష్ణువర్ధన్ ఇందూరి అన్నారు. గురువారం తన పుట్టినరోజుని పురస్కరించుకుని హైదరాబాద్‌లో విష్ణువర్ధన్ విలేకరులతో మాట్లాడుతూ– ''నా సినిమాలు దాదాపు నా ఆలోచన నుంచే వస్తుంటాయి. నేను సీసీఎల్‌కి పని చేస్తున్నప్పుడు క్రికెట్ గురించి ఓ మంచి కథ చెప్పాలనిపించింది. ఆ ఆలోచన నుంచి వచ్చిందే '83' సినిమా. 1983లో క్రికెట్‌లో భారతదేశం ప్రపంచకప్ సాధించిన క్షణాలను ఎవరూ సులభంగా మరచిపోరు. అప్పట్లో క్రికెటర్లకు రోజుకు 200 పారితోషికం ఉండేది. ఎన్నో కష్టాలు, బాధల్లోనూ అప్పటి క్రీడాకారులు ఇండియాకి ఏ విధంగా గర్వకారణంగా నిలిచారు? ఈ ప్రయాణంలో వాళ్లకు ఎదురైన అనుభవాలు, అవరోధాలు ఏంటి? వంటి స్ఫూర్తివంతమైన అంశాలతో '83' సినిమా సాగుతుంది. హిందీలో నిర్మిస్తున్న ఈ సినిమాని తెలుగు, తమిళ భాషల్లో డబ్బింగ్ చేస్తాం. ఇప్పటికే 80 శాతం చిత్రీకరణ పూర్తయింది. మరో 20 శాతం పూర్తి చేసి, వచ్చే ఏడాది ఏప్రిల్‌లో రిలీజ్ చేస్తాం'' అన్నారు. అదే విధంగా కంగనా రనౌత్ లీడ్ రోల్‌లో ఏ.ఎల్. విజయ్ దర్శకత్వంలో దివంగత నటి, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత బయోపిక్ రూపొందించనున్నాం. విజయేంద్రప్రసాద్‌గారు కథ అందిస్తున్నారు. జయలలిత బాల్యం నుంచి తొలిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సమయం వరకూ ఈ బయోపిక్‌లో చూపించనున్నాం. జయలలితగా కంగనా మేకోవర్ కోసం హాలీవుడ్ నుంచి సాంకేతిక నిపుణులను తీసుకొస్తున్నాం. తెలుగు, తమిళ భాషల్లో ఈ సినిమా రూపొందనుంది. అక్టోబర్ 15న రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తాం'' అన్నారు.

నందితా శ్వేత

అరుదైన అక్షర

నందితా శ్వేత ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'అక్షర'. బి. చిన్నికృష్ణ దర్శకత్వం వహించారు. సినిమా హాల్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై సురేష్ వర్మ అల్లూరి, అహితేజ బెల్లంకొండ నిర్మించిన ఈ సినిమా విడుదలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ– ''విద్యా వ్యవస్థలోని లోపాలను ఎత్తి చూపుతూ చక్కని పరిష్కారాన్ని ఇచ్చేలా రూపొందించిన చిత్రమిది. వాణిజ్య అంశాలు తగ్గకుండానే మంచి సందేశంతో ఉంటుంది. నందితా శ్వేత పాత్ర ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. గతంలో విడుదల చేసిన టీజర్, పాటకు వచ్చిన స్పందన సినిమా విజయంపై మా నమ్మకాన్ని రెట్టింపు చేసింది. అక్టోబర్ ద్వితీయార్ధంలో సినిమా విడుదల చేయనున్నాం'' అన్నారు. ''అక్షర' సినిమా చాలా బాగా వచ్చింది. ఇలాంటి కథలు అరుదుగా వస్తుంటాయి. అలాంటి సినిమాకు దర్శకత్వం వహించే అవకాశం ఇచ్చిన మా నిర్మాతలకు థ్యాంక్స్. మా 'అక్షర' మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నా'' అన్నారు బి. చిన్నికృష్ణ. ఈ చిత్రానికి కెమెరా: నగేష్ బెనల్, సంగీతం: సురేష్ బొబ్బిలి, లైన్ ప్రొడ్యూసర్స్: గంగాధర్, రాజు ఓలేటి, సహ నిర్మాతలు: కె.శ్రీనివాస రెడ్డి, సుమంత్.

బి. గోపాల్‌తో ఇంద్ర, సుక్రుతా వేగల్...

ఈడో రకం

'తిరుగుబోతు' చిత్రం ద్వారా తెలుగు చిత్ర పరిశ్రమకు హీరోగా పరిచయమైన రాజ్ సూర్యన్ నటించిన తాజా చిత్రం 'నా పేరు రాజా'. 'ఈడో రకం... డెషినెట్లీ డిఫరెంట్' అనేది ఉపశీర్షిక. ఆకర్షిక, మోడల్ నస్రీన్ హీరోయిన్లుగా నటించారు. అశ్విన్ కృష్ణ దర్శకత్వంలో అమోఘ్ ఎంటర్‌ప్రైజెస్ పతాకంపై రాజ్ సూరియన్, ప్రభాకర్ రెడ్డి, కిరణ్ రెడ్డి నిర్మించారు. ఈ సినిమా చిత్రీకరణ పూర్తయిన సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ– ''ఆంధ్ర, తెలంగాణ, కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లో దాదాపు 65 రోజుల్లో షూటింగ్ పూర్తి చేశాం. ఈ చిత్రంలోని టైటిల్ సాంగ్ 'రాజా రాజా మన్మథ రాజా.. ఆజా ఆజా నా రాజా...' పాటను కొరియోగ్రాఫర్ నగేష్ హాలీవుడ్ స్టైల్‌లో చిత్రీకరించారు. సాహితీ రాసిన ఈ పాటను మోహనా భోగరాజు చక్కగా పాడారు. అక్టోబర్‌లో పాటలు, నవంబర్‌లో సినిమా విడుదలకు సన్నాహాలు చేస్తున్నాం'' అన్నారు. ప్రభు సూర్య, ఆయుశ్రీ, ఇరాన్, అవా సఫాయి, ఆరాధ్య తదితరులు నటించిన ఈ చిత్రానికి కెమెరా: ఎ.వెంకట్.


ఆకర్షిక, రాజ్, నస్రీన్

సాక్షి స్పోర్ట్స
శుక్రవారం
6-9-2019

9 నిమిషాల్లో...

ఆధిక్యంనుంచి ఓటమికి...

ఒమన్ చేతిలో ఓడిన భారత్ ‘ఫిఫా’ ప్రపంచకప్ క్వాలిఫయర్స్

గువాహటి: చివరి నిమిషాల్లో అలసత్వం ప్రదర్శించిన భారత డిఫెండర్లు భారత్‌కు అద్భుత విజయాన్ని దూరం చేశారు. 81వ నిమిషం వరకు 1-0తో ఆధిక్యంలో ఉన్న భారత్ చివరి 9 నిమిషాల్లో ప్రత్యర్థి ముందు తలవంచింది. దీంతో ఇక్కడి ఇందిరా గాంధీ అథ్లెటిక్ స్టేడియంలో గురువారం జరిగిన ‘ఫిఫా’ వరల్డ్ కప్-2022 రెండో అంచె అర్హత మ్యాచ్‌లో భారత్ 1-2తో ఒమన్ చేతిలో ఓడింది. ఒమన్ మిడ్‌ఫీల్డర్ రబియా అల్వై అల్ మందర్ రెండు గోల్స్ (82, 90వ నిమిషాల్లో) చేసి జట్టుకు విజయాన్ని అందించాడు. భారత్ తరఫున సారథి సునీల్ ఛెత్రీ 24వ నిమిషంలో గోల్ చేశాడు.

ఆరంభంలో మెరిశారు... చివర్లో తలవంచారు

ర్యాంకింగ్స్‌లో తన కంటే మెరుగైన దేశంతో ఆడుతున్నా భారత్ అది ఎక్కడా కనిపించకుండా ఆడింది. మొదటి నిమిషం నుంచే బంతిపై పూర్తి నియంత్రణతో... ప్రత్యర్థికి బంతిని చిక్కనివ్వకుండా కళాత్మక పాస్‌లతో అదరగొట్టింది. 15వ నిమిషంలో గోల్ చేసే అవకాశాన్ని భారత ఆటగాడు ఉదంత సింగ్ జారవిడిచాడు. సునీల్ ఛెత్రీ అందించిన పాస్‌ను అందుకున్న అతను ప్రత్యర్థి రక్షణశ్రేణిని, కీపర్‌ను బోల్తా కొట్టిస్తూ బంతిని గోల్‌పోస్టులోకి కొట్టాడు. కానీ అది గోల్‌పోస్టు బార్‌ను తగిలి దూరంగా పడటంతో భారత్ ఖాతా తెరవలేదు. అయితే 24వ నిమిషంలో ఫ్రీ కిక్ ద్వారా బ్రెండన్ ఫెర్నాండెజ్ అందించిన పాస్‌ను అందుకున్న ఛెత్రీ ఎటువంటి పొరపాటు చేయకుండా ప్రత్యర్థి గోల్ పోస్టులోకి పంపి భారత్‌కు 1-0 ఆధిక్యాన్ని అందించాడు. దీంతో 22 వేల మంది ప్రేక్షకుల హర్షధ్వానాలతో స్టేడియం మార్మోగింది. అనంతరం దూకుడు పెంచిన ఒమన్ భారత గోల్ పోస్టుపైకి పదేపదే దాడులు చేసింది. 43వ నిమిషంలో ఒమన్ ఆటగాడు అహ్మద్ కనో కొట్టిన హెడర్‌ను భారత గోల్ కీపర్ అద్భుతంగా అడ్డుకున్నాడు. రెండో అర్ధభాగం చివర్లో భారత ఢిపెండర్ల నిర్లక్ష్యాన్ని సొమ్ము చేసుకున్న ఒమన్ మిడ్‌ఫీల్డర్ రబియా అల్వై అల్ మందర్ 82వ నిమిషంలో గోల్ చేసి స్కోర్‌ను సమం చేశాడు. మరో 7 నిమిషాల అనంతరం రబియా భారత గోల్ కీపర్‌కు దొరక్కుండా కళ్లు చెదిరే షాట్‌తో బంతిని గోల్ పోస్టులోకి పంపి ఒమన్‌కు విజయాన్ని ఖరారు చేశాడు.

దక్షిణాఫ్రికా ‘ఎ’ విజయం

తిరువనంతపురం: అనధికారిక వన్డే సిరీస్‌లో దక్షిణాఫ్రికా ‘ఎ’కు ఎట్టకేలకు ఓ విజయం దక్కింది. వర్షం కారణంగా రిజర్వ్ డే గురువారం కొనసాగించిన నాలుగో వన్డేలో భారత్ ‘ఎ’ తుది వరకు పోరాడి 4 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. సవరించిన లక్ష్యం 25 ఓవర్లలో 193 పరుగుల ఛేదనలో బుధవారం నాటి స్కోరు 7.4 ఓవర్లలో 56/1తో ఆట మొదలుపెట్టిన భారత్ ‘ఎ’ 9 వికెట్ల నష్టానికి 188 పరుగులు మాత్రమే చేయగలిగింది. టీమిండియా ఓపెనర్ శిఖర్ ధావన్ (43 బంతుల్లో 52; 8 ఫోర్లు) దూకుడుగా ఆడి అర్ధ సెంచరీ సాధించినా జట్టు గెలుపునకు అది సరిపోలేదు. వన్ డౌన్ బ్యాట్స్‌మన్ ప్రశాంత్ చోప్రా (33 బంతుల్లో 26; 2 సిక్స్‌లు), కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (23 బంతుల్లో 26; ఫోర్, సిక్స్), శివమ్ దూబె (17 బంతుల్లో 31; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) ధాటిని ప్రదర్శించినా కీలక సమయంలో కొటవడం దెబ్బకొట్టింది. వికెట్ కీపర్ సంజూ శామ్సన్ (1), నితీశ్ రాణా (1), వాషింగ్టన్ సుందర్ (7) విఫలమవడంతో పరాజయం ఖాయమైంది. ఆఖరి ఓవర్లో గెలుపునకు 15 పరుగులు అవసరం కాగా రాహుల్ చహర్ (17 నాటౌట్)... 5 బంతుల్లో 10 పరుగులు రాబట్టాడు. చివరి బంతికి సిక్స్ కొట్టాల్సిన స్థితిలో బీట్ అయ్యాడు. దక్షిణాఫ్రికా ‘ఎ’ బౌలర్లలో నోర్జె (3/36), జన్సెన్ (3/25), సిపమ్లా (3/55) మూడేసి వికెట్లు తీశారు. చివరిదైన ఐదో వన్డే నేడు జరుగనుంది.

ఆధిక్యం దిశగా రెడ్

బెంగళూరు: దులీప్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌లో ఇండియా రెడ్ జట్టు ఆధిక్యం దిశగా పయనిస్తోంది. ఇండియా గ్రీన్‌తో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో రెండో రోజు ఆట నిలిచే సమయానికి రెడ్ తొలి ఇన్నింగ్స్‌లో 52 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 175 పరుగులు చేసింది. ఓపెనర్లు అభిమన్యు ఈశ్వరన్ (102 బ్యాటింగ్; 11 ఫోర్లు, 2 సిక్స్‌లు), ప్రియాంక్ పాంచల్ (33; 5 ఫోర్లు) తొలి వికెట్‌కు 87 పరుగులు జోడించి శుభారంభాన్ని అందించారు. కెప్టెన్ ప్రియాంక్‌తో పాటు కరుణ్ నాయర్ (20; 3 ఫోర్లు) నిష్క్రమించగా... అంకిత్ కల్సి (11 బ్యాటింగ్), ఈశ్వరన్ క్రీజులో నిలిచారు. అంతకుముందు 147/8 ఓవర్‌నైట్ స్కోరుతో గురువారం ఆట కొనసాగించిన ఇండియా గ్రీన్ తొలి ఇన్నింగ్స్‌లో 231 పరుగుల వద్ద ఆలౌటైంది. మయాంక్ మార్కండే (76 నాటౌట్; 7 ఫోర్లు) అజేయంగా రాణించాడు. ఆఖరి బ్యాట్స్‌మన్ అంకిత్ రాజ్‌పుత్ (30; 4 ఫోర్లు) అండతో మార్కండే చివరి వికెట్‌కు 59 పరుగులు జోడించాడు.

ప్రణాళిక మారినందుకేనేమో?

న్యూఢిల్లీ: కొందరు మంచి వ్యక్తులు సూచించిన మేరకు రిటైర్మెంట్‌ను వెనక్కు తీసుకున్నట్లు హైదరాబాదీ క్రికెటర్ అంబటి రాయుడు తెలిపాడు. ప్రపంచ కప్ జట్టులో చోటు కోసం చివరి వరకు ఎదురు చూసిన రాయుడు... ధావన్, విజయ్ శంకర్ గాయపడినా పిలుపు రాకపోవడంతో మనస్తాపం చెంది జూలైలో వీడ్కోలు ప్రకటన చేశాడు. అయితే, తాజాగా మనసు మార్చుకున్నాడు. ‘ఈ పరిణామాల మధ్యలో దిగ్గజ బ్యాట్స్‌మన్ వీవీఎస్ లక్ష్మణ్, టీమిండియా మాజీ ఆటగాడు సోయల్ దేవిడ్, ఐపీఎల్ ఫ్రాంచైజీ చెన్నై సూపర్ కింగ్స్ యాజమాన్యంతో మాట్లాడుతూ ఉన్నా. వారంతా రిటైర్మెంట్‌కు ఇది సరైన సమయం కాదని చెప్పారు. ప్రపంచ కప్‌కు, ముఖ్యంగా నంబర్ 4 స్థానంలో ఆడేందుకు బాగా సన్నద్ధమయ్యా. బహుశా సెలక్టర్ల ప్రణాళికలు అకస్మాత్తుగా మారినందుకే చోటు దక్కలేదేమో. కూర్పుపరంగా వారికి కొత్త ఆలోచనలు రావడమూ ఇందుకు కారణమై ఉండొచ్చు’ అని రాయుడు పేర్కొన్నాడు. ఈ స్థితికి రావడానికి 20 ఏళ్లపాటు ఎంతో శ్రమించిన తాను... ఆటకు ఏమీ తిరిగివ్వకుండా తప్పుకోవడం ఒకింత స్వార్థంగా అనిపించిందని అన్నాడు.



ఒక్కడే మిగిలాడు

టాప్-3 నుంచి సెమీస్ చేరిన నాదల్ ■ యూఎస్ ఓపెన్

టాప్ సీడ్ సెర్బియన్ జొకోవిచ్ క్వార్టర్స్‌లో నిష్క్రమించాడు. మూడో సీడ్ టెన్నిస్ స్టార్ ఫెదరర్ క్వార్టర్ ఫైనల్లో ఇంటిదారి పట్టాడు. ఇక అందరికళ్లు రెండో సీడ్ నాదల్ మ్యాచ్‌పైనే పడ్డాయి. కానీ టాప్-3లో అతనొక్కడే నిలిచాడు. క్వార్టర్స్ అంచెదాటి సెమీఫైనల్ చేరాడు. ఇప్పటికే మూడు సార్లు (2010, 2013, 2017) చాంపియన్‌గా నిలిచిన ఈ స్పెయిన్ స్టార్ నాలుగో టైటిల్ వేటలో రెండడుగుల దూరంలో నిలిచాడు.

న్యూయార్క్: టాప్-3లో ఒకే ఒక్కడి అడుగు సెమీస్‌లో పడింది. స్పెయిన్ దిగ్గజం, రెండో సీడ్ రాఫెల్ నాదల్ ఈ సీజన్ ఆఖరి గ్రాండ్‌స్లామ్ టోర్నీ అయిన యూఎస్ ఓపెన్‌లో సెమీఫైనల్లోకి దూసుకెళ్లాడు. పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో ఈ మాజీ చాంపియన్ వరుస సెట్లలో ప్రత్యర్థిని చిత్తు చేశాడు. గురువారం జరిగిన పోరులో అతను 6-4, 7-5, 6-2తో అర్జెంటీనాకు చెందిన 20వ సీడ్ డీగో ష్వార్జ్‌మన్‌పై విజయం సాధించాడు. 2 గంటల 47 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో నాదల్‌కు రెండో సెట్ మినహా ఎక్కడ పోటీ ఎదురవలేదు. ఆఖరి సెట్‌నైతే ఏకపక్షంగా ముగించేశాడు. 5 ఏస్‌లు సంధించిన నాదల్ ప్రత్యర్థి సర్వీస్‌ను 8 సార్లు బ్రేక్ చేశాడు. 39 అనవసర తప్పిదాలు చేసినప్పటికీ 35 విన్నర్స్ కొట్టాడు. 4 ఏస్‌లు సంధించిన ష్వార్జ్‌మన్... 37 అనవసర తప్పిదాలు చేశాడు. అవతలివైపు నాదల్ జోరుతో కేవలం 26 విన్నర్సే కొట్టగలిగాడు. గతేడాది కూడా ఈ టోర్నీలో సెమీస్ చేరిన నాదల్ ఓవరాల్‌గా గ్రాండ్‌స్లామ్ ఈవెంట్లలో 33 సార్లు సెమీఫైనల్ చేరాడు. ప్రస్తుతం అతని కంటే ముందు వరుసలో ఫెదరర్ (45), నొవాక్ జొకోవిచ్ (36) మాత్రమే ఉన్నారు. ఇక ఈ టోర్నీలో టైటిల్ నాదల్ చేతికే అందే అవకాశాలున్నాయి. సెమీస్ బరిలో నిలిచిన ఇతర ఆటగాళ్లెవరూ స్పానియార్డ్ జోరు ముందు నిలబడలేరు. దీంతో ఏదో సంచలనం జరిగితే తప్ప... ఈ టోర్నీలో నాదల్ చాంపియన్‌షిప్‌ను ఎవరూ అడ్డుకోలేరని చెప్పొచ్చు.

42 ఏళ్ల తర్వాత ఓ ఇటాలియన్

మరో క్వార్టర్ ఫైనల్ పోరులో ఇటలీకి చెందిన 24వ సీడ్ మాటెయో బెరెటిని చెమటోడ్చి నెగ్గి సెమీస్ చేరాడు. మ్యాచ్ సాగే కొద్దీ పోటీ పెరిగిన ఈ పోరులో అతను 3-6, 6-3, 6-2, 3-6, 7-6 (7/5)తో ఫ్రాన్స్ ఆటగాడు, 13వ సీడ్ గేల్ మోన్‌ఫిల్స్‌పై విజయం సాధించాడు. సుమారు నాలుగు గంటల (3 గం. 57 ని.) పాటు ఐదు సెట్ల దాకా ఈ మ్యాచ్ సాగింది. ఈ విజయంతో 42 ఏళ్ల తర్వాత యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో సెమీస్ చేరిన తొలి ఇటాలియన్‌గా బెరెటిని ఘనతకెక్కాడు. 1977లో కొరాడో బరజుటి సెమీస్ చేరిన తర్వాత మరో ఇటలీ ఆటగాడెవరూ యూఎస్ ఓపెన్‌లో సెమీఫైనల్‌దాకా వెళ్లలేకపోయాడు. సెమీఫైనల్లో నాదల్‌తో బెరెటిని తలపడతాడు.

కెనడా టీనేజ్ అమ్మాయి బియాంక అండ్రిస్కూ సెమీఫైనల్లోకి ప్రవేశించింది. మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో 15వ సీడ్‌గా బరిలోకి దిగిన అండ్రిస్కూ 3-6, 6-2, 6-3తో బెల్జియంకు చెందిన ఎలైస్ మెర్టెన్స్‌ను ఓడించింది. తాజా ఫలితంతో దశాబ్దం తర్వాత యూఎస్ ఓపెన్‌లో సెమీస్ చేరిన టీనేజ్ క్రీడాకారిణిగా (19 ఏళ్లు) ఆమె ఘనతకెక్కింది. 2009లో వోజ్నియాకి (డెన్మార్క్) ఈ ఘనత సాధించింది.

స్మిత్ సూపర్ డబుల్

- **ద్విశతకంతో అదరగొట్టిన మాజీ కెప్టెన్**
- **రాణించిన పైన్, స్టార్క్; ఆసీస్ 497/8 డిక్లేర్డ్**

మాంచెస్టర్: యాషెస్ సిరీస్‌లో ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ స్టీవ్ స్మిత్ (319 బంతుల్లో 211; 24 ఫోర్లు, 2 సిక్స్‌లు)ను తక్కువ స్కోరుకే ఔట్ చేయడం ఇక ఇంగ్లండ్ బౌలర్ల తరం కాదేమో? ఔను మరి...! ప్రత్యర్థి బౌలర్లకు ఏమాత్రం లొంగని విధంగా ఆడుతున్నాడతను. తనంతట తాను వికెట్ ఇస్తే అదే గొప్పని వారు భావించేలా భీకర ఫామ్‌తో పరుగులు చేస్తున్నాడు. స్మిత్ అద్భుత ఆటతో డబుల్ సెంచరీ బాదడంతో ఇక్కడ జరుగుతున్న నాలుగో టెస్టులో ఆస్ట్రేలియా రెండో రోజు తొలి ఇన్నింగ్స్‌ను 497/8 వద్ద డిక్లేర్ చేసింది. ఓవర్‌నైట్ స్కోరు 170/3తో గురువారం ఆట కొనసాగించిన ఆసీస్... స్మిత్‌కు తోడు కెప్టెన్ టిమ్ పైన్ (127 బంతుల్లో 58; 8 ఫోర్లు), లోయరార్డర్‌లో మిచెల్ స్టార్క్ (58 బంతుల్లో 54 నాటౌట్; 7 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్ధ సెంచరీలు సాధించడంతో భారీ స్కోరు అందుకుంది. అంతకుముందు హెడ్ (19), వేడ్ (16) త్వరగానే వెనుదిరిగినా స్మిత్... పైన్‌తో ఆరో వికెట్‌కు 145 పరుగులు; 8వ వికెట్‌కు స్టార్క్‌తో కలిసి 51 పరుగులు జోడించి జట్టును నిలిపాడు. ఈ క్రమంలో 160 బంతుల్లో సెంచరీ పూర్తిచేసుకున్నాడు. 118 పరుగుల వద్ద స్పిన్నర్ లీచ్ బౌలింగ్‌లో స్లిప్‌లో స్టోక్స్‌కు క్యాచ్ ఇచ్చినా అది నోబాల్ కావడంతో అతడికి లైఫ్ లభించింది. దీనిని సద్వినియోగం చేసుకుంటూ కెరీర్‌లో మూడో ద్విశతకం (310 బంతుల్లో) సాధించాడు. అనంతరం సైతం సాధికారికంగా కనిపించిన అతడు... పార్ట్‌టైమ్ స్పిన్నర్ జో రూట్ బౌలింగ్‌లో రివర్స్ స్వీప్‌నకు యత్నించి ఔటయ్యాడు. చివర్లో స్టార్క్, లయన్ (26 బంతుల్లో 26; 4 ఫోర్లు) జోడీ ఇంగ్లండ్ బౌలర్లపై విరుచుకుపడింది. ముఖ్యంగా స్టార్క్ బౌండరీలు, సిక్స్‌లతో చెలరేగాడు. 49 బంతుల్లోనే వీరు 59 పరుగులు జోడించారు. ఆసీస్ చివరి 10 ఓవర్లలో 80పైగా పరుగులు చేయడం విశేషం. తర్వాత తొలి ఇన్నింగ్స్‌కు దిగిన ఇంగ్లండ్ రోజు ముగిసేసరికి ఓపెనర్ డెన్లీ (4) వికెట్ కోల్పోయి 23 పరుగులు చేసింది.

పుణే, ముంబై మ్యాచ్ ‘టై’

బెంగళూరు: ప్రొ కబడ్డీ లీగ్ ఏడో సీజన్‌లో మరాఠా యోధుల మధ్య జరిగిన మ్యాచ్ ‘టై’గా ముగిసింది. గురువారం జరిగిన మ్యాచ్‌లో నిర్ణీత సమయానికి పుణేరి పల్టన్, యు ముంబా జట్లు 33-33తో సమంగా నిలిచాయి. ముంబై రైడర్ అభిషేక్ 11 పాయింట్లతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. పుణే ఆల్‌రౌండర్ మంజీత్ సూపర్ ‘టెన్’తో మెరిశాడు. మొదటి అర్ధ భాగంలో 16-12తో వెనుకబడి ఉన్న పుణే రెండో అర్ధ భాగంలో పుంజుకుంది. ప్రత్యర్థిని రెండు సార్లు ఆలౌట్ చేసి మ్యాచ్‌ను ‘డ్రా’గా ముగించింది. నేడు జరిగే మ్యాచ్‌ల్లో పట్నా పైరేట్స్‌తో యూపీ యోధ; బెంగళూరు బుల్స్‌తో తెలుగు టైటాన్స్ తలపడతాయి.

స్విమ్మింగ్ కోచ్‌పై ‘రేప్’ ఆరోపణలు!

పోలీసు కేసు నమోదు

పనాజీ: గురుపూజోత్సవం రోజున దేశంలోని ప్రముఖ ఆటగాళ్లెందరో తమకు ఓనమాలు నేర్పిన శిక్షకులను స్మరించుకుంటున్న వేళ... ఒక క్రీడా గురువు ఆ బాధ్యతకు మచ్చ తెచ్చే పని చేశాడు. తన వద్ద శిక్షణ పొందుతున్న ఒక 15 ఏళ్ల అమ్మాయిని లైంగికంగా వేధించి ఛీ కొట్టించుకున్నాడు! గోవా రాజధాని పనాజీలో ఈ ఘటన జరిగింది. బెంగాల్‌కు చెందిన సురజిత్ గంగూలీ అనే స్విమ్మింగ్ కోచ్ ఈ దుర్మార్గానికి పాల్పడ్డాడు. రెండున్నరేళ్లుగా అతను పనాజీలో కోచ్‌గా వ్యవహరిస్తున్నాడు. బాధిత అమ్మాయి కూడా బెంగాల్‌కు చెందినదే. ఈ ఘటనకు సంబంధించినదిగా భావిస్తున్న ఒక వీడియో బయటకు రావడంతో గంగూలీ నిర్వాకం తెలిసింది. సదరు అమ్మాయి ఫిర్యాదుపై కోల్‌కతా పోలీసులు ముందుగా కేసు నమోదు చేసి దానిని గోవా పోలీసులకు బదిలీ చేశారు. సురజిత్‌పై వేర్వేరు సెక్షన్ల కింద నమోదైన కేసుల్లో రేప్ (376) కూడా ఉంది. ప్రస్తుతానికి సురజిత్ మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌కు వెళ్లినట్లుగా తెలిసింది. అతడిని వెతికేందుకు ప్రత్యేక బృందాన్ని పంపించారు. దీనిపై స్పందించిన కేంద్ర క్రీడా మంత్రి కిరణ్ రిజిజు నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

సౌరభ్ వర్మ ఓటమి

తైపీ: చైనీస్ తైపీ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-300 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్ పోరాటం ముగిసింది. టోర్నీలో మిగిలిన ఏకైక ఆటగాడు సౌరభ్ వర్మ కూడా రెండో రౌండ్‌లో నిష్క్రమించాడు. గురువారం జరిగిన మ్యాచ్‌లో అతను 12-21, 10-21తో ప్రపంచ రెండో ర్యాంకర్ చౌ తైన్ చెన్ (చైనీస్ తైపీ) చేతిలో చిత్తయ్యాడు. 2016లో ఇదే టోర్నీని గెలుచుకున్న సౌరభ్ గతంలో తైన్ చెన్‌పై ఆడిన రెండు సార్లూ గెలిచాడు. కానీ ఈ మ్యాచ్‌లో మాత్రం అతని ఆట పూర్తిగా గతి తప్పింది.

క్వార్టర్ ఫైనల్లో ప్రజ్నేశ్



జినన్ (చైనా): భారత యువ టెన్నిస్ స్టార్ ప్రజ్నేశ్ గుణేశ్వరన్ జినన్ ఓపెన్ టోర్నీలో క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లాడు. టాప్ సీడ్‌గా బరిలోకి దిగిన ప్రజ్నేశ్ గురువారం జరిగిన మూడో రౌండ్లో 6-4, 7-6 (7/3)తో తంగ్ లిన్ వు (చైనీస్ తైపీ)పై విజయం సాధించాడు. గంటా 34 నిమిషాల పాటు జరిగిన ఈ పోరులో ప్రజ్నేశ్‌కు 8 బ్రేక్ పాయింట్ అవకాశాలు రాగా కేవలం రెండుసార్లు మాత్రమే ప్రత్యర్థి సర్వీస్‌ను బ్రేక్ చేశాడు. క్వార్టర్ ఫైనల్లో భారత ఆటగాడు... జపాన్‌కు చెందిన ఎనిమిదో సీడ్ గో సొయిదాతో తలపడతాడు. డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో దివిజ్ శరణ్- మాథ్యూ ఎబ్డెన్ జోడి 6-1, 6-4తో పెద్జా స్టెన్-అకిరా సాంటిలన్ జంటపై గెలిచింది. మరో క్వార్టర్స్‌లో నాలుగో సీడ్ సాకేత్ మైనేని-జీవన్ నెడుం జెళియన్ ద్వయం 7-5, 6-2తో హిరొకి మొరియా-గొన్కులా ఒలివిరా జంటపై నెగ్గింది.

మిథాలీ స్థానంలో షెఫాలీ

భారత మహిళల జట్టులోకి 15 ఏళ్ల సంచలనం

న్యూ ఢిల్లీ: భారత మహిళల క్రికెట్ జట్టులో టీనేజీ బ్యాటింగ్ సంచలనం షెఫాలీ వర్మకు చోటు దక్కింది. హరియాణాకు చెందిన 15 ఏళ్ల షెఫాలీ... దక్షిణాఫ్రికాతో స్వదేశంలో జరుగనున్న ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లో తొలి మూడు మ్యాచ్‌లకు ఎంపికైంది. తాజాగా టి20 లకు రిటైర్మెంట్ ప్రకటించిన హైదరాబాదీ వెటరన్ మిథాలీ రాజ్ స్థానంలో ఆమెకు అవకాశం లభించింది. తెలుగమ్మాయి, పేసర్ అరుంధతిరెడ్డికి సైతం స్థానం దక్కింది. ఈ ఏడాది మొదట్లో జరిగిన బీసీసీఐ అండర్-19 టోర్నీలో విధ్వంసక ఆటతో 5 ఇన్నింగ్స్‌ల్లో 376 పరుగులు చేసి షెఫాలీ అందరి దృష్టిలో పడింది. మహిళల టి20 చాలెంజ్ టోర్నీలోనూ రాణించడంతో జాతీయ జట్టులోకి రావడం ఖాయమని తేలిపోయింది. దక్షిణాఫ్రికా సిరీస్‌కు జట్టు ఎంపికకు గురువారం సమావేశమైన సెలక్షన్ కమిటీ... వన్డేలకు మిథాలీ రాజ్, టి20లకు హర్మన్‌ప్రీత్ కౌర్‌లను సారథులుగా కొనసాగించింది. తొలి టి20 ఈ నెల 24న సూరత్‌లో జరుగనుంది.

రహ్మత్ షా శతకం

- **అఫ్గాన్ 271/5**
- **బంగ్లాదేశ్‌తో ఏకైక టెస్టు**

చిట్టగాంగ్: అఫ్గానిస్తాన్ బ్యాట్స్‌మన్ రహ్మత్ షా (187 బంతుల్లో 102; 10 ఫోర్లు, 2 సిక్స్‌లు) పేరు ఆ దేశ టెస్టు క్రికెట్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోనుంది. బంగ్లాదేశ్‌తో గురువారం ఇక్కడ ప్రారంభమైన ఏకైక టెస్టులో సెంచరీ బాదిన అతడు అఫ్గాన్ తరఫున ఈ ఘనత అందుకున్న తొలి క్రికెటర్‌గా చరిత్రకెక్కాడు. షాకు తోడు అస్గర్ అఫ్గాన్ (160 బంతుల్లో 88 బ్యాటింగ్; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించడంతో తొలి రోజు ఆట ముగిసేసరికి అఫ్గాన్ ఐదు వికెట్ల నష్టానికి 271 పరుగులు చేసింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన అఫ్గాన్... ఓపెనర్లు ఇబ్రహీం జద్రాన్ (21), ఇహ్సానుల్లా (9) వికెట్లను త్వరగానే కోల్పోయింది. లంచ్ సమయానికి నాలుగో నంబరు బ్యాట్స్‌మన్ హష్మతుల్లా షహీదీ (14) కూడా ఔట్ కావడంతో జట్టు 77/3తో నిలిచింది. ఈ దశలో షా, అస్గర్ నాలుగో వికెట్‌కు 120 పరుగులు జోడించి ఆదుకున్నారు. ఆ వెంటనే నబీ (0) వెనుదిరిగాడు. అస్గర్, వికెట్ కీపర్ అఫ్సర్ జజాయ్ (90 బంతుల్లో 35 బ్యాటింగ్; 4 ఫోర్లు, సిక్స్) ఆరో వికెట్‌కు అబేధ్యంగా 74 పరుగులు జోడించి రోజును ముగించారు. స్పిన్నర్ల పైనే భరోసా ఉంచిన బంగ్లా ఈ మ్యాచ్‌కు ప్రధాన పేసర్లు లేకుండానే బరిలో దిగింది. ఆ జట్టు తరఫున 8 మంది బౌలింగ్ చేయడం గమనార్హం.

రషీద్... చిన్న వయసు టెస్టు కెప్టెన్

బంగ్లాతో టెస్టులో అఫ్గాన్‌కు నాయకత్వం వహించడం ద్వారా మిస్టరీ స్పిన్నర్ రషీద్ ఖాన్ (20 ఏళ్ల 350 రోజులు) అతి చిన్న వయసు కెప్టెన్‌గా రికార్డు నెలకొల్పాడు. ఇప్పటివరకు జింబాబ్వేకు చెందిన తతెంద తైబు (20 ఏళ్ల 358 రోజులు- 2004లో శ్రీలంకపై) పేరిట ఉన్న రికార్డును రషీద్ సవరించాడు. 1962లో 21 ఏళ్ల 77 రోజుల వయసులో భారత్‌కు సారథ్యం వహించిన దివంగత మన్సూర్ అలీఖాన్ పటౌడీ... అతి చిన్న వయసు కెప్టెన్ల జాబితాలో మూడో స్థానంలో ఉన్నాడు.

epaper.sakshi.com

సాక్షి బిజినెస్
WWW.SAKSHIBUSINESS.COM
శుక్రవారం
6-9-2019

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు

సెన్సెక్స్	నిఫ్టీ
80 ▼	3 ▲
36,644	10,847

మరిన్ని వార్తలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం... www.sakshibusiness.com చూడండి

విదేశీ సూచీలు (తొలి రెండు రాత్రి 11.30కి)

నాస్‌డాక్	8,103	▲ 126
డోజోన్స్	26,755	▲ 399
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,271	▼ 40
డాక్స్	12,127	▲ 102
షాంఘై	2,986	▲ 28
నికాయ్	21,086	▲ 437

అమెరికా బ్రిటన్ జర్మనీ చైనా జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	71.15	72.80
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	86.55	89.65
€	యూరో	ఎస్‌బీఐ	77.91	80.81
¥	జపాన్ ఎన్ (100)	ఎస్‌బీఐ	66.22	68.74
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	48.06	50.23
S$	సింగపూర్ డాలర్	ఎస్‌బీఐ	51.15	52.91
SAR	సౌదీ రియాల్	ఫామెక్స్	18.37	19.97
UAE D	యూఏఈ దిర్హామ్	ఫామెక్స్	19.10	20.10
¥	చైనా యువాన్	ఫామెక్స్	9.43	10.69

జియో ఫైబర్ వచ్చేసింది..

దేశవ్యాప్తంగా హైస్పీడ్ బ్రాడ్‌బాండ్ సేవలు ప్రారంభం

- కనీస ఇంటర్నెట్ స్పీడ్ 100 ఎంబీపీఎస్; గరిష్టంగా 1 జీబీపీఎస్
- నెలవారీ చార్జీలు రూ.699 నుంచి రూ.8,499 వరకూ...
- ఉచితంగా సెట్‌టాప్ బాక్స్...
- 'వెల్‌కమ్ ఆఫర్' తో టీవీ, 4కే సెట్‌టాప్ బాక్స్ వంటి ప్రయోజనాలు

న్యూఢిల్లీ: 4జీ మొబైల్ సేవల్లో చౌక టారిఫ్‌లతో సంచలనాలు సృష్టించిన రిలయన్స్ జియో.. బ్రాడ్‌బాండ్ ఇంటర్నెట్‌లో మరో కొత్త సంచలనానికి తెరతీసింది. దేశీ నెట్ వినియోగదారులు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న జియో ఫైబర్ సేవలను దేశవ్యాప్తంగా 1,600 నగరాల్లో గురువారం ప్రారంభించింది. కనీసం 100 ఎంబీపీఎస్(మెగా బైట్స్ పర్ సెకన్) స్పీడు నుంచి గరిష్టంగా 1 జీబీపీఎస్(గిగాబైట్స్ పర్ సెకన్) స్పీడు వరకూ వివిధ రకాల ప్లాన్‌లను అందుబాటులోకి తెచ్చింది. అన్‌లిమిటెడ్ బ్రాండ్‌బాండ్‌తో పాటు దేశంలో ఎక్కడికైనా ఉచిత వాయిస్ కాలింగ్, టీవీ ద్వారా వీడియోకాలింగ్/కాన్ఫరెన్సింగ్ సదుపాయం వంటి అనేక సేవలను వినియోగదారులకు అందించనున్నట్లు కంపెనీ ప్రకటించింది. ప్రత్యర్థి బ్రాడ్‌బ్యాండ్ సంస్థలతో పోలిస్తే తమ బ్రాండ్ ప్లాన్ దాదాపు 30-45 శాతం చౌక అని జియో ఫైబర్ చెబుతోంది.

మొత్తం ఆరు రకాల ప్లాన్‌లు..

ఫైబర్ నెట్ సేవలకు మొత్తం ఆరు రకాల ప్లాన్‌లను రిలయన్స్ జియో ఆవిష్కరించింది. ఇందులో కనీస నెలవారీ చార్జీ(బ్రాండ్ ప్లాన్) రూ.699 (స్పీడ్ 100 ఎంబీపీఎస్) కాగా, గరిష్టంగా రూ.8,499 (టైటానియం ప్లాన్-స్పీడ్ 1 జీబీపీఎస్) చార్జీ చేయనుంది. ఇంకా సిల్వర్ ప్లాన్ అయితే నెలకు రూ.849 (100 ఎంబీపీఎస్ స్పీడ్); గోల్డ్ ప్లాన్‌కు రూ.1,299 (స్పీడ్ 250 ఎంబీపీఎస్); డైమండ్ ప్లాన్‌కు రూ.2,499 (స్పీడ్ 500 ఎంబీపీఎస్); ప్లాటినం ప్లాన్‌కు రూ.3,999 (స్పీడ్ 1 జీబీపీఎస్) చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. ఈ ఆరు ప్లాన్‌లపైనా అదనంగా 18 శాతం జీఎస్‌టీ వర్తిస్తుంది. ఏ ప్లాన్ తీసుకున్నా సేవలు పొందాలంటే ముందుగా (వన్‌టైమ్) రూ.2,500 చెల్లించాల్సి ఉంటుంది. ఇందులో రూ.1,500 సెక్యూరిటీ డిపాజిట్, రూ.1,000 నాన్-రిఫండబుల్ ఇన్‌స్టలేషన్ చార్జీల రూపంలో కంపెనీ వసూలు చేస్తుంది. కాగా, ఫెయిర్ యూసేజ్ పాలసీ(ఎఫ్‌యూపీ) కింద డౌన్‌లోడ్ పరిమితిని గనుక దాటితే నెట్ స్పీడ్ 1 ఎంబీపీఎస్‌కు తగ్గుతుంది. బ్రాంజ్ ప్లాన్‌లో డౌన్‌లోడ్ ఎఫ్‌యూపీ పరిమితి 100 జీబీ కాగా, అదనంగా మరో 50 జీబీ(ప్రారంభ ఆఫర్ కింద 6 నెలలు మాత్రమే ఇస్తారు) లభిస్తుంది. ఇక సిల్వర్ ప్లాన్‌లో డౌన్‌లోడ్ పరిమితి 200 జీబీ(మరో 200 జీబీ అదనం), గోల్డ్ ప్లాన్‌లో 500+250 జీబీ, డైమండ్ ప్లాన్‌లో 1250+250 జీబీ, ప్లాటినం ప్లాన్‌లో 2,500 జీబీ, టైటానియం ప్లాన్‌లో 5,000 జీబీ చొప్పున ఎఫ్‌యూపీ డౌన్‌లోడ్ పరిమితి ఉంటుంది. ఇక ప్రారంభ ఆఫర్‌లో భాగంగా రూ.699 ప్లాన్ తీసుకున్నవారికి మూడు నెలల పాటు జియో సినిమా, జియో సావన్‌లు ఉచితంగా లభిస్తాయి. రూ.849 ప్లాన్‌కు మూడు నెలలు వీడియో ఎంటర్‌టైన్‌మెంట్ యాప్స్ వాడుకోవచ్చు. హోమ్ నెట్‌వర్కింగ్, వీఆర్, వీడియో కంటెంట్ సేవల కోసం, అదేవిధంగా టీవీ వీడియో కాలింగ్, కాన్ఫరెన్సింగ్ కోరుకునే యూజర్లు తగిన పరికరాలను(డివైజెస్) కొనుగోలు చేయాల్సి ఉంటుందని కంపెనీ వివరించింది. ప్రస్తుతం దేశంలో ఫిక్స్‌డ్ లైన్ బ్రాడ్‌బాండ్ వేగం సగటున 25 ఎంబీపీఎస్‌గా ఉంది. అత్యంత అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థ అయిన అమెరికాలో కూడా సగటు వేగం 90 ఎంబీపీఎస్. అయితే, జియో ఫైబర్ ప్రారంభ నెట్ స్పీడ్ 100 ఎంబీపీఎస్ నుంచి ప్రారంభమై 1 జీబీపీఎస్ వరకూ ఉంటుంది. తద్వారా ప్రపంచంలోనే టాప్-5 బ్రాడ్‌బాండ్ వినియోగ దేశాల్లో ఒకటిగా భారత్ నిలుస్తుంది₹ అని జియో ఫైబర్ ఒక ప్రకటలో పేర్కొంది. ప్రస్తుతం దేశంలో ఫిక్స్‌డ్ లైన్ బ్రాడ్‌బాండ్ సేవల విభాగంలో 90.05 లక్షల కస్టమర్లతో ప్రభుత్వ రంగ బీఎస్ఎన్ఎల్ అగ్రస్థానంలో ఉంది. 24 లక్షల మంది కస్టమర్లతో భారతీ ఎయిర్‌టెల్ రెండో స్థానంలో కొనసాగుతోంది. ఇక ఆర్టియా కన్వర్జెన్స్ టెక్నాలజీస్(యాక్ట్ ఫైబర్-14.5 లక్షల కస్టమర్లు), రిలయన్స్ జియో అనుబంధ సంస్థ హాత్‌వే కేబుల్ అండ్ డేటాకామ్(8.4 లక్షల కస్టమర్లు), ఎంటీఎన్ఎల్(7.4 లక్షల కస్టమర్లు) తర్వాత స్థానాల్లో ఉన్నాయి.

వెల్‌కమ్ ఆఫర్‌తో ఉచితంగా టీవీ...

ఫైబర్ నెట్ సేవల కోసం వార్షిక చందా ఒకేసారి చెల్లించే వారికి వెల్‌కమ్ ఆఫర్‌ను కూడా జియో ప్రకటించింది. ఇందులో అన్‌లిమిటెడ్ వాయిస్, డేటాతో పాటు జియో హోమ్ గేట్‌వే(సెక్యూరిటీ సేవలు-విలువ దాదాపు రూ.5,000), 4కే సెట్‌టాప్ బాక్స్(విలువ సుమారు రూ.6,400) లభిస్తుంది. ఇక గోల్డ్, అంతకుమించిన ప్లాన్‌లను వెల్‌కమ్ ఆఫర్‌లో వార్షికంగా సబ్‌స్క్రయిబ్ చేస్తే 4కే టీవీ కూడా ఉచితంగా లభిస్తుంది. ఇంకా ఓటీటీ(ఓవర్‌ది టాప్ వీడియో స్ట్రీమింగ్ సేలు) యాప్స్ ద్వారా నచ్చిన ఎంటర్‌టైన్‌మెంట్ ప్రోగ్రామ్స్‌ను చూసే అవకాశం కూడా ఉంటుంది.

జియో ఫైబర్‌లో సేవలు ఇవీ..

- అల్ట్రాహైస్పీడ్ బ్రాడ్ బ్యాండ్ (1 జీబీపీఎస్ వరకూ)
- ఉచిత వాయిస్ కాలింగ్(దేశీయంగా), కాన్ఫరెన్సింగ్, ఇంటర్నేషనల్ కాలింగ్
- టీవీ వీడియో కాలింగ్/కాన్ఫరెన్సింగ్
- ఎంటర్‌టైన్‌మెంట్ ఓటీటీ యాప్స్
- గేమింగ్
- హోమ్ నెట్‌వర్కింగ్ (ఇంటా, బయటా కూడా కంటెంట్ షేరింగ్)
- డివైస్ సెక్యూరిటీ(నార్టన్ యాంటీవైరస్)
- వర్చువల్ రియాలిటీ(వీఆర్) హెడ్‌సెట్ వినియోగానికి అనుకూలం (థియేటర్‌లో చూసిన అనుభూతి)
- ప్రీమియం కంటెంట్ (ఫస్ట్‌డే ఫస్ట్ షో సినిమాలు, స్పెషల్ స్పోర్ట్స్ కంటెంట్)

సేవలు పొందడం ఇలా...

ఫైబర్ నెట్ కనెక్షన్ తీసుకోవాలంటే ముందుగా www.jio.com వెబ్‌సైట్ ద్వారా లేదా మైజియో యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని సంబంధిత వివరాలన్నీ ఇచ్చి రిజిస్టర్ చేసుకోవాలి. కస్టమర్ ఇచ్చిన అడ్రస్ పరిధిలో జియో ఫైబర్ అందుబాటులో ఉంటే.. సర్వీస్ ప్రతినిధులు సంప్రదించి చర్యలు తీసుకుంటారు.

విప్లవాత్మకమైన సేవలు...

రిలయన్స్ జియో ఫైబర్ కస్టమర్లకు అత్యద్భుతమైన బ్రాడ్‌బాండ్ ఇంటర్నెట్ సేవలను అందించాలన్న లక్ష్యంతో దీన్ని ప్రారంభించాం. బ్రాడ్‌బాండ్ సేవల్లో ఇది ఒక విప్లవాత్మకమైన ముందడుగు. మరిన్ని అధునాతన సేవలను వినియోగదారులకు అందించేందుకు ఎల్లవేళలా కృషిచేస్తూనే ఉంటాం. తద్వారా జియో ఫైబర్‌ను కొత్త శిఖరాలకు చేరుస్తాం.

– ఆకాశ్ అంబానీ,
రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ డైరెక్టర్

వాహన రంగాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం

- జీఎస్‌టీ తగ్గిస్తాం
- ఎగుమతి ప్రోత్సాహకాలు ఇస్తాం
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అభయం



న్యూఢిల్లీ: మందగమనం ధాటికి అమ్మకాల్లేక కుదేలైన వాహన రంగాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని ప్రభుత్వం భరోసానిచ్చింది. వాహన రంగాన్ని గట్టెక్కించడానికి తగిన ప్రయత్నాలు చేస్తామని కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అభయం ఇచ్చారు. పెట్రోల్, డీజిల్ వాహనాలపై ఎలాంటి నిషేధాలు విధించబోమని ఆయన స్పష్టం చేశారు. వాహనాలపై జీఎస్‌టీ తగ్గింపుపై ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో చర్చిస్తామని పేర్కొన్నారు. ఇక్కడ జరిగిన సియామ్(సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫాక్చరర్స్) వార్షిక సమావేశంలో మాట్లాడారు...

పెట్రోల్, డీజిల్ వాహనాలపై నిషేధం లేదు...

విద్యుత్తు వాహనాల బాట పట్టకపోతే, వాహన పరిశ్రమ మట్టిగొట్టుకుపోతుందని 2017లోనే హెచ్చరించిన నితిన్ గడ్కరీ, మందగమనం నేపథ్యంలో తన స్వరాన్ని తగ్గించారు. పెట్రోల్, డీజిల్ వాహనాలపై నిషేధం విధించాలన్న యోచనేదీ లేదని స్పష్టం చేశారు. వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి గాను ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రోత్సాహాన్నివ్వడమే కాకుండా, పెట్రోల్, డీజిల్ వాహనాలపై కొన్ని ఆంక్షలను కేంద్రం విధించగలదన్న వార్తలను ఆయన కొట్టిపడేశారు. వాహన కంపెనీలు సొంత ఫైనాన్స్ కంపెనీలు ఏర్పాటు చేసుకొని, అమ్మకాలు పెంచుకోవడానికి ప్రయత్నాలు చేయాలని సూచించారు.

ఎగుమతులకు ప్రోత్సాహకాలు...!

వాహన విక్రయాలు పెంచుకోవడానికి తగిన సాయం ఇప్పుడు వాహన పరిశ్రమకు అవసరమని, జీఎస్‌టీని కొంత కాలం పాటు తగ్గించినా, అది ఎంతో కొంత తోడ్పటుతుందని గడ్కరీ వివరించారు. ఎలక్ట్రిక్ వాహనాలపై జీఎస్‌టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించామని, హైబ్రిడ్ వాహనాలకు కూడా ఇది వర్తించేలా చూస్తామని తెలిపారు. ఈ విషయమై ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో చర్చిస్తామని పేర్కొన్నారు. పంచదార పరిశ్రమకు ఇచ్చినట్లే, వాహన ఎగుమతులకు ఎగుమతి ప్రోత్సాహకాలు ఇచ్చే విషయంపై కూడా ఆర్థిక మంత్రితో చర్చిస్తామని వివరించారు. రానున్న మూడు నెలల్లో రూ.5 లక్షల కోట్ల విలువైన 68 రోడ్డు ప్రాజెక్ట్‌లను ఇవ్వనున్నామని, ఫలితంగా వాణిజ్య వాహనాలకు డిమాండ్ పెరగగలదని చెప్పారు. ఈ ప్రాజెక్ట్‌లకు సంబంధించి ఇప్పటికే 80 శాతం భూ సమీకరణ జరిగిందని తెలిపారు. ఈ రోడ్డు ప్రాజెక్ట్‌లు పరోక్షంగా వాహన రంగానికి ప్రయోజనకరమని వివరించారు.

అనుకూల వాతావరణం !

వాహన కంపెనీలు ఎగుమతులపై దృష్టి పెట్టాలని సీఐఐకు అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న కోటక్ మహీంద్రా బ్యాంక్ ఎమ్‌డీ, సీఈఓ ఉదయ్ కోటక్ సూచించారు. దేశీయంగా మందగమనం నెలకొనడంతో ఎగుమతులు పెంచుకోవడం ద్వారా అదనపు విలువ పొందే ప్రయత్నాలు చేయాలని పేర్కొన్నారు. రూపాయి బలహీనపడుతుండటంతో ఎగుమతులకు మరింత అనుకూల వాతావరణం నెలకొన్నదని వివరించారు.

మరో పదిలక్షల ఉద్యోగాలు పోతాయ్...!

వాహన పరిశ్రమలో మందగమనం కారణంగా ఇప్పటికే వేలాది ఉద్యోగాలు పోయాయని సియామ్ ప్రెసిడెంట్ రాజన్ వధేరా పేర్కొన్నారు. మందగమనం ఇలాగే కొనసాగితే, మరో పది లక్షల ఉద్యోగాలు పోయే పరిస్థితి ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రాఫిట్ ప్లస్ | డైలీ

ఐటీఆర్‌లో బ్యాంకు వివరాలు మార్చాలనుకుంటున్నారా?

గడిచిన ఆర్థిక సంవత్సరానికి ఆదాయ పన్ను రిటర్నులు గడువు లోపు (ఆగస్ట్ 31) ఫైల్ చేశారా..? చేసిన వారు.. సంబంధిత ఐటీఆర్‌లో బ్యాంకు ఖాతా వివరాలు, కాంటాక్ట్ సమాచారం తదితర వివరాలను ఏవైనా మార్చాలనుకుంటే అందుకు అవకాశం ఉంది. ఇందుకోసం ఇన్‌కమ్‌ట్యాక్స్‌ఇండియా డాట్ జీవోవీ డాట్ ఇన్ వెబ్ పోర్టల్‌లో లాగిన్ అవ్వాలి. తర్వాత వెబ్‌సైట్‌లో ఎడమ చేతి పై భాగంలో మై అకౌంట్ ఆప్షన్ ఉంటుంది. అందులోకి వెళ్లి సర్వీస్ రిక్వెస్ట్‌ను క్లిక్ చేయాలి. అందులోనే రిక్వెస్ట్ టైప్‌ను క్లిక్ చేయాలి. న్యూ రిక్వెస్ట్ తర్వాత రిక్వెస్ట్ కేటగిరీ, చేంజ్ ఐటీఆర్ ఫామ్ పర్టిక్యులర్స్‌ను ఎంచుకోవాలి. ఆ తర్వాత సబ్‌మిట్ చేయాలి. మార్చిన వివరాల స్టేటస్ తెలుసుకునేందుకు మళ్లీ మై అకౌంట్ విభాగంలోనే పైన చెప్పుకున్నట్టుగానే రిక్వెస్ట్ టైప్, వ్యూ రిక్వెస్ట్, రిక్వెస్ట్ కేటగిరీ, చేంజ్ ఐటీఆర్ ఫామ్ పర్టిక్యులర్స్‌ను ఎంచుకోవాలి. అక్కడే ట్రాన్సాక్షన్ ఐడీని క్లిక్ చేస్తే స్టేటస్ తెలుస్తుంది.

ఆగస్ట్‌లో 10వేల ఉద్యోగాలకు నష్టం

వాణిజ్య యుద్ధంతో అమెరికాలో పరిస్థితి

వాషింగ్టన్: చైనాతో అమెరికా వాణిజ్య పోరు అగ్రదేశంలో ఉద్యోగాలకు గండి కొడుతోంది. ఆగస్ట్ నెలలో ఏకంగా 10,000కు పైగా ఉద్యోగులను కేవలం వాణిజ్య యుద్ధంతో ఎదుర్కొంటున్న ఇబ్బందుల కారణంగానే అమెరికన్ కంపెనీలు తొలగించుకోవాల్సి వచ్చినట్టు గ్రే అండ్ క్రిస్‌మస్ నివేదిక ఆధారంగా తెలుస్తోంది. అంతేకాదు 2009 ఆగస్ట్ తర్వాత... ఇంతగా ఉద్యోగుల తొలగింపు ఈ ఏడాది ఆగస్ట్‌లోనే జరిగినట్టు గ్రే అండ్ క్రిస్‌మస్ సంస్థ అంటోంది. జూలైతో పోలిస్తే ఈ ఏడాది ఆగస్ట్‌లో ఉగ్యోగాల కోత 38% పెరిగింది. మొత్తం మీద 53,480 మందిని పేరోల్స్ నుంచి తొలగించాయి. వాణిజ్య యుద్ధం, టారిఫ్‌ల ప్రభావం కంపెనీలపై చూపించడం ఆరంభమైందని గ్రే అండ్ క్రిస్‌మస్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ యాండ్రూ చాలెంజర్ పేర్కొన్నారు. ఉత్పత్తులు, సేవలకు డిమాండ్ తగ్గడంతో ఉద్యోగులను తగ్గించుకునే పనిలో ఉన్నాయని చెప్పారు.

జేఎస్‌డబ్ల్యూ స్టీల్ చేతికి భూషణ్ పవర్ అండ్ స్టీల్

రూ.19,700 కోట్ల బిడ్‌కు ఎన్‌సీఎల్‌టీ ఆమోదం

న్యూఢిల్లీ: సజ్జన్ జిందాల్‌కు చెందిన జెఎస్‌డబ్ల్యూ స్టీల్ రూ.19,700 కోట్లతో భూషణ్ పవర్ అండ్ స్టీల్ కొనుగోలుకు వేసిన బిడ్‌ను జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) ఆమోదం తెలిపింది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు రూ.47,158 కోట్ల మేర భూషణ్ పవర్ అండ్ స్టీల్ చెల్లించాల్సి ఉంది. ఈ బకాయిలు రాకపోవడంతో రుణాలిచ్చిన సంస్థలు కమిటీగా ఏర్పడి ఎన్‌సీఎల్‌టీని ఆశ్రయించడం, ఆ తర్వాత బిడ్లను ఆహ్వానించడం జరిగింది. జేఎస్‌డబ్ల్యూ స్టీల్ వేసిన రూ.19,700 కోట్ల బిడ్‌కు పీఎన్‌బీ ఆధ్వర్యంలోని రుణదాతల కమిటీ ఆమోదం తెలపడంతో ఎన్‌సీఎల్‌టీ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో మొత్తం బకాయిల్లో రుణదాతలకు 41.03 శాతమే దక్కనుంది. ఇక భూషణ్ పవర్ అండ్ స్టీల్ పనితీరును మెరుగుపరిచేందుకు జేఎస్‌డబ్ల్యూ స్టీల్ రూ.7,200 కోట్ల వరకు పెట్టుబడులు పెట్టనుంది. రెండేళ్ల దివాలా పరిష్కార ప్రక్రియ సమయంలో భూషణ్ స్టీల్ ఆర్జించిన లాభాలను కూడా రుణాలిచ్చిన సంస్థలకే చెల్లించాలని ఎన్‌సీఎల్‌టీ తన ఆదేశాల్లో పేర్కొంది.

ఇక రిటైల్ లోనూ 59 నిమిషాల్లో...

- వ్యక్తిగత, గృహ రుణాలు ఇకపైమరింత సులభతరం
- త్వరలో ఆటో పరిశ్రమకు విస్తరణ
- ఇప్పటి వరకూ చిన్న పరిశ్రమలకే ఈ ప్రయోజనం

న్యూఢిల్లీ: 59 నిమిషాల్లో ప్రభుత్వ రంగ బ్యాంకుల (పీఎస్‌బీ) రుణాలు₹ పోర్టల్ సేవలు రిటైల్ రుణాలకూ విస్తరించడం జరిగింది. రిటైల్ రుణ లభ్యతకూ ఈ సేవలు అందుబాటులోకి వచ్చినట్లు అత్యున్నత స్థాయి వర్గాలు తెలిపాయి. గృహ, వ్యక్తిగత రుణ ప్రతిపాదనలకు ఈ పోర్టల్ ఇకపై అందుబాటులో ఉండనుంది. త్వరలో ఆటో రుణాలకు సంబంధించి కూడా అందుబాటులోకి వస్తుందని అధికార వర్గాలు తెలిపాయి. ఇప్పటి వరకూ ఈ సేవలు లఘు, చిన్న మధ్య తరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈ) మాత్రమే అందుబాటులో ఉంది. 2018 నవంబర్‌లో కేంద్రం ఈ పథకాన్ని ప్రారంభించింది. ఎంఎస్ఎంఈలకు కోటి రూపాయల వరకూ ఈ పోర్టల్ ద్వారా రుణం పొందే సౌలభ్యం ఉంది. ఆదాయపు పన్ను రిటర్న్స్ నుంచి బ్యాంక్ అకౌంట్ల వరకూ అందుబాటులోఉన్న పలు ఎలక్ట్రానిక్ డాక్యుమెంట్లను పరిశీలనలోకి తీసుకుని వచ్చే డేటా పాయింట్లను అత్యాధునిక ఆల్గోరిథమ్స్ ద్వారా విశ్లేషించి తక్షణ రుణ లభ్యత కల్పించడం ఈ పోర్టల్ ముఖ్య ఉద్దేశం. 2019 మార్చి 31వ తేదీ వరకూ అందిన గణాంకాల ప్రకారం- ఈ రుణాల కోసం 50,706 ప్రతిపాదనలు వచ్చాయి. వీటిలో 27,893 ప్రతిపాదనలకు ఆమోదముద్ర పడింది.

భారత ఈ-కామర్స్‌లోకి అలీబాబా

న్యూఢిల్లీ: చైనా దిగ్గజం అలీబాబా గ్రూప్ తాజాగా భారత ఈ-కామర్స్ వ్యాపార విభాగంలో ప్రవేశించాలని యోచిస్తోంది. అనుబంధ సంస్థ యూసీవెబ్ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలోనే వ్యాపార కార్యకలాపాలు ప్రారంభించాలని భావిస్తోంది. యూసీవెబ్ గ్లోబల్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ హుయాన్ యాంగ్ ఈ విషయాలు తెలిపారు. అయితే, ఈ-కామర్స్ విభాగంలోకి తమ ఎంట్రీతో పేటీఎంపై ఎలాంటి ప్రతికూల ప్రభావం ఉండబోదని ఆయన చెప్పారు. ఈ-కామర్స్ చాలా విస్తృతమైనదని, తమకు అనుకూల వ్యాపార భాగస్వాములతో.. తగిన ఉత్పత్తుల విభాగాలను ఎంచుకుంటామని, పేటీఎంతో పోటీ పడబోమని యాంగ్ చెప్పారు. ఆలీబాబా గ్రూప్‌నకు పేటీఎంలో 30.15 శాతం, మరో ఈ-కామర్స్ సంస్థ స్నాప్‌డీల్‌లో 3 శాతం వాటాలు ఉన్నాయి. యూసీవెబ్.. ఆన్‌లైన్లో సినిమాల విక్రయం కూడా ప్రారంభించే యోచనలో ఉన్నట్లు యాంగ్ చెప్పారు. యూసీవెబ్‌కు చెందిన యూసీ బ్రౌజర్ 2009 నుంచి భారత్‌లో అందుబాటులో ఉంది. యూసీవెబ్ వర్గాల ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా (చైనా మినహా) 110 మంది యూజర్లు ఈ బ్రౌజర్‌ను డౌన్‌లోడ్ చేసుకోగా, ఇందులో సగభాగం యూజర్లు భారత్ నుంచే ఉన్నారు.

కో వర్కింగ్... ఇపుడిదే కింగ్!!

- తక్కువ వ్యయానికే అద్దె కార్యాలయాలు
- వీటివైపే కంపెనీల మొగ్గు
- సేల్స్‌ఫోర్స్, ఒరాకిల్ వంటి దిగ్గజాలదీ ఇదే దారి
- ఇప్పటికే ఈ రంగంలో 300కు పైగా కంపెనీలు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: తక్కువ బడ్జెట్లో కంపెనీని ఏర్పాటు చేశారా? అయినప్పటికీ అన్ని సౌకర్యాలతో ట్రెండీ ఆఫీస్ కావాలా? మీలాంటి వారికి కో-వర్కింగ్ స్పేస్ చక్కని పరిష్కారం. స్టార్టప్స్ మాత్రమే కాదు, పెద్ద కంపెనీల కార్యకలాపాలకూ ఇవి చక్కని వేదికలుగా నిలుస్తున్నాయి. ఉద్యోగుల్లో 46 శాతం మిలీనియల్స్ కావడం.. వీరు టెక్ స్మార్ట్ ఆఫీసులను కోరుకుంటుండడంతో భారత్‌లో ఇప్పుడు కో-వర్కింగ్ స్పేస్ ట్రెండ్ ఊపందుకుంది. స్టార్టప్స్, చిన్న, మధ్యతరహా కంపెనీలు అందుబాటు ధరలో లభించే అద్దె కార్యాలయాల వైపు మొగ్గు చూపడం, అలాగే కార్పొరేట్ కంపెనీలు తమ కార్యకలాపాల విస్తరణకు వీటిని వేదికలుగా చేసుకుంటున్నాయి. భాగ్యనగరిలోనూ కో-వర్కింగ్ కల్చర్ ఊపందుకుంది. హైదరాబాద్‌లో దాదాపు 70 కంపెనీలు ఈ రంగంలో సేవలు అందిస్తున్నాయి.

గంటల వ్యవధి కోసం సైతం..

అందిస్తున్న సేవలు, కల్పిస్తున్న సౌకర్యాలను బట్టి చార్జీలు ఉంటాయి. సీటింగ్, కంప్యూటర్ సిస్టమ్స్, ఇంటర్నెట్, కెఫెటేరియా, జిమ్, లైబ్రరీ, ప్లే ఏరియా, గేమింగ్ జోన్, మీటింగ్ రూమ్స్, రిక్రియేషనల్ స్పేస్, కాంప్లిమెంటరీ టీ/కాఫీ, ప్రింటర్, టెక్నికల్ సపోర్ట్ వంటి హంగులనుబట్టి చార్జీలు ఆధారపడతాయి. గంటల వ్యవధి కోసం సైతం కో-వర్కింగ్ స్పేస్‌ను వాడుకోవచ్చు. రోజుకు రూ.500 చార్జీ చేస్తున్న కంపెనీలూ ఉన్నాయి. అలాగే నెలకు డెస్క్ వాడుకున్నందుకు కనీస చార్జీ రూ.5 వేలు ఉంటోంది. లీజుకు కార్యాలయాన్ని తీసుకోవడం, సౌకర్యాల కోసం ముందస్తు పెట్టుబడి పెట్టే అవసరం లేకపోవడం కంపెనీలకు కలిసి వచ్చే అంశం. పనిచేయడానికి సిద్ధంగా ఉన్న అద్దె కార్యాలయంలోకి ఎప్పుడైనా ఎంట్రీ, ఎగ్జిట్ అవొచ్చు. మైక్రోసాఫ్ట్, ఒరాకిల్, స్టార్ బక్స్, ఏటీఅండ్‌టీ వంటి దిగ్గజ సంస్థలూ కో-వర్కింగ్ స్పేస్ లొకేషన్లలో కార్యాలయాలను సాగిస్తుండడం విశేషం.

పోటీపడుతున్న కంపెనీలు..

వీవర్క్, 91స్ప్రింగ్‌బోర్డ్, గోహైవ్, గోవర్క్, ఆఫీస్, ఐస్ప్రింట్.. ఇలా దేశంలో 300లకుపైగా కంపెనీలు ఈ రంగంలో పోటీపడుతున్నాయి. విభిన్న సేవలతో క్లయింట్లను ఆకర్షించడమే కాదు, విస్తరణలోనూ నువ్వా నేనా అని అంటున్నాయి. చిన్న నగరాల్లోనూ అడుగుపెడుతున్నాయి. ఈ రంగంలో 2020 నాటికి రూ.2,800 కోట్ల పెట్టుబడులు రావొచ్చని మైహెచ్‌క్యూ అంచనా వేస్తోంది. అలాగే కో-వర్కింగ్ కేంద్రాల్లో వివిధ కంపెనీలకు చెందిన 1.3 కోట్ల మంది ఉద్యోగులు పనిచేస్తారని జోస్యం చెబుతోంది. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ ఎన్‌సీఆర్, కోల్‌కతా, ముంబై, పుణే నగరాల్లో వర్క్‌స్పేస్ ఆపరేటర్లు 2019లో 88 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో స్థలాన్ని లీజుకు తీసుకుంటారని ప్రాపర్టీ కన్సల్టెంట్ కొలియర్స్ చెబుతోంది. అందుబాటులో ఉన్న ఆఫీస్ స్పేస్‌లో వర్క్‌స్పేస్ కంపెనీలు తీసుకునే లీజు స్థలం 18-20 శాతముంటుందట. 2018లో ఇది 14 శాతం వాటాతో 68 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం కైవసం చేసుకున్నాయి. సంప్రదాయ లీజు విధానంతో పోలిస్తే రెండేళ్లలో కో-వర్కింగ్ స్పేస్ వాటాయే అధికంగా ఉంటుందని ఐస్ప్రింట్ సీఈవో సుందరి పాటిబండ్ల సాక్షి బిజినెస్ బ్యూరోకు వెల్లడించారు.

కన్సాలిడేషన్ దిశగా..

ఈ రంగంలో కన్సాలిడేషన్ వచ్చే ఏడాది నుంచి జరుగుతుందని కొలియర్స్ అంటోంది. ఆర్థిక క్రమశిక్షణ కలిగిన పెద్ద కంపెనీలు ఈ రంగంలోని చిన్న కంపెనీలను కొనుగోలు చేస్తాయి. ఇప్పటికే ఇన్నోవ్-8ను జూలైలో ఓయో దక్కించుకుంది. కన్సాలిడేషన్‌తో విభిన్న ధరల శ్రేణిలో క్లయింట్లకు సేవలు అందించేందుకు పెద్ద సంస్థలకు వీలవుతుంది. ప్రస్తుతం ఈ రంగ కంపెనీల చేతుల్లో మొత్తం 1.7 కోట్ల చదరపు అడుగుల విస్తీర్ణంలో స్థలం ఉంది. కమర్షియల్ రియల్ ఎస్టేట్‌లో ఇది 3.5 శాతం. క్లయింట్ల నుంచి డిమాండ్ అంతకంతకూ పెరుగుతుండడంతో కంపెనీలు భారీ భవంతులను లీజుకు తీసుకుని వర్క్‌స్పేస్ సై

మిశ్రమంగా మార్కెట్

- ఆర్‌బీఐ ఆదేశాలతో బ్యాంక్ షేర్లలో అమ్మకాలు
- గడ్కరీ అభయంతో వాహన షేర్లలో కొనుగోళ్లు
- మిశ్రమంగా ముగిసిన మార్కెట్
- 80 పాయింట్లు నష్టపోయి 36,644కు సెన్సెక్స్
- 3 పాయింట్లు పెరిగి 10,848కు నిఫ్టీ

కొత్త రుణాలపై వడ్డీరేట్లను రెపోరేటు, ఎమ్‌సీఎల్‌ఆర్ వంటి ఏదోఒక ప్రామాణిక రేటుతో అనుసంధానించాలన్న ఆర్‌బీఐ ఆదేశాల కారణంగా బ్యాంక్ షేర్లలో అమ్మకాలు జరిగాయి. అమ్మకాల్లేక కుదేలైన వాహన రంగానికి తగిన తోడ్పాటునందిస్తామని కేంద్ర రవాణా మంత్రి నితిన్ గడ్కరీ అభయం ఇవ్వడంతో వాహన షేర్లలో జోరుగా కొనుగోళ్లు జరిగాయి. దీంతో గురువారం స్టాక్ మార్కెట్ మిశ్రమంగా ముగిసింది. ఆరంభంలోనే 174 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్ చివరకు 80 పాయింట్ల నష్టంతో 36,644 పాయింట్ల వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ 3 పాయింట్ల లాభంతో 10,848 పాయింట్ల వద్దకు చేరింది. డాలర్‌తో రూపాయి మారకం 28 పైసలు పుంజుకొని 71.84కు చేరడంతో ఐటీ షేర్లు నష్టపోయాయి. ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ వీక్లీ ఆప్షన్ల ముగింపు రోజు కావడంతో సెన్సెక్స్, నిఫ్టీలు తీవ్రమైన హెచ్చుతగ్గులకు లోనయ్యాయి.

357 పాయింట్ల రేంజ్‌లో సెన్సెక్స్: ఆర్‌బీఐ తాజా ఆదేశాల కారణంగా గృహ, వాహన, ఎమ్‌ఎస్‌ఎమ్‌ఈలపై వడ్డీరేట్లు తగ్గుతాయని, దీంతో బ్యాంక్ షేర్లలో అమ్మకాలు జరిగాయని ఈక్విటీ టెక్నికల్ రీసెర్చ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ చౌహాన్ చెప్పారు. హాంగ్‌కాంగ్‌లో అలజడులకు కారణమైన వివాదస్పద బిల్లును అక్కడి ప్రభుత్వం వెనక్కి తీసుకోవడం, వచ్చే నెలలో చర్చలు జరపడానికి అమెరికా–చైనాలు అంగీకరించడం ప్రపంచ మార్కెట్లకు ఊరటనిచ్చాయి. ఈ జోష్‌తో సెన్సెక్స్ 174 పాయింట్ల మేర లాభపడింది. అయితే వృద్ధి అంచనాలను రేటింగ్ సంస్థ, క్రిసిల్ తగ్గించడం ప్రతికూలత చూపింది, దీంతో ఈ లాభాలు ఆవిరయ్యాయి. మధ్యాహ్నం తర్వాత సెన్సెక్స్183 పాయింట్ల మేర నష్టపోయింది. రోజంతా 357 పాయింటల రేంజ్‌లో కదలాడింది. ఆసియా, యూరప్ మార్కెట్లు మిశ్రమంగా ముగిశాయి.

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్‌ఈ	1,735
ఎన్‌ఎస్‌ఈ	29,090
ఎన్‌ఎస్‌ఈ (డెరివేటివ్స్)	26,49,218
ఎఫ్‌ఐఐ	-561
డీఐఐ	699

వాహన షేర్ల స్పీడ్....

అమ్మకాల్లేక అల్లాడుతున్న వాహన రంగాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అభయం ఇవ్వడంతో వాహన షేర్లు పరుగులు పెట్టాయి. వాహనాలపై జీఎస్‌టీ తగ్గింపు విషయమై ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో చర్చిస్తామని గడ్కరీ తెలిపారు. పెట్రోల్, డీజిల్ వాహనాలపై నిషేధం విధించే ఆలోచనేదీ లేదని స్పష్టం చేశారు. దీంతో కాలుష్యం తగ్గించడానికి గాను ఎలక్ట్రిక్ వాహనాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న కేంద్రం పెట్రోల్, డీజిల్ వాహనాలపై ఆంక్షలు విధించగలదన్న అంశంపై స్పష్టత వచ్చింది. దీంతో వాహన రంగ షేర్లు జోరుగా పెరిగాయి. టాటా మోటార్స్ 8 శాతం, ఎక్సైడ్ ఇండస్ట్రీస్2.8 శాతం, భారత్ ఫోర్జ్2.8 శాతం, మదర్సన్ సుమి సిస్టమ్స్ 2.6%, మారుతీ సుజుకీ 2.4%, మహీంద్రా అండ్ మహీంద్రా 2.2%, బజాజ్ ఆటో 1.6%, హీరో మోటోకార్ప్ 1.5%, టీవీఎస్ మోటార్ కంపెనీ 1.4%, అశోక్ లేలాండ్ 1%, ఐషర్ మోటార్స్ 0.7%చొప్పున లాభపడ్డాయి.

నిఫ్టి 50

టాప్ 10 గెయినర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
TATAMOTORS	118.35	8.08
COALINDIA	195.45	7.3
ONGC	125.3	5.29
BPCL	380	4.52
YESBANK	61.8	3.95
IOC	124.45	3.41
DRREDDY	2,684.95	3.16
NTPC	123.2	3.14
GAIL	131	2.91
MARUTI	5,977.40	2.52

టాప్ 10 లూజర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
HDFC	2,041.00	-2.81
IBULHSGFIN	448	-2.25
ICICIBANK	388.6	-2.24
TCS	2,215.95	-1.31
KOTAKBANK	1,409.00	-1.22
ASIANPAINT	1,516.60	-1.21
TECHM	695	-1.17
HCLTECH	1,114.55	-0.99
HINDUNILVR	1,830.00	-0.9
INDUSINDBK	1,307.00	-0.8

కెన్‌ఫిన్ హోమ్స్, బజాజ్ అలయెంజ్ ఒప్పందం

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ప్రైవేట్ సాధారణ బీమా సంస్థ బజాజ్ అలయెంజ్.. హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ కెన్‌ఫిన్ హోమ్స్‌తో ఒప్పందం చేసుకుంది. కెన్‌ఫిన్‌లో గృహ రుణాలు తీసుకున్న కస్టమర్లకు బజాజ్ అలయెంజ్ బీమా పాలసీలను విక్రయిస్తుంది. 196 ఔట్‌లెట్లలో ఆరోగ్య, జీవిత, గృహ, మోటర్, ట్రావెల్ బీమాలు అందుబాటులో ఉంటాయని బజాజ్ అలయెంజ్ ఎండీ అండ్ సీఈఓ తపన్ సింఘల్ తెలిపారు. గృహ రుణాలతో పాటూ ఇతర బీమా పాలసీలను కూడా తీసుకునే వెసలుబాటు ఉంటుందని కెన్‌ఫిన్ డీఎండీ ఎం భందివాడ్ తెలిపారు.

లారస్‌కు గ్లోబల్ ఫండ్ అనుమతి

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఔషధ తయారీ కంపెనీ లారస్ ల్యాబ్స్‌కు చెందిన యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రీడియెంట్స్ 1, 3 యూనిట్స్‌కు యూఎస్‌ఎఫ్‌డీఏ ఎస్టాబ్లిష్‌మెంట్ ఇన్‌స్పెక్షన్ రిపోర్ట్ జారీ చేసింది. ఏపీలోని విశాఖపట్నం వద్ద ఉన్న ఈ రెండు యూనిట్లను ఎఫ్‌డీఏ బృందం జూన్ నెలలో తనిఖీ చేపట్టింది. గ్లోబల్ ఫండ్ ఎక్స్‌పర్ట్ రివ్యూ ప్యానెల్ అనుమతి సైతం దక్కించుకున్నట్టు కంపెనీ వెల్లడించింది. గ్లోబల్ ఫండ్ నిధులు సమకూరుస్తున్న ప్రాజెక్టులకు ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్‌లో టీఎల్‌ఈ 400 అనే ఔషధాన్ని సరఫరా చేస్తారు. యాంటీ రెట్రో వైరల్ థెరపీ విభాగంలో ఈ ఔషధం సరఫరాకై గోబల్ ఫండ్ ఆమోదం లభించిన మూడు కంపెనీల్లో లారస్ ఒకటి. హెచ్‌ఐవీ/ఎయిడ్స్ చికిత్సకు ఈ మందును వాడతారు.

కొత్త వాహన చట్టంతో ఆన్‌లైన్ పాలసీలకు ఊతం

న్యూఢిల్లీ: ట్రాఫిక్ ఉల్లంఘనులపై జరిమానాలను రెట్టింపు చేస్తూ సెప్టెంబర్ 1 నుంచి కొత్త చట్టం అమల్లోకి రావడంతో... ఆన్‌లైన్‌లో వాహన బీమా పాలసీల విక్రయం గణనీయంగా పెరిగింది. ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాల బీమా పాలసీల విక్రయం రెట్టింపై నట్లు పాలసీబజార్ వివరించింది. 'కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చిన తర్వాత రోజూ 30,000 పైచిలుకు వాహన బీమా పాలసీలను విక్రయిస్తున్నాం. రోజువారీగా చూస్తే ఇది గతంతో పోలిస్తే రెట్టింపు స్థాయి' అని చీఫ్ బిజినెస్ ఆఫీసర్ (జనరల్ ఇన్సూరెన్స్ విభాగం) తరుణ్ మాథుర్ తెలిపారు. ఇందులో సింహభాగం వాటా పాత పాలసీల రెన్యువల్స్‌దే ఉంటోందని ఆయన పేర్కొన్నారు. భారీ జరిమానాలపై వినియోగదారుల్లో అవగాహన పెరుగుతున్నట్లు తాజాగా పాలసీల అమ్మకాల వృద్ధి తెలియజేస్తోందని ఆయన పేర్కొన్నారు.

లెనోవో నుంచి మూడు కొత్త స్మార్ట్‌ఫోన్లు • రూ.7,999-33,999 రేంజ్‌లో ధరలు

న్యూఢిల్లీ: చైనా టెక్నాలజీ దిగ్గజం లెనోవో కంపెనీ మూడు స్మార్ట్‌ఫోన్లను భారత మార్కెట్లోకి తెచ్చింది. లెనోవో ఏ6నోట్, లెనోవో కే10 నోట్, లెనోవో జడ్6 ప్రాలను అందుబాటులోకి తెచ్చా మని లెనోవో ఇండియా తెలిపింది. ఏ6 నోట్ ధర రూ.7,999 అని లెనోవో ఇండియా ఎమ్‌డీ ప్రశాంత్ మణి చెప్పారు. కే10 నోట్‌లో 4జీబీ ర్యామ్, 64 జీబీ ఇంటర్నల్ మెమొరీ ఫోన్ ధర రూ.13,999 అని, 6 జీబీ ర్యామ్, 128 జీబీ ఇంటర్నల్ స్టోరేజ్ ఫోన్ ధర రూ.15,999 అని పేర్కొన్నారు. ఇక జడ్6 ప్రాలో 8 జీబీ, 128 జీబీ స్టోరేజ్ వేరియంట్ ధర రూ.33,999 అని వివరించారు.

5–7% వృద్ధి: ఈ ఆర్థిక సంవత్సరం రెండో అర్ధభాగంలో స్మార్ట్‌ఫోన్ అమ్మకాలు 5–7%రేంజ్‌లో పెరగగలవని అంచనాలున్నాయని ఎమ్‌డీ ప్రశాంత్ మణి చెప్పారు. కాంట్రాక్ట్ మాన్యుఫాక్చరింగ్ ద్వారా భారత్‌లో మొబైల్ ఫోన్ల తయారీ చేపట్టామని, భారత్ నుంచి ఎగుమతులూ మొదలు పెట్టామని తెలిపారు.

28 శాతం పెరిగిన ఎఫ్‌డీఐలు

- ఈ క్యూ1లో 1,633 కోట్ల డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు
- సేవల రంగంలో అత్యధికం
- ప్రభుత్వ గణాంకాలు వెల్లడి

న్యూఢిల్లీ: భారత్‌కు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు(ఎఫ్‌డీఐ) పెరుగుతున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసిక కాలంలో ఎఫ్‌డీఐలు 28 శాతం వృద్ధి చెందాయని ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి. మౌలిక రంగంలో జోరు ద్వారా వృద్ధి జోష్‌నందుకోవడానికి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు కీలకం. ఎఫ్‌డీఐల జోరు పెంచడానికి ఇటీవలనే ప్రభుత్వం కొన్ని సానుకూల నిర్ణయాలు తీసుకుంది. సింగిల్ బ్రాండ్ రిటైల్ ట్రేడింగ్, కోల్ మైనింగ్, కాంట్రాక్ట్ మాన్యుఫాక్చరింగ్ రంగాల్లో ఎఫ్‌డీఐల నిబంధనలను సరళీకరించింది. ప్రభుత్వం వెల్లడించిన గణాంకాల ప్రకారం...,

- గత క్యూ1లో 1,275 కోట్ల డాలర్లుగా ఉన్న ఎఫ్‌డీఐలు ఈ క్యూ1లో 1,633 కోట్లకు పెరిగాయి.
- సేవల రంగంలో అత్యధికంగా ఎఫ్‌డీఐలు వచ్చాయి. ఈ క్యూ1లో ఈ రంగంలో 280 కోట్ల డాలర్ల ఎఫ్‌డీఐలు వచ్చాయి.
- సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ రంగంలో 224 కోట్ల డాలర్లు, ట్రేడింగ్ విభాగంలో 113 కోట్ల డాలర్ల పెట్టుబడులు వచ్చాయి.
- మన దేశానికి సింగపూర్ నుంచి అత్యధికంగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వచ్చాయి.

కార్పొ బ్రీఫ్స్...

యూరో కిడ్స్‌లో కేకేఆర్‌కు మెజారిటీ వాటా

యూరో కిడ్స్‌లో ప్రైవేటు ఈక్విటీ సంస్థ కేకే ఆర్ మెజారిటీ వాటాలను ప్రస్తుత ఇన్వెస్టర్లు అయిన గాజా క్యాపిటల్ తదితర సంస్థల నుంచి కైవసం చేసుకుంది. ప్రీ స్కూళ్లు, స్కూళ్లను యూరో కిడ్స్ నిర్వహిస్తోంది. యూరోకిడ్స్, యూరోకిడ్స్ డేకేర్, కంగారూ కిడ్స్, యూరో స్కూల్, బిల్లబాంగ్ ఇంటర్నేషనల్ పేరిట యూరోకిడ్స్ విద్యా సంస్థలను కలిగి ఉంది. 1,115 ప్రీ స్కూళ్లతోపాటు కే–12 స్కూళ్లు 35 వరకు ఉన్నాయి. ప్రస్తుత యాజమాన్యమే ఇకముందు కూడా కొనసాగుతుందని సంస్థ స్పష్టం చేసింది.

ఎస్‌బీఐతో కలసి ఈసీఎల్ ఫైనాన్స్ ఎంఎస్‌ఎంఈ రుణాలు

ఎడెల్‌వీజ్ ఫైనాన్షియల్ సర్వీసెస్‌కు చెందిన ఈసీఎల్ ఫైనాన్స్ ప్రభుత్వరంగ ఎస్‌బీఐతో ఒప్పందం చేసుకుంది. తద్వారా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలకు (ఎంఎస్‌ఎంఈ) రుణాలను ఇవ్వనున్నట్లు ఈసీఎల్ ఫైనాన్స్ తెలిపింది.

సిండికేట్ బ్యాంకులో ఎస్‌బీఐ లైఫ్ ఉత్పత్తులు

సిండికేట్ బ్యాంకు, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేట్ ఒప్పందం కుదుర్చుకున్నాయి. దేశ వ్యాప్తంగా 4,000కు పైగా ఉన్న సిండికేట్ బ్యాంకు శాఖల్లో ఇక మీదట ఎస్‌బీఐ లైఫ్‌కు చెందిన బీమా పాలసీల విక్రయాలు జరుగుతాయి.

స్టాండర్డ్ చార్టర్‌తో ఐసీఐసీఐ లాంబార్డ్ జట్టు

ప్రైవేటు సాధారణ బీమా వ్యాపార సంస్థ ఐసీఐసీఐ లాంబార్డ్, స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంకుతో ఒప్పందం చేసుకుంది. దీంతో స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంకు కస్టమర్లకు ఐసీఐసీఐ లాంబార్డ్ బీమా ఉత్పత్తులు అందుబాటులోకి వస్తాయి.

పవర్ గ్రిడ్ డివిడెండ్ @ రూ.4,358 కోట్లు

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ పవర్ గ్రిడ్ కార్పొరేషన్ కంపెనీ ప్రభుత్వానికి గత ఆర్థిక సంవత్సరానికి గాను రూ.699 కోట్ల తుది డివిడెండ్‌ను చెల్లించింది. ఈ మేరకు ఆర్‌టీజీఎస్ అడ్వైస్‌ను విద్యుత్తు శాఖ మంత్రి ఆర్.కె. సింగ్‌కు కంపెనీ సీఎమ్‌డీ కె. శ్రీకాంత్‌రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్తు శాఖ కార్యదర్శి సుభాష్ చంద్ర గార్గ్ కూడా పాల్గొన్నారని పవర్ గ్రిడ్‌కార్పొరేషన్ తెలిపింది. కాగా గత ఆర్థిక సంవత్సరానికి గాను మధ్యంతర డివిడెండ్‌గా రూ.1,630 కోట్లను గతంలో చెల్లించామని పేర్కొంది. మొత్తం మీద గత ఆర్థిక సంవత్సరానికి రూ.3,050 కోట్ల మధ్యంతర డివిడెండ్‌ను, రూ.1,308 కోట్ల తుది డివిడెండ్‌ను, మొత్తం రూ.4,358 కోట్ల డివిడెండ్‌ను చెల్లించామని పవర్ గ్రిడ్ వెల్లడించింది. గత ఆర్థిక సంవత్సరంలో ఆర్జించిన రూ.9,939 కోట్ల నికర లాభంలో ఈ డివిడెండ్ మొత్తం 44 శాతానికి సమానమని పేర్కొంది.

ఎస్‌బీఐతో ఈఎస్‌ఐసీ అవగాహన

బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ)తో ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఈఎస్‌ఐసీ) ఒక అవగాహన కుదుర్చుకుంది. ఈఎస్‌ఐసీ లబ్ధిదారులు, ఇతర చెల్లింపుదారుల అకౌంట్లకు ప్రత్యేక్షంగా బ్యాంక్ నుంచి ఎలక్ట్రానిక్ చెల్లింపులు ఈ అవగాహన లక్ష్యం. మ్యాన్యువల్‌తో ఇక ఏ మాత్రం సంబంధంలేని ఈ ప్రక్రియ వల్ల చెల్లింపుల్లో జాప్యం, తప్పుల వంటి వాటికి అవకాశం ఉండదని, ఈఎస్‌ఐసీ వాటాదారులు అందరికీ కొత్త వ్యవస్థ ప్రయోజనం చేకూర్చుతుందని ఒక ప్రకటన తెలిపింది.

ఆఫీసు సమయంలోనే ఆన్‌లైన్లో!!

స్మార్ట్‌ఫోన్లు వచ్చాక ఇంటర్నెట్లో విహరించడం సులువు అయింది. భారతీయుల్లో అత్యధికులు ఆఫీసు సమయంలోనే.. అంటే ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య ఆన్‌లైన్ కంటెంట్‌ను ఎక్కువగా ఆస్వాదిస్తున్నారని కేపీ ఎంజీ, ఇరోస్ నౌ సంయుక్తంగా నిర్వహించిన సర్వేలో తేలింది. ఆన్‌లైన్ వీడియో ప్లాట్‌ఫామ్స్‌పై సగటున రోజుకు 70 నిముషాలకుపైగా సమయం వెచ్చిస్తున్నారట. హైదరాబాద్ సహా 16 నగరాల్లో చేపట్టిన ఈ సర్వేలో 1,458 మంది ఓవర్ ద టాప్ యూజర్లు పాల్గొన్నారు. వీరిలో 87 శాతం మంది ఆన్‌లైన్ కంటెంట్‌ను తమ ఫోన్లలోనే వినియోగిస్తున్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 6 మధ్య వీడియోలు, చిత్రాలను చూస్తున్నవారు 28 శాతం మంది ఉన్నారు. వీరు మూవీస్‌నే ఎక్కువగా వీక్షిస్తున్నారు. ఒరిజినల్, కొత్త కంటెంట్‌ను ఆస్వాదించేందుకే ఇష్టపడుతున్నారు.

బులియన్ రూ.లలో

ముంబై		
బంగారం (24 క్యారెట్లు)	40,110	▲ 310
బంగారం (22 క్యారెట్లు)	38,200	▲ 300
వెండి (కిలో)	54,800	0
చెన్నై		
బంగారం (24 క్యారెట్లు)	39,280	0
బంగారం (22 క్యారెట్లు)	37,410	0
వెండి (కిలో)	54,800	0
హైదరాబాద్		
బంగారం (24 క్యారెట్లు)	39,280	0
బంగారం (22 క్యారెట్లు)	37,410	0
వెండి (కిలో)	54,800	0
ప్రొద్దుటూరు		
బంగారం (24 క్యారెట్లు)	38,700	0
బంగారం (22 క్యారెట్లు)	35,920	▲ 80
వెండి (కిలో)	51,000	0
విశాఖపట్నం		
బంగారం (24 క్యారెట్లు)	40,190	0
బంగారం (22 క్యారెట్లు)	37,380	0
వెండి (కిలో)	52,000	0
ఏపీ బులియన్ అసోసియేషన్		
బంగారం (24 క్యారెట్లు)	40,450	0
బంగారం (22 క్యారెట్లు)	37,410	0
వెండి (కిలో)	54,800	0

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

ముడిచమురు... (బ్యారల్)

నైమెక్స్ లైట్ స్వీట్	56.93 రాత్రి 11.30కు	$56.26 బుధవారం ముగింపు
బ్రెంట్	61.48 రాత్రి 11.30కు	$60.70 బుధవారం ముగింపు

కోడిగుడ్లు (హోల్‌సేల్ -నెక్/100కు రూ.లలో) 06-9-2019

విశాఖ	365-00
చిత్తూరు	343-00
వరంగల్	318-00
చెన్నై	350-00
ముంబై	370-00
విజయవాడ	342-00
నమక్కల్	344-00
గోదావరి	342-00
05-09-2019 ఫామ్ ధర...	
హైదరాబాద్	315-00
రిటైల్ (ఒక గుడ్డుకు)	3.75
బెంగళూరు	340-00
కోల్‌కత్త	377-00
ఢిల్లీ	340-00

ఎన్‌ఎస్‌ఈ నగదు విభాగంలో ట్రేడైన షేర్లు

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
ADANI PORT	366.55	364.35
ASIAN PAINT	1519.75	1535.15
AXIS BANK L	649.6	647.3
BAJAJ AUTO	2759.2	2735.7
BAJAJ FINSE	7001.05	7023.1
BAJAJ FINAN	3292.7	3250.25
BHARTI AIRT	347.7	345.7
BHARAT PETR	380.8	363.55
BRITANNIA I	2678.65	2635.45
CIPLA LTD	478.4	471.4
COAL INDIA	194.85	182.15
EICHER MOTO	15754.2	15642.4
GAIL (INDIA	130.95	127.3
GRASIM INDU	697.1	694.05
HCL TECHNOL	1111.95	1125.65
HDFC LTD	2044.15	2100.1
HDFC BANK L	2235.15	2247.75
HERO MOTOCO	2605.9	2566.1
HINDALCO I	184.6	181.65
HINDUSTAN UNI	1829.75	1846.6
INDIABULLS	447.95	458.3
ICICI BANK	389	397.5
INDUSIND BA	1308.1	1317.6
BHARTI INFR	248.2	248.05
INFOSYS LIM	834.05	821.3
INDIAN OIL	124.7	120.35
ITC LTD	244.25	243.25
JSW STEEL L	216.25	214.8
KOTAK MAHIN	1410.15	1426.45
LARSEN & TO	1320.3	1308.05
MAHINDRA &	517	505.7
MARUTI SUZU	5968.65	5830.75
NTPC LTD	123.45	119.45
OIL AND NAT	125.15	119
POWER GRID	199.35	196.9
RELIANCE IN	1198.6	1201.15
STATE BANK	273.3	275.1
SUN PHARMAC	431.8	426.45
TATA MOTORS	118.05	109.5
TATA STEEL	345.15	339.25
TATA CONSUL	2215.3	2245.4
TECH MAHIND	695.45	703.25
TITAN COMPA	1048.65	1037.2
ULTRATECH C	3888.8	3876.5
UPL LIMITED	569.65	561.05
VEDANTA LIM	139.3	136.7
WIPRO LTD	255.6	256.05
YES BANK LI	61.95	59.45
ZEE ENTERTA	360.8	355.5

నిఫ్టీ నెక్స్ట్ ఫిఫ్టీ

ABB INDIA L	1316.15	1319.6
ACC LIMITED	1461.15	1440.95
AMBUJA CEME	193.2	190.9
ASHOK LEYLA	63.05	62.6
BAJAJ HOLDI	3316.2	3304.5
BANDHAN BAN	449.05	452.15
BANK OF BAR	93.75	93.3
BHEL	51.15	50.1
BIOCON LIMI	229.55	231.3
BOSCH LIMIT	13586.1	13394.55
CADILA HEAL	236.05	230.25
COLGATE PAL	1240.6	1245.25
CONTAINER C	515.15	502.9
DABUR INDIA	438.95	442.2
DLF LIMITED	159.35	163.95
AVENUE SUPE	1521.75	1524.85
GENERAL INS	170.6	170.9
GODREJ CONS	597.2	582.9
HAVELLS IND	651.9	636
HDFC AMC LI	2604.6	2573.95
HDFC LIFE I	528.5	535.65
HINDUSTAN PET	265.05	257.2
HINDUSTAN ZINC	215.2	214.8
ICICI LOMBA	1173.2	1145.45
ICICI PRU L	426.75	427.4
VODAFONE ID	5.1	5
INTERGLOBE	1632	1641.2
L&T FINANCE	91.7	91.35
LUPIN LIMIT	765.35	741.95
MARICO LIMI	384.9	384.15
UNITED SPIR	606.5	612.85
MOTHERSON S	97.65	95
MRF LTD	57722.45	57691.2
NHPC LTD	24.1	23.5
THE NEW IND	107.55	104.55
NMDC LTD.	81.05	79.6
ORACLE FIN	3042.55	3061.75
PAGE INDUST	17926.4	17644.6
PIRAMAL ENT	1938.35	1948.8
PETRONET LN	265.15	265.65
P&G HYGIENE	10098.7	10101.85
PIDILITE IN	1369.35	1360.65
STEEL AUTHO	32.45	32.25
SBI LIFE IN	831.25	826.4
SHREE CEMEN	17602.75	17711.15
SIEMENS LTD	1170.05	1167.8
SHRIRAM TRA	980.05	984.55
UNITED BREW	1321.3	1329.8

A B C D

3M INDIA LI	20407.8	20350.15
5PAISA CAPI	133.65	139
63 MOONS TE	108.7	103.55
8K MILES SO	53.9	53.15
AARTI DRUGS	455.25	456.6
AARTI INDUS	1582.1	1569.35
AAVAS FINAN	1550.25	1509.7
ABBOTT INDI	9489.8	9508.1
ACCELYA SOL	842.9	827.25
ACTION CONS	59.85	57.45
ADANI ENTER	135.75	134.95
ADANI GAS L	137.15	135.95
ADANI POWER	57.15	56.65
ADANI TRANS	237.75	236.05
ADF FOODS L	250.7	248.85
ADHUNIK IND	85.15	83.4
ADITYA BIRL	91.5	90.4
ADITYA BIRL	188.8	188.1
ADOR WELDIN	287.55	284.65
ADVANCED EN	149.25	149.1
ADVANI HOT.	50.9	51.15
AEGIS LOGIS	182.95	186.8
AFFLE (INDI	828.45	832.9
AGARWAL IND	127.45	130.1
AGRO TECH F	482.3	485
AHLUWALIA C	305.8	300.85
AIA ENGINEE	1512.95	1521.2
AJANTA PHAR	1039.4	1041.5
AJMERA REAL	117.4	117.8
AKASH INFRA	59.5	57
AKSHARCHEM	197.9	194.45
AKZO NOBEL	1703.95	1706.75
ALBERT DAVI	329.15	330.9
ALEMBIC PHA	494	493.35
ALICON CAST	392.6	394.15
ALKEM LABOR	1847.4	1823.45
ALKYL AMINE	766.7	774.05
ALLCARGO LO	90.75	88.95
ALLSEC TECH	263.75	270.25
ALPHAGEO (I	199.55	201
AMBER ENTER	812.25	822.2
AMBIKA COTT	872.15	869.5
AMRUTAJAN H	301.95	301.7
ANJANI PORT	139.55	138.3
APAR INDUST	535.95	531.75
APCOTEX IND	207.55	198.8
APEX FROZEN	206.35	205.7
APL APOLLO	1273.5	1291.9
APOLLO HOSP	1497	1496.9
APOLLO MICR	70.6	70.7
APOLLO SIND	852.6	847.45
APOLLO TYRE	173.75	175.9
APTECH LIMI	124.85	123.15
ARMAN FIN S	360.4	353.55
ARVIND FASH	460.45	468.8
ARVIND SMAR	88.05	87.55
ASAHI INDIA	185.55	179.45
ASAHI SONGW	121.9	120.65
ASHIANA HOU	108.5	108.85
ASHOKA BUIL	90.8	94.1
ASIAN GRANI	235.45	227
ASIAN HOTEL	105.9	100
ASIAN HOTEL	160	157.2
ASIAN HOTEL	300	302.8
ASPINWALL &	138	137.95
ASTEC LIFES	380.25	374.55
ASTER DM HE	116.65	116.8
ASTRA MICRO	76.3	78.35
ASTRAL POLY	1314.85	1304.1
ASTRAZENECA	1990	1865.55
ASTRON PAPE	97.05	95.75
ATUL AUTO L	210.35	204.65
ATUL LTD	3451.85	3445.1
AU SMALL FI	675.25	673.5
AURIONPRO S	88.35	84.3
AUTOMOTIVE	824.45	817.3
AVADH SUG &	221.3	215.9
AVANTI FEED	331.95	317.15
AXISCADES E	65.35	63.3
BAJAJ CONSU	251.25	251
BAJAJ ELECT	371.25	377.5
BALAJI TELE	56.6	53.75
BALKRISHNA	725.35	720.5
BALMER LAWR	174.75	171.95
BALRAMPUR C	132.5	132.7
BANCO PRODU	97.2	94.35
BANK OF IND	63.7	63.85
BANNARI AM	119.1	119.95
BANNARI AMM	1080.95	1111.15
BANSWARA SY	67	64.25
BASF INDIA	1014.95	1020.3
BATA INDIA	1521.95	1541
BAYER CROP

న్యూజెర్సీలో రెండు తలలతో పుట్టిన ఈ రాటిల్ స్నేక్‌కు రెండు మెదడులు ఉన్నాయి. దీంతో రెండు తలలు స్వతంత్రంగా ఆలోచిస్తాయి. అంటే ఒకే పాము విభిన్న ఆలోచనలన్న మాట..

అమెరికాలో ఇద్దరు తెలుగు విద్యార్థుల మృతి

వాషింగ్టన్: అమెరికాలో ఇద్దరు తెలుగు విద్యార్థులు నీట మునిగి చనిపోయిన సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. మృతులను కోయలమూడి అజయ్‌కుమార్ (23), వోలేటి తేజ కౌశిక్ (22)గా గుర్తించారు. అర్లింగ్టన్‌లోని టెక్సాస్ విశ్వవిద్యాలయంలో చదువుకుంటున్న అజయ్‌కుమార్, తేజ కౌశిక్ మంగళవారం ఓక్లహోమాలోని టర్నర్‌ఫాల్స్‌లో మునిగారు. ఈత రాకపోవడం, లైఫ్ జాకెట్లు ధరించకపోవడంతో వారు చనిపోయినట్లు పోలీసులు తెలిపారు.

జరిమానాల కోసం కాదు

మోటారు వాహనాల చట్టంపై గడ్కరీ

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మోటారు వాహనాల చట్టం జరిమానాలు విధించేందుకు ఉద్దేశించింది కాదని.. చట్టాల ఉల్లంఘనను నిరోధించేందుకు మాత్రమేనని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వ్యాఖ్యానించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారికి భారీగా జరిమానాలు విధిస్తూ కేంద్రం తీసుకొచ్చిన మోటారు వాహనాల చట్టం సెప్టెంబర్ 1 నుంచి అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. ఈ చట్టం మీద ప్రజల్లో అనేక అపోహ లు ఉన్నాయని గడ్కరీ గురువారం వ్యాఖ్యానించారు.

తేజస్ ధర ఖరారైంది: కేంద్రం

న్యూఢిల్లీ: హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) తయారు చేసే తేలికపాటి యుద్ధ విమానాలు(ఎల్‌సీఏ) తేజస్‌ల ధర ఖరారైందని కేంద్రం తెలిపింది. 83 ఎల్‌సీఏల తయారీ కాంట్రాక్టుకు సంబంధించిన సంతకాల ప్రక్రియ మరికొద్ది నెలల్లో పూర్తవుతుందని రక్షణ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ జనరల్(అక్విజిషన్) అపూర్వ చంద్ర తెలిపారు. ఇక్కడ జరిగిన ఒక సదస్సులో ఆయన మాట్లాడుతూ.. 'ఎల్‌సీఏల ధరపై రెండు రోజుల క్రితం జరిగిన సంప్రదింపులు కొలిక్కి వచ్చాయి. మరో 3-4 నెలల్లో ఈ కాంట్రాక్టు (సుమారు 50 వేల కోట్లు)పై సంతకాలు పూర్తవుతాయి' అని పేర్కొన్నారు.

తీహార్ జైలుకు చిదంబరం

- 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి అప్పగించిన సీబీఐ కోర్టు
- జైలుకు వెళ్లకుండా ఉండేందుకు ఈడీకి లొంగిపోతానన్న చిద్దూ
- జైలులో చిదంబరానికి ప్రత్యేక గది

పోలీసు వ్యాన్‌లో చిదంబరంను తీహార్ జైలుకు తరలిస్తున్న అధికారులు

న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరానికి సీబీఐ కోర్టు మరోసారి షాకిచ్చింది. ఐఎన్ఎక్స్ మీడియా కేసులో 15 రోజుల కస్టడీ ముగియడంతో సీబీఐ అధికారులు చిదంబరాన్ని గురువారం కోర్టు ముందు హాజరుపర్చగా, ఈ నెల 19 వరకూ జ్యుడీషియల్ కస్టడీకి పంపుతూ ప్రత్యేక న్యాయమూర్తి అజయ్ కుమార్ ఆదేశాలు జారీచేశారు. దీంతో పోలీసులు ఆయన్ను ఢిల్లీలోని తీహార్ జైలుకు తరలించారు. ఈ సందర్భంగా జైలుకు వెళ్లకుండా ఉండేందుకు చిదంబరం విశ్వప్రయత్నాలు చేశారు. ఐఎన్ఎక్స్ మీడియా అవినీతి కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అధికారుల ముందు లొంగిపోయేందుకు సిద్ధమని న్యాయవాది కపిల్ సిబాల్ ద్వారా తెలియజేశారు. తనను కస్టడీలోకి తీసుకోవాలని ఈడీని కోరారు. ఈ కేసులో ప్రస్తుతం సీబీఐ విచారణ సాగుతోందనీ, ఒకవేళ చిదంబరానికి బెయిల్ ఇస్తే విచారణకు ఆటంకం కలుగుతుందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తెలిపారు. అయితే సీబీఐ చిదంబరంపై నిరాధార ఆరోపణలు చేస్తోందనీ, ఆయన నేరం చేశారనడానికి ఎలాంటి ఆధారాలు లేవని కపిల్ సిబాల్ కోర్టుకు చెప్పారు. ఈడీకి లొంగిపోయేందుకు చిదంబరం సిద్ధంగా ఉన్నారన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న సీబీఐ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి అజయ్ కుమార్, చిదంబరాన్ని ఈ నెల 19 వరకూ జ్యుడీషియల్ కస్టడీకి పంపుతూ ఉత్తర్వులు జారీచేశారు. దీంతో పోలీసులు నీలిరంగు బస్సులో చిదంబరాన్ని కోర్టు నుంచి 18 కి.మీ దూరంలోని తీహార్ జైలుకు తరలించారు. ఈ నేపథ్యంలో చిదంబరం బెయిల్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు మార్గం సుగమమైంది. 74వ పుట్టినరోజును జరుపుకోవడానికి సరిగ్గా 11 రోజుల ముందు చిదంబరం తీహార్ జైలుకు చేరుకోవడం గమనార్హం.

కార్తీ గడిపిన జైలు గదిలోనే..

సీబీఐ కోర్టు ఆదేశాల నేపథ్యంలో చిదంబరానికి వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం పోలీసులు తీహార్‌లోని జైల్ నంబర్ 7కు తరలించారు. ఈ విషయమై తీహార్ జైలు ఉన్నతాధికారి ఒకరు మాట్లాడుతూ.. సీబీఐ కోర్టు ఆదేశాల మేరకు చిదంబరానికి ప్రత్యేక గదిని కేటాయించామనీ, అందులో వెస్ట్రన్ టాయిలెట్‌ను ఏర్పాటుచేశామని తెలిపారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) నమోదుచేసిన కేసులో కుమారుడు కార్తీ గతేడాది 12 రోజులు గడిపిన జైలు గదిలోనే ప్రస్తుతం చిదంబరాన్ని ఉంచడం గమనార్హం.

సుప్రీంలో ఎదురుదెబ్బ..

అంతకుముందు ఐఎన్ఎక్స్ మీడియా మనీలాండరింగ్ కేసులో చిదంబరానికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను ధర్మాసనం తిరస్కరించింది. 'ఈ కేసులో నిందితుడికి బెయిల్ మంజూరు చేయడం సరికాదు. ఎందుకంటే ఆర్థిక నేరాలు సమాజంపై ప్రతికూల ప్రభావం చూపుతాయి' అని స్పష్టం చేసింది. మరోవైపు ఎయిర్‌సెల్-మాక్సిస్ కేసులో చిదంబరానికి ఢిల్లీలోని ఓ కోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.

చిద్దూ కోరికల చిట్టా

14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి కోర్టు అప్పగించడంతో చిదంబరం వెంటనే రెండు ప్రత్యేక పిటిషన్లను న్యాయస్థానంలో దాఖలుచేశారు. తాను అనారోగ్యంతో బాధపడుతున్నందున మందులతో పాటు కళ్లద్దాలను తీహార్ జైలులోకి తీసుకెళ్లేందుకు అనుమతించాలని సీబీఐ కోర్టును కోరారు. అలాగే తాను జెడ్ ప్లస్ భద్రత ఉన్న వ్యక్తిని అయినందున ప్రత్యేకంగా ఓ గదిని కేటాయించాలనీ, అందులో పాశ్చాత్య దేశాల్లో వాడే టాయిలెట్‌ను ఏర్పాటుచేసేలా జైలు అధికారుల్ని ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. జైలులో తనకు తగిన భద్రత కల్పించాలని పిటిషన్‌లో కోరారు. చిదంబరం విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన న్యాయమూర్తి అజయ్ కుమార్, ప్రత్యేక గది, వెస్ట్రన్ టాయిలెట్ ఏర్పాట్లు చేయాలని తీహార్ జైలు అధికారుల్ని ఆదేశించారు.

హెచ్‌సీయూకు ఎమినెన్స్ హోదా

- ఐఐటీ(మద్రాస్, ఖరగ్‌పూర్)లు, ఢిల్లీ వర్సిటీ, బీహెచ్‌యూకు కూడా..
- ప్రకటించిన కేంద్రం
- ఐదేళ్లలో వర్సిటీకి వెయ్యి కోట్లు చొప్పున నిధులు

సాక్షి, హైదరాబాద్: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీతోపాటు ఐదు ప్రభుత్వ విద్యా సంస్థలకు ఎమినెన్స్(ఐవోఈ) హోదా కల్పిస్తున్నట్లు కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఈ హోదా దక్కిన మిగతా విద్యా సంస్థల్లో మద్రాస్ ఐఐటీ, ఖరగ్‌పూర్ ఐఐటీ, బనారస్ హిందూ యూనివర్సిటీ, ఢిల్లీ వర్సిటీలున్నాయి. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ గత నెలలో చేసిన ప్రతిపాదనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు మానవ వనరుల అభివృద్ధి మంత్రి రమేశ్ పొఖ్రియాల్ నిశాంక్ తెలిపారు. దీంతో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి వచ్చే ఐదేళ్లలో కేంద్రం నుంచి రూ.వెయ్యి కోట్లు నిధులు అందనున్నాయి.

వీటితోపాటు ప్రైవేట్ రంగంలోని తమిళనాడుకు చెందిన అమృత విద్యాపీఠమ్, వెల్లూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఒడిశాలోని కళింగ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ టెక్నాలజీ, ఢిల్లీకి చెందిన జామియా హమ్‌దర్ద్ యూనివర్సిటీ, మొహాలీలోని సత్య భారతి ఫౌండేషన్ భారతి ఇన్‌స్టిట్యూట్‌లకు కూడా ఎమినెన్స్ హోదా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఆయా సంస్థల అంగీకారం కోసం ఎదురుచూస్తున్నామ న్నారు. ఇంకా..నోయిడాలోని శివ్‌నాడార్ వర్సిటీ, సోనెపట్‌లోని ఓపీ జిందాల్ యూనివర్సిటీలకు ఎమినెన్స్ హోదా ఇవ్వాలని ఎంపిక కమిటీ సిఫారసు చేసిందన్నారు.

జాదవ్‌పూర్ యూనివర్సిటీ, అన్నా వర్సిటీల ఎమినెన్స్ హోదాకు సంబంధించి బెంగాల్, తమిళనాడు ప్రభుత్వాలు అంగీకారం తెలపాల్సి ఉందన్నారు. అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ, అశోకా యూనివర్సిటీ, అజీంప్రేమ్‌జీ యూనివర్సిటీ, తేజ్‌పూర్ యూనివర్సిటీ, పంజాబ్ యూనివర్సిటీ, ఆంధ్రా యూనివర్సిటీ, గాంధీనగర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ప్రమాణాలు అందుకోవడంలో విఫలమైన వాటిలో ఉన్నాయి. ఎమినెన్స్ హోదా ప్రకటించాలంటే ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు తమ వంతుగా కనీసం 50 శాతం నిధులను సమకూర్చాల్సి ఉంటుంది.

దేశంలో పలు విద్యా సంస్థలను ప్రపంచ స్థాయి బోధన, పరిశోధన సామర్థ్యం కలిగినవిగా తీర్చిదిద్దడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు 2016లో కేంద్రం ప్రకటించింది. ఇందులో భాగంగా 10 ప్రభుత్వ, 10 ప్రైవేటు విద్యార్థులను తీర్చిదిద్దుతామని ప్రకటించింది. 'ఇప్పటివరకు 16 సంస్థలకు ఎమినెన్స్ హోదా ఇచ్చాం. మరో నాలుగు సంస్థలకు సంబంధించి ఆయా రాష్ట్ర ప్రభుత్వాల సమ్మతి కోసం ఎదురుచూస్తున్నాం' అని నిశాంక్ తెలిపారు. ఎమినెన్స్ హోదా కల్పించిన ప్రభుత్వ విద్యాసంస్థలైతే ప్రభుత్వం రూ.వెయ్యి కోట్ల వరకు సాయం అందజేస్తుంది. అదే ప్రైవేట్ సంస్థలకైతే మరింత స్వతంత్ర ప్రతిపత్తితోపాటు ప్రత్యేక కేటగిరీ డీమ్డ్ యూనివర్సిటీ హోదా లభిస్తుంది.

బంధానికి ఆంక్షలు అడ్డుకావు

- భారత్-రష్యా సంబంధాల్లో నవ శకం
- ఈఈఎఫ్ ఫోరంలో మోదీ

సదస్సు వేదికపై మోదీ, పుతిన్ ముచ్చట్లు

వ్లాడివోస్టోక్: రష్యాపై అమెరికా విధించిన ఆంక్షల ప్రభావం భారత్-రష్యాల వ్యూహాత్మకమైన ఇంధనం, రక్షణ రంగాలపై ఉండబోదని ప్రధాని మోదీ అన్నారు. ప్రముఖ రష్యా రచయిత- తత్వవేత్త లియో టాల్‌స్టాయ్, మహాత్మాగాంధీల మైత్రి వారిద్దరిపైనా చెరగని ముద్ర వేసిందని ప్రధాని మోదీ అన్నారు. టాల్‌స్టాయ్-గాంధీజీల స్నేహం స్ఫూర్తిగా రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. రష్యా తూర్పు ప్రాంత అభివృద్ధికి రూ.7 వేల కోట్లను రుణంగా ఇవ్వనున్నట్లు ప్రధాని మోదీ ప్రకటించారు. వ్లాడివోస్టోక్‌లో జరుగుతున్న 5వ ఈస్టర్న్ ఎకనామిక్ ఫోరం(ఈఈఎఫ్) ప్లీనరీలో ప్రధాని గురువారం మాట్లాడారు. ఈఈఎఫ్ వేదికగా రూ.36 వేల కోట్ల విలువైన 50 ఒప్పందాలను కుదుర్చుకున్నట్లు తెలిపారు. భారత్, రష్యాల మధ్య బలపడిన మైత్రితో ఇండో-పసిఫిక్ ప్రాంతాన్ని 'ఆటంకాలు లేని, స్వేచ్ఛాయుత, సమ్మిళిత' ప్రాంతంగా మార్చే నూతన శకం ప్రారంభమైందన్నారు. 'ఈ విధానం నిబంధనలను, సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతలను గౌరవించడంతోపాటు, ఇతర దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడాన్ని నిరోధిస్తుంది' అని తెలిపారు. చైనా ఈ ప్రాంతంలో సైనిక బలం పెంచుకోవడం, దక్షిణ చైనా సముద్ర ప్రాంతంపై తనదే పెత్తనం అంటూ వాదిస్తుండటంపై ఆయన పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేశారు.

MARUTI SUZUKI ARENA

ఈ ఏడాది ఉత్తమమైన ఆఫర్లు.

₹1,00,000 వరకు ఆదా

పరిమిత సమయం వరకు మాత్రమే

ఆఫర్లు సెప్టెంబర్ 30 వరకు మాత్రమే చెల్లుతాయి

	ALTO (P)	ALTO K10 (P)	SWIFT (P)	SWIFT (D)	VITARA BREZZA (D)	DZIRE (P)	DZIRE (D)	CELERIO (P)	EECO (7 SEATER)	EECO (5 SEATER)
వినియోగదారు ఆఫర్*	₹40,000	₹40,000	₹25,000	₹30,000 + 5 Yr. Warranty	₹50,000 + 5 Yr. Warranty	₹30,000	₹35,000 + 5 Yr. Warranty	₹40,000	₹25,000	₹15,000
ఎక్స్‌ఛేంజ్ ఆఫర్*	₹20,000	₹20,000	₹20,000	₹20,000	₹20,000	₹20,000	₹20,000	₹20,000	₹20,000	₹20,000
కార్పొరేట్ ఆఫర్*	₹5,000	₹5,000	₹5,000	₹10,000	₹10,000	₹5,000	₹10,000	₹5,000	₹5,000	₹5,000
మొత్తం ఆదాలు (వరకు)*	₹65,000	₹65,000	₹50,000	₹77,700	₹1,01,200	₹55,000	₹84,100	₹65,000	₹50,000	₹40,000

ALTO ALTO K10 SWIFT VITARA BREZZA DZIRE CELERIO EECO

AUTHORISED DEALERS: TELANGANA STATE: ADARSHA: (KARIMNAGAR) CALL: 9133308022, (WARANGAL) CALL: 0870- 26553319. VARUN: (NIZAMBAD) CALL: 8462236236, (KARIMNAGAR) CALL: 0878 – 2950555. PAVAN: (NALGONDA) CALL: 8790902131. SRI JAYARAMA: (MEHABUBNAGAR) CALL: 8096998841. E-OUTLETS: ADARSHA: (MANCHERIAL) CALL: 8886006633, (NIRMAL) CALL: 9133307720, (JAGITYAL) CALL: 8886776633, (GODAVARIKHANI) CALL: 8886556633, (ADILABAD) CALL: 7799784536, (JANGAON) CALL: 8886256633, (SIDDIPET) CALL: 9581656633. VARUN: (KAMAREDDY) CALL: 9966111132, (ARMUR) CALL: 9052022990, (KOTTAGUDEM) CALL: 9885260333. PAVAN: (MIRYALAGUDA) CALL: 8790902154, (KODADA) CALL: 8790902135. SRI JAYARAMA: (SHADNAGAR) CALL: 8096998841, (WANAPARTHY) CALL: 8096998841. MITHRA AUTO: (KHAMMAM) CALL: 8886063524. SAI SERVICE: (SANGAREDDY) CALL: 7331168888, (ZAHEERABAD) CALL: 7331168888.

*Terms and Conditions apply. All offers are brought to you by Maruti Suzuki dealers. Offers may vary from city to city, and variant to variant for all models. Corporate offer value is maximum offer value, and same is applicable to selected corporates only. For diesel variants, warranty amount calculated is of the highest variant. Offer valid till stock lasts. Exchange offer valid at True Value outlets only. Accessories shown may not be part of standard equipment. For more details, contact your nearest Maruti Suzuki dealer. E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership.

Published and Printed by K. Ramachandra Murthy, Editorial Director on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited, Survey No 1612, Arjalabai Village & Mandal, Nalgonda Dist – 508 001, T.G., and Printed at Jagati Publications Limited, Survey No 1612, Arjalabai Village & Mandal, Nalgonda Dist – 508 001, T.G., Editor: V. Murali, Phone No. 08682 248277, 248311, Fax No. 08682 247911. RNI Regn No. TELTEL/2008/23792